


ESTD: 1999

www.voodayam.com

# వుదయం




ఆదిలాబాద్ | 21-09-2026 సోమవారం | సంపుటి : 14 | సంచిక :13 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal | Follow us on



# తెలంగాణలో మరో విమానాశ్రయం కల సాకారం

**రూ. 213.59 కోట్లతో వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి పిలుపు**

**వరంగల్ మామ్నూరు విమానాశ్రయానికి భూసేకరణ పూర్తి**

**భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థకు భూముల అప్పగింత**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వుదయం) :**
సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ మామ్నూరు విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, సేకరించిన స్థలాన్ని భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థకు అప్పగించినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నూతన విమానాశ్రయానికి ఏ పేరు పెట్టాలో సూచించాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను అప్పగిస్తే ముప్పై నెలల వ్యవధిలోనే నిర్మాణ పనులను పూర్తి చేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గతంలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**రూ. 213.59 కోట్లతో టెండర్లు రహితం**
మామ్నూరు విమానాశ్రయంలో నూతన దేశీయ టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, సాంకేతిక విభాగాలు, అగ్నిమాపక కేంద్రం మరియు ఇతర అనుబంధ నిర్మాణ పనుల కోసం ప్రాధికార సంస్థ ఇప్పటికే రెండు వందల పదిమూడు కోట్ల యాభైతొమ్మిది లక్షల రూపాయల అంచనాతో టెండర్లు ఆహ్వానించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదని, ఉత్తర తెలంగాణ ప్రాంత పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి అవకాశాలు మరియు పెట్టుబడులకు నూతన ప్రవేశ ద్వారంగా మారనుందని వ్యాఖ్యానించారు.

**ఎన్నో దశాబ్దాల కల సాకారం**
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే అందుబాటులో ఉంది. వరంగల్‌లోని మామ్నూరు విమానాశ్రయం దశాబ్దాలుగా వినియోగంలో లేకుండా మూతపడిపోయింది. గత ప్రభుత్వ హయాం నుంచే దీని పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మామ్నూరులో ఇప్పటికే ఉన్న ఆరు వందల తొంబై ఆరు ఎకరాలకు అదనంగా, మరో రెండు వందల ఎనభై ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వందల తొంబై ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి నూతన విమానాశ్రయం నూట యాభై కిలోమీటర్ల లోపే ఉన్నందున జీఎంఆర్ సంస్థ నుంచి కూడా అవసరమైన అనుమతులు పొందారు.

**ఆదిలాబాద్‌లోనూ సైనిక విమానాశ్రయ ప్రతిపాదన**
దీనితో పాటు స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి మూతపడి ఉన్న ఆదిలాబాద్‌లోని నిరుపయోగ విమానాశ్రయ ప్రాంగణాన్ని సైనిక విమానాశ్రయంగా అభివృద్ధి చేస్తూ, పౌర విమానయాన సేవలకు కూడా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

## వాతావరణ పరిరక్షణలో భారత్

# ప్రపంచానికే దిశానిర్దేశం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (ఏఎంఎస్) :**
ప్రపంచ సగటుతో పోలిస్తే భారతదేశ తలసరి కార్బన్ ఉద్గారాల వాటా సగానికంటే తక్కువగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కార్బన్ ఉద్గారాల విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలపై నిందలు వేయడం సమ్మతం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో నిర్వహించిన పర్యావరణం మరియు వాతావరణ మార్పుల భవిష్యత్తు సదస్సును ప్రధాని ప్రారంభించారు. పారిస్ వేదికగా జరిగిన పారిస్ ఒప్పంద లక్ష్యాలను గడువుకంటే ముందే పూర్తి చేసిన ఏకైక జి20 దేశంగా భారత్ నిలిచిందని ప్రధాని గుర్తుచేశారు. గత పన్నెండేళ్ల కాలంలో పర్యావరణ రక్షణ రంగంలో భారత్ అనూహ్య ప్రగతి సాధించిందని పునరుద్ఘాటించారు.

**అంతర్జాతీయ స్థాయిలో భారత్ నేతృత్వం**
అంతర్జాతీయ సౌర కూటమి, ప్రపంచ జీవ ఇంధన కూటమి, అంతర్జాతీయ బిగ్ క్యాట్ కూటమి మరియు 'మిషన్ లైఫ్' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా భారత్ ప్రపంచానికి సరికొత్త ప్రమాణాలను నిర్దేశిస్తోందని ప్రధాని వివరించారు. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగానికి భారతదేశం పెద్దపీట వేస్తోందని, గత పన్నెండేళ్లలో పవన విద్యుత్ సామర్థ్యం మూడు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. దీనితో పాటు గ్రీన్ హైడ్రోజన్, స్వచ్ఛమైన రవాణా వ్యవస్థలతో పాటు అణువిద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

**ప్రకృతి పరిరక్షణ రాజ్యాంగబద్ధమైన బాధ్యత**
ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, పర్యావరణ చట్టాలు, ట్రిబ్యునళ్లు ఏర్పాటు కాకముందే ప్రకృత్యారాధన, ధరిత్రి పరిరక్షణ భారతీయ జీవన విధానంలో భాగమై ఉన్నాయని వ్యాఖ్యానించారు. అడవులు, నదులు, సరస్సులు, వన్యప్రాణులను సంరక్షించడం మరియు సమస్త జీవరాశుల పట్ల కరుణ కలిగి ఉండటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం కేవలం ఒక రాజకీయ పత్రం మాత్రమే కాదని, గతం, వర్తమానం మరియు భావి తరాల పట్ల మన కున్న నైతిక నిబద్ధతకు నిదర్శనమని అభివర్ణించారు.

# రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం కదలిక

**తుమ్మల విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఖమ్మం ప్రాంతాల ప్రజల చిరకాల రైల్వే కల సాకారం దిశగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన విజ్ఞప్తులపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. మంత్రి తుమ్మలకు ఫోన్ చేసి, పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పాండురంగాపురం-సాకేతపురి రైల్వే లైన్‌పై హామీ**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశవ్యాప్తంగా భక్తులు, యాత్రికులు వస్తుంటారని మంత్రి తుమ్మల కేంద్ర మంత్రికి వివరించారు. పాండురంగాపురం-సాకేతపురి (సారపాక) రైల్వే మార్గం పూర్తయితే భద్రాచలం వచ్చే భక్తులు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ రైల్వే మార్గం భద్రాద్రి ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొంటూ పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్.. రైల్వే లైన్ పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్‌కు నిధులు కోరిన తుమ్మల**
సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్ ఇప్పటికే రైల్వే బడ్జెట్‌లో ప్రకటించబడినప్పటికీ, అవసరమైన నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని మంత్రి తుమ్మల కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రైల్వే లైన్ నిర్మాణ పనులు చేపడుతున్న విషయాన్ని కూడా వివరించారు. కొత్తగూడెం-సత్తుపల్లి రైల్వే అనుసంధానం పూర్తయితే సత్తుపల్లి-కొవ్వూరు మార్గంతో ఈ ప్రాంతానికి మరింత విస్తృత రైల్వే అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు.



**మాస్కో:** రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న పోరు తీవ్ర రూపాన్ని దాల్చింది. శనివారం అర్ధరాత్రి ఉక్రెయిన్ సాయుధ దళాలు రష్యా రాజధాని

# రష్యాపై ఉక్రెయిన్ కంబైన్డ్ డ్రోన్ల దాడి

మాస్కోను లక్ష్యంగా చేసుకుని ఏకంగా వెయ్యికి పైగా డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ఈ దాడి కారణంగా మాస్కోలోని ఒక ప్రధాన చమురు శుద్ధి కర్మాగారంలో పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం సంభవించగా, నగరవ్యాప్తంగా దట్టమైన పొగ అలుముకుంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రాజధాని నగరంపై ఈ స్థాయిలో గగనతల దాడులు జరగడం ఇదే ప్రథమమని నగర మేయర్ వెల్లడించారు. ఈ క్రమంలో ప్రతిదాడికి దిగిన తమ రక్షణ దళాలు దాదాపు నాలుగు వందల యాభై డ్రోన్లను కూల్చివేశాయని అధికారులు తెలిపారు. ఈ దాడుల ప్రభావంతో మాస్కోలోని చమురు శుద్ధి కేంద్రాలతో పాటు పలు ముఖ్యమైన భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# కొడంగల్ గడ్డపై 'తెలంగాణ రక్షణ సేన' సంకల్ప సభ



కొడంగల్: తాను ఏ రాజకీయ పక్షం వదిలిన బాణాన్ని కాదని, తెలంగాణలోని బహుజనుల ఆత్మగౌరవ బాణాన్ని, యువజనుల యుద్ధ నినాదాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తమది అంబేద్కర్ వాదమని, మహాత్మ జ్యోతిబా పులే ఆదర్శాలతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఎవరి మద్దతు లేకుండా ఒక మహిళ రాజకీయంగా నిలబడి సాధించగలదని నిరూపించడానికే తాను ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉన్నప్పటికీ మహిళా ముఖ్యమంత్రుల ప్రాతినిధ్యం అత్యల్పంగా ఉందన్న ఆమె, తెలంగాణలో మాతృస్వామ్య వ్యవస్థ ప్రాధాన్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో అక్షరాస్యత రేటు అత్యంత దయనీయంగా ఉందనడానికి గట్టు, కేటీ దొడ్డి మండలాల నివేదికలే నిదర్శనమని చెప్పారు. స్వయంగా విద్యాశాఖను నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. అంతకుముందు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన భారీ ప్ర

## ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో ఈసీ నోటీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (ఏఎంఎస్) :**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం పలువురు ప్రముఖులకు నోటీసులు జారీ చేస్తోంది. ఇప్పటికే దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు అందడం రాజకీయంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, ఆయన సతిమణి క్యోకో జైశంకర్‌లకు కూడా ఎన్నికల అధికారులు నోటీసులు ఇచ్చారు. గతంలో నిర్వహించిన సమగ్ర సవరణ గణాంకాలతో వీరి ప్రస్తుత వివరాలు అనుసంధానం కాకపోవడమే దీనికి కారణమని అధికారులు స్పష్టం చేశారు. న్యూదిల్లీ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని సుందర్‌బాగ్‌లో వీరిద్దరికీ ఓటు హక్కు ఉంది. ఇదే ప్రక్రియలో భాగంగా సీపీఎం పార్లమెంటు సభ్యుడు జాన్ బ్రిట్టాస్ భార్య షెబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్‌లకు కూడా నోటీసులు అందాయి. పూర్వ రికార్డులతో వివరాలు సరిపోలకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడైంది. వీరితో పాటు భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆయన సతిమణి సునీతా ద్వివేదిలకు సైతం వివరాల అనుసంధాన లోపం కారణంగా ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

## హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం

# ఘోర వైఫల్యం




**మోటకొండూరు, సెప్టెంబర్ 20 (వుదయం) :**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల సమాజంలో ఏ వర్గానికి ప్రయోజనం కలగలేదని, హామీలను విస్మరించి ప్రజలను వంచించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మహిళలకు నెలకు రెండున్నర వేల రూపాయల ఆర్థిక సాయం, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక హామీలను పక్కనబెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆయన స్వజనులకు మాత్రమే పదవులు లభించాయని, సాధారణ నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని, అధికార పార్టీ నేతల అక్రమాలను ప్రశ్నించినందుకే తమపై దాడులకు తెగబడుతున్నారని ఆక్షేపించారు. తమ ఆస్తులతో పాటు కాంగ్రెస్ నేతల ఆస్తులపై ఉమ్మడిగా సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సింది పోయి, ఇక్కడ యాత్రల పేరిట కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఇదే సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతపై ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రైవేటు ఆస్తులపై దాడులకు పాల్పడుతుంటే పోలీసు వ్యవస్థ ప్రేక్షక పాత్ర వహిస్తోందని, అసలు రాష్ట్రంలో రక్షణ వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలన పేరిట వెళ్తుంటే పోలీసుల రక్షణ కల్పిస్తున్నారని, అదే సమయంలో ప్రతిపక్షాలు నిరసన తెలపకుండా గృహనిర్బంధాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోకుండా యంత్రాంగం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.




## ఇంతే కదా...!




## రైల్వే ప్రయాణికులు, సిబ్బంది ఆరోగ్యానికే ప్రథమ పీఠం



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 20 (వుదయం) :**
దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు, నివాస కాలనీలు, రైల్వే ఆసుపత్రులలో సరఫరా అయ్యే తాగునీటి నాణ్యతను నిర్ధారించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రయాణికులు, ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇండియన్ రైల్వేస్ మెడికల్ మాన్యువల్ నిబంధనల ప్రకారం వైద్య విభాగపు సూపర్‌వైజర్లు, నిపుణుల బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రధానంగా నీటిలో అవశేష క్లోరిన్ పరిమాణం, బ్యాక్టీరియా లభ్యత, రసాయన విశ్లేషణ అనే మూడు ముఖ్యమైన పరీక్షల ద్వారా నీటి స్వచ్ఛతను ఎప్పటికప్పుడు నిర్ధారిస్తున్నారు. నీటి వనరుల వద్ద, సరఫరా చివరి బిందువు వద్ద ప్రతిరోజూ క్లోరిన్ శాతాన్ని పరిశీలిస్తూ, ప్రమాణాలకు అనుగుణంగా లేని పక్షంలో తక్షణ సరిదిద్దే చర్యలు చేపడుతున్నారు. అలాగే ఈకోలై వంటి హానికర బ్యాక్టీరియాలను గుర్తించేందుకు నిబంధనల ప్రకారం నెలకు ఒకసారి లేదా రెండు నెలలకోసారి నమూనాలను పరీక్షించి, ఏవైనా లోపాలు కనిపిస్తే ట్యాంకులు, వాటర్ కూలర్లను శుభ్రం చేయిస్తూ నిరంతర శానిటరీ సర్వేలు నిర్వహిస్తున్నారు. నీటి వనరుల రసాయన పరీక్షలను కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా చేపడుతున్నారు. ఈ పర్యవేక్షణ ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 15 వరకు వారం రోజుల వ్యవధిలో సేకరించిన నమూనాలలో ఏ ఒక్కటి కూడా ప్రమాణాలకు విరుద్ధంగా లేకపోవడం విశేషం. ఈ ఏడు రోజుల వ్యవధిలో వెయ్యి ఏడువందల ఇరవై రెండు చోట్ల నిర్వహించిన అవశేష క్లోరిన్ పరీక్షల్లో అన్ని నమూనాలు వంద శాతం అర్హత సాధించాయి. అలాగే బ్యాక్టీరియా, రసాయన విశ్లేషణల కోసం సేకరించిన నమూనాల్లో పరిశీలన పూర్తయినవన్నీ పూర్తి నాణ్యతతో కూడుకున్నవిగా తేలగా, మిగిలిన ఫలితాలు రావాల్సి ఉంది.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

- తిరుమలాపూర్‌లో నిఘా వ్యవస్థ ప్రారంభం.. గ్రామ భద్రతకు మరింత పటిష్ఠ చర్యలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 20(వుదయం):

గ్రామాల్లో నేరాల నియంత్రణ తో పాటు ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ఎస్సై అరుణ్ కుమార్ పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఆదివారం స్థానిక ఎస్సై ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నప్పుడు దర్యాప్తులో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండారు లాలు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, నాయకులు యాదవ రెడ్డి, ఎస్. భూపాల్‌రెడ్డి, పుల్లన్నగారి భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రుద్రారంలో 'రక్త వర్ణ' గణపతి వైభవం!

- శ్రీ గణేష్ గడ్డపై అద్భుతం.. పోటెత్తిన భక్తజనం
- ఈవో లావణ్య గారి విశేష చొరవ: భక్తులకు సకల సౌకర్యాలు.. నిరంతర అన్నదానం

సదాశివపేట సెప్టెంబర్ 20 (వు దయం):



ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం లోని ప్రసిద్ధ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. వినాయక చవితి ఉత్సవాల్లో 7వ రోజున స్వామివారు భక్తులకు 'రక్త వర్ణం' (దివ్యమైన ఎరుపు రంగు) విశేష అలంకరణలో సాక్షాత్కరించారు. భక్తులను ఆకట్టుకున్న దివ్య తేజస్సు: రోజుకో విశేష వర్ణంలో దర్శనమిచ్చే స్వామివారి రక్త వర్ణ తేజస్సు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భారీగా మొక్కులు: వేలాదిగా తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని స్వామివారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈవో లావణ్య గారి పర్యవేక్షణలో సకల ఏర్పాట్లు నిరంతర అన్నదానం: ఉత్సవాలకు పోటెత్తిన భక్తజనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో లావణ్య గారు స్వయంగా రంగంలోకి దిగి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. తాగునీరు, క్రమబద్ధమైన క్యూలైన్లు సహా సకల మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు, వచ్చిన భక్తులందరికీ నిరంతరాయంగా అన్నదానం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ మహోత్సవ పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో లావణ్య గారితో పాటు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పట్లోళ్ల లక్ష్మారెడ్డి, కె. సాయి గణేష్, ఎన్. సతీష్ కుమార్, ఎ. మురళి గౌడ్, ఎ. సంతోష్, ఎ. ప్రభు, బి. శివ రాములు, ఎ. రాజేష్ గౌడ్, ఎ. ముకుంద రెడ్డి, సి. నారాయణ రెడ్డి, డి. మహేష్, ఎ. కృష్ణ, ఆర్. శ్రీనివాస్, ఎం. భరత్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది.

ఫోటో క్యాప్షన్: రుద్రారం శ్రీ గణేష్ గడ్డపై 7వ రోజు రక్త వర్ణంలో భక్తులకు దర్శనమిస్తున్న సిద్ధి గణపతి స్వామివారు.

# శ్రీ చెన్నబసవేశ్వర మందిరంలో వైభవంగా వినాయక నవరాత్రులు

- కలశాల ఊరేగింపు.. ఆలయ కమిటీ విశేష కృషికి వెల్లువెత్తిన ప్రశంసలు!

సదాశివపేట సెప్టెంబర్ 20 (వు దయం):



ప్రాంతంలోనే ఎంతో విశిష్టత కలిగి, భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ ప్రత్యేక గుర్తింపు పొందిన సదాశివపేట పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ చెన్నబసవేశ్వర మందిరంలో వినాయక నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణల నడుమ కలశ పూజ నిర్వహించి, అనంతరం మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో కలశాల ఊరేగింపును నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో కాలనీవాసులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కలశాలను ధరించారు. అనంతరం భక్తుల సమక్షంలో సామూహిక మహాన్యాసపూర్వక అభిషేక పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగాయి.

**ఆలయ అభివృద్ధిలో కమిటీ విశేష కృషి – భక్తుల కృతజ్ఞతలు:**

ప్రత్యేక గుర్తింపు కలిగిన ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, ధార్మిక సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ శ్రీ చెన్నబసవేశ్వర ఆలయ కమిటీ సభ్యులు చేస్తున్న అభివృద్ధి పనులు, నిరంతర సేవాకార్యక్రమాలు విశేషంగా నిలిచాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమష్టి కృషితో పకడ్బందీ ఏర్పాట్లు చేసి, ఇంతటి భారీ ఉత్సవాలు, అన్నదానాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు గాను భక్తులు, కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యుల విశిష్ట సేవలను కొనియాడుతూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేశవనగర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ

కల్వకుర్తి న్యూస్ 20వుదయం ప్రతినిధి

ఘనంగా విష్ణు సహస్రనామ, భగవద్గీత పారాయణం కల్వకుర్తి: కేశవనగర్ కాలనీలో వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక మందిరంలో నేడు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం మరియు శ్రీమద్భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొని భగవన్నామస్మరణలో మునిగిపోయారు. విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత శ్లోకాల పఠనంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి, ఆధ్యాత్మికత, ప్రశాంతతతో నిండిపోయింది.సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు దోహద పడతాయని నిర్వాహకులు తెలిపారు. కాలనీవాసుల సామూహిక భాగస్వామ్యంతో కార్యక్రమం ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగింది.



# ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

- ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి
- అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందే అవకాశం
- ప్రభుత్వ సబ్సిడీలు, సాంకేతిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కోహీర్ మండల పరిధిలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రైతు సదస్సు నిర్వహించారు. మండలంలోని పైడిగుమ్మల్ గ్రామంలోని టీఆర్‌కే ఫార్మ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, డ్రిప్ ప్రతినిధులు పాల్గొన్నారు.శాస్త్రీయ పద్ధతులతో సాగు చేయాలిసంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.కేవీకే శాస్త్రవేత్తలు ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, తోటల నిర్వహణలో పాటించాల్సిన ఆధునిక పద్ధతులను వివరించారు. శాస్త్రీయ విధానాలను అనుసరిస్తే దిగుబడులు పెంచుకునే అవకాశం ఉంటుందని సూచించారు.

త్వరలో 'సమాధాన్ సెంటర్లు'గోద్రెజ్ ఆగ్రోవెట్ ఏరియా మేనేజర్ కొండల్‌రావు మాట్లాడుతూ మండలాల్లోని కలెక్షన్ సెంటర్ల ద్వారా ఆయిల్‌పామ్ గెలల సేకరణ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో 'సమాధాన్ సెంటర్లు' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

**SMAF పథకం కింద మొక్కల పంపిణీ**

SMAF (సబ్‌మిషన్ ఆన్ ఆగ్రోఫారెస్ట్రీ) పథకం కింద రైతులకు టేకు, మహాగని మొక్కలను పంపిణీ చేశారు. ఆయిల్‌పామ్ సాగుతో పాటు అంతర పంటలు, అగ్రోఫారెస్ట్రీ ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను అధికారులు వివరించారు.మండలం లోని రైతుల భాగస్వామ్యంకార్యక్రమంలో కోహీర్ మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యాన విస్తరణ అధికారి సతీష్, గోద్రెజ్ అధికారి రాజేష్, డ్రిప్ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు అధికారులు, శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. అంతర పంటల సాగుపై సదస్సు ద్వారా మంచి అవగాహన ఏర్పడిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి

- యువత మరింత ముందుకు రావాలి: అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 20 (వుదయం బ్యూరో):




రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, యువత రక్తదానంపై అవగాహన పెంచుకుని స్వచ్ఛందంగా ముందుకు రావాలని అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ సహకారంతో ఆదివారం కొల్లాపూర్ చౌరస్తాలోని వినాయక మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వినాయక మండపం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని, రక్తదానంతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ యువత ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అవసరమైన వారికి ప్రాణాధారంగా నిలవవచ్చని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించుకుని యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు .ఈ శిబిరంలో మొత్తం 38 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వాములయ్యారు.కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సాయిబాబు, స్టేట్ మేనేజింగ్ కౌన్సిల్ సభ్యులు రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్, ట్రెజరర్ కృష్ణారావు పాల్గొన్నారు.కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ ప్రతినిధులు శివశంకర్ రెడ్డి, వరుణ్, సందీప్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అరుణ్ సాయి, నర్సింహా, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలు.. ఆధ్యాత్మిక కేంద్రాలా? డ్యాన్స్ క్లబ్బులా?

- భక్తి భావనను పక్కనబెట్టి.. వికృత చేష్టలకు వేదికవుతున్న వీధులు
- ఆంధ్రా 'రికార్డింగ్' కల్చర్ వైపు తెలంగాణ అడుగులు!
- సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం.. యువతలో మార్పు రావాలి

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 20, వుదయం:




భారతీయ సంస్కృతి, హిందూ సాంప్రదాయాలకు అద్దం పట్టే మహోన్నత పండుగ వినాయక చవితి. ఒకప్పుడు పల్లె నుండి పట్నం వరకు వాడవాడలా వినాయక మండపాలు కొలువుదీరితే, ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేది. ఉదయం, సాయంత్రం భక్తి పాటలు, మంగళ హారతులు, భజనల చప్పుళ్లతో ప్రశాంతత వికసించేది. పూజల అనంతరం భక్తితో ప్రసాదం స్వీకరించి, మండపాలకు రాలేని స్థితిలో ఉన్న ఇళ్లలోని వృద్ధులకు, చిన్న పిల్లలకు పవిత్రంగా అందించే ఆచారం ఉండేది. కానీ నేడు కాలం మారింది.. భక్తి స్థానంలో వికృతి చేరింది. ఎక్కడ చూసినా ఆకర్షణీయమైన మండపాలు, భారీ డెకరేషన్లు కనిపిస్తున్నా.. వాటి వెనుక ఉండాల్సిన అసలైన భక్తి భావం మాత్రం కరువవుతోంది.

**చాప కింద నీరులా 'రికార్డింగ్' కల్చర్!**

గతంలో కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన రికార్డింగ్ డ్యాన్సుల సంస్కృతి, ఇప్పుడు చాప కింద నీరులా తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తోంది. గల్లీ గల్లీకి వినాయక మండపాలను ఏర్పాటు చేసి అందమైన ఘనపయ్యను కూర్చోబెడుతున్నారు. కానీ, పూజ సమయం ముగియగానే అక్కడ వినిపించే పాటలు భక్తులను విస్మయానికి గురిచేస్తున్నాయి. కేవలం పూజ చేసే ఆ కొద్ది సమయం మాత్రమే భక్తి పాటలు వాడుతున్నారు. రాత్రి 7 గంటలు దాటిందంటే చాలు.. సినిమా పాటలు, ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్‌తో మండపాలు హోరెత్తిపోతున్నాయి.

**వికృత చేష్టలకు పరాకాష్ట..**

భక్తిని, ఐక్యతను పెంచాల్సిన మండపాలు ఇప్పుడు ప్రైవేటు పాటలకు డ్యాన్సులు వేసే కేంద్రాలుగా మారుతున్నాయి. 'బాసింగా బలాలు', 'జిలేలమ్మ జిట్ట' వంటి ద్వంద్వార్థాలున్న మాస్ పాటలతో అర్ధరాత్రి 11, 12 గంటల వరకు చిందులు వేస్తూ దైవభక్తిని గాలికి వదిలేస్తున్నారు. "కాలానికి అనుగుణంగా నడుచుకుంటున్నాం.. అందరూ చేసేదేగా, మేము చేస్తే తప్పేంటి?" అని యువత ఎదురు ప్రశ్నించే స్థాయికి దిగజారడం ఆందోళనకరం. ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలగాల్సిన గణనాథుడి సన్నిధులు, నేటి తరం చిన్న పిల్లలకు కేవలం డ్యాన్సులు నేర్చుకునే క్లబ్బులుగా పరిచయం కావడం హిందూ ధర్మానికి జరుగుతున్న పెద్ద నష్టం. తెలంగాణలో 60 శాతం పైగా సినిమా పాటలే..! ఒకరిని చూసి మరొకరు అన్నట్లు.. 'ట్రెండ్ ను ఫాలో అవుదాం' అనే ధోరణితో తెలంగాణ ప్రాంతంలో సుమారు 60 శాతానికి పైగా వినాయక మండపాల వద్ద సినిమా పాటలే వినిపిస్తున్నాయి. భజన పాటలు నామమాత్రంగా మారిపోయాయి. ఈ వికృత ధోరణిని ఇలాగే వదిలేస్తే, రాబోయే రోజుల్లో తెలంగాణ పల్లెలు కూడా రికార్డింగ్ డ్యాన్స్ లకు నిలయాలుగా మారే ప్రమాదం ఉంది.

**పురోహితులు, పెద్దల పాత్ర ముఖ్యం**

వినాయక మండపాలలో పూజలు నిర్వహించే పురోహితులు కేవలం మంత్రాలు చదివి వెళ్లడమే కాకుండా.. నిర్వాహకులను మందలించాల్సిన అవసరం ఉంది. భక్తి పాటలు తప్ప సినిమా పాటలు, ప్రైవేట్ సాంగ్స్ వేయొద్దని కరాఖండిగా చెప్పాలి. గ్రామాల్లోని పెద్దలు సైతం యువతను అదుపులో ఉంచాలి. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడంతో పాటు మన హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం పిల్లలకు సగర్వంగా అందించాలంటే వినాయక మండపాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కావాలి.

**డిజెలు నిషేధించాలి.. మార్పు రావాలి!**

పల్లె నుండి పట్టణం వరకు మండపాల వద్ద డిజె (DJ) సౌండ్స్ ను, అశ్లీల పాటలను పూర్తిగా నిషేధించాలి. కోలాటాలు, భజనల లాంటి సాంప్రదాయ కార్యక్రమాలతో భక్తి భావాన్ని పెంపొందించాలి. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడేందుకు బాధ్యతగా ముందుకు రావాలి. వినాయక మండప సభ్యులు ప్రైవేట్ సాంగ్స్ పై స్వచ్ఛందంగా నిషేధం విధించుకోవాలి. ఎక్కడైనా పండగ పవిత్రతను దెబ్బతీసేలా వికృత డ్యాన్సులు చేస్తే కమిటీలు, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, గణేశ్ నవరాత్రుల అసలైన ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడాలని నిజమైన భక్తులు కోరుతున్నారు.

# చెల్లెపాడు సర్పంచ్ నరసింహకు కేటీఆర్ ఘన సన్మానం

- శాలువా కప్పి అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- చెల్లెపాడు గ్రామ సర్పంచ్‌తో కేటీఆర్ ఆత్మీయ భేటీ

చిన్నంబావి మండలం 20 వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగనేని అభిలాష రావు గారి నివాసానికి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సందర్భంగా చెల్లెపాడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నరసింహను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయంగా పలకరిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహను కేటీఆర్ అభినందించి, గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు, స్థానికంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆరా తీసినట్లు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా సర్పంచ్ నరసింహ ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కలయికతో చెల్లెపాడు గ్రామ బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.



చెల్లెపాడు సర్పంచ్ నరసింహను కేటీఆర్ శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల కళ్ళల్లో వెలుగులు నింపే సేవ లు నిరంతరం కొనసాగిస్తాం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ సెప్టెంబర్ 20 (వు దయం)



కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ఆరు శిబిరాల్లో ఐక్యత ఫౌండేషన్ శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరా లలో 19,791 మందికి పైగా కంటి పరీక్షలు చేయడం, 15,497 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు అందించడం, 876 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు ఈ సందర్భంగా వారం రోజుల నుండి. కడ్తాల్ మండలం కేంద్రంలో నిర్వహించిన శిబిరంలో కూడా వేలాది మంది ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు, అవసరమైన వారికి అద్దాలు అందజేశారు కంటి శుక్లాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించా రూ,ఆర్థిక స్తోమత వైద్యానికి అడ్డంకి కాకూడదు, పేదరికం కారణంగా ఎవ్వరూ కంటి చూపును కోల్పోయే పరిస్థితి రాకూడదు,ప్రజలకు అవసరమైన చోట వైద్య సేవలు అందించాలన్నదే మా ప్రయత్నం అని పేర్కొంటూ..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శంకర నేత్రాలయ వైద్యులు, సిబ్బందికి మరియు కారక్రమానికి సహకరించి,శిబిరానికి విచ్చేసిన కడ్తల్ మండల వివిధ గ్రామాల తాజా,మాజీ ప్రజా ప్రతినిధులకు,నాయకులకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

కడ్తాల్ శిబిరం ముగిసింది కానీ.. పేదల కళ్లలో వెలుగులు నింపే సేవకు ముగింపు లేదు.. ప్రజల కోసం సాగించే ప్రయాణానికి విరామం లేదు..

ప్రజల అవసరాలను గుర్తిస్తూ.. ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి రంగాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం.అని ఈ సందర్భంగా తెలియజేశారు..



# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

- తిరుమలాపూర్‌లో నిఘా వ్యవస్థ ప్రారంభం.. గ్రామ భద్రతకు మరింత పటిష్ఠ చర్యలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 20(వుదయం):

గ్రామాల్లో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు భద్రత కల్పించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ఎస్సై పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఆదివారం స్థానిక ఎస్సై ప్రారంభించారు.గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నప్పుడు దర్యాప్తులో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండారు లాలు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, నాయకులు యాదవ రెడ్డి, ఎస్. భూపాల్‌రెడ్డి, పుల్లన్నగారి భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

- 4తులల నర బంగారం, లక్షల 25 వేల రూపాయలు చోరీ

నారాయణఖేడ్ సెప్టెంబర్ 20(వుదయం)

సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ పట్టణం లోని సాయిబాబా కాలనీ లో శనివారం రాత్రి దొంగతనం జరిగింది.సాయిబాబా కాలనీ లో రమేష్ ఇంటికి తాళం వేసి వినాయక నిమజ్జనానికి జూకల్ గ్రామానికి వెళ్ళాడు. దీంతో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్ననాలుగున్నర తులాల బంగారం, ఒక లక్ష 25 వేల నగదు అపహరించుకుని వెళ్లారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీం అధికారులు విచారిస్తున్నారు.



# పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కు వినతి

కోహెడ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)

కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ధర్మసాగర్‌పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివారం కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రిని కలిసి ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేయాలని వారు కోరారు .ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్‌తో కలిసి పలువురు నాయకులు కోహెడ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనుల విషయాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధిక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోహెడ మండలంలోని పలు గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ధర్మసాగర్‌పల్లి పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి ఎంపీ నిధులు అందుబాటులోకి వచ్చిన అనంతరం సహకారం అందిస్తానని ముదిరాజ్ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.

**అనంతరం ధర్మసాగర్‌పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు.**

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, యువమోర్చా మండల అధ్యక్షుడు నాగు అజయ్, యువమోర్చా మండల ఉపాధ్యక్షుడు కరివేద అఖిల్ రెడ్డి, జాలిగం శ్రీకాంత్‌తో పాటు ధర్మసాగర్‌పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ ఉపసర్పంచ్ కాశావేని రమేష్, ఎర్రవెల్లి శ్రీనివాస్, ఎర్రవెల్లి ఎల్లయ్య, మోత్కుల ఐలయ్య, మోత్కుల లింగయ్య, మోత్కుల బాలయ్య, కోహెడ దానవేని కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో రహదారిపై 'చెరువు'


- వర్షం వస్తే చాలు జలమయమవుతున్న ప్రధాన రహదారి
- గ్రామపంచాయతీ, ఎంపీడీవో అధికారులు స్పందించాలంటున్న ప్రజలు

చిన్నంబావి మండలం 20 వుదయం రిపోర్టర్




చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి నుంచి కొల్లాపూర్ వెళ్లే రహదారి రోడ్డుపై చిన్నపాటి వర్షపు నీరుకు చెరువుల తలపిస్తున్న రహదారి. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి అధికారుల నిర్లక్ష్యంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షానికే రహదారిపై భారీగా నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. రహదారిపై గుంతలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో వర్షపు నీరు రోజుల తరబడి నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ద్విచక్ర వాహనదారులు గుంతలు గుర్తించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కనే ఉన్న వ్యాపారులు, స్థానికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, ఎంపీడీవో దృష్టి సారించాలి

ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యను పరిష్కరించడంలో సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, ఎంపీడీవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, గుంతలను పూడ్చడంతో పాటు శాశ్వతంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షం వస్తే రోడ్డా చెరువా తెలియని పరిస్థితి. అధికారులు ఇప్పటికైనా స్పందించాలి అని స్థానికులు కోరుతున్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## రోస్టర్ విధానాన్ని సవరించాలి

### మాల, 26 ఎస్సీ కులాల సమావేశంలో తీర్మానాలు



**ముషీరాబాద్, సెప్టెంబర్ 20 (వుదయం):** రోస్టర్ విధానం కారణంగా మాలలు, 26 ఎస్సీ కులాలు రిజర్వేషన్లను కోల్పోతున్నాయని, రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాల, 26 ఎస్సీ కులాల సమావేశం నిర్వహించారు. రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. మాలలకు 20 రోస్టర్ పాయింట్లలోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని, మాదిగ గ్రూపులో చేర్చిన పంబాల, మన్నె కులాలను తిరిగి మాల గ్రూపులో చేర్చాలని డిమాండ్ చేశారు. మాల కులానికి ప్రత్యేక సీరియల్ నంబర్ కేటాయించడంతో పాటు, మాదిగలకు గ్రూప్1, గ్రూప్2 చేసిన విధంగానే మాలలను కూడా రెండు గ్రూపులుగా విభజించాలని కోరారు.

ప్రస్తుతం ఎస్సీ రిజర్వేషన్లలో 15 శాతం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, సుమారు 10 శాతం మాత్రమే అమలవుతోందని సమావేశంలో పేర్కొన్నారు. మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని, మాలలను రెండు గ్రూపులుగా విభజించి 7 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచే ప్రతిపాదనలో పెరిగే అదనపు రిజర్వేషన్ నుంచి మాలలు, 26 ఎస్సీ కులాలకు 2 శాతం కేటాయించాలని కోరారు. రోస్టర్ విధానాన్ని సవరించే వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలుపుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వెంకటరాజం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వరయ్య, టీసీపీఐ ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కొంద్ర రాజలింగం, జాతీయ కార్యదర్శి వెంగల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలికి కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మార్కాపూడి రాందాస్, అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, మాల సంఘాల జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, మాల వెలుగు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావలి అనంతరాములు, హంస ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ రాహుల్, మైనార్టీ నాయకుడు ఫరూక్ బేగ్, అడ్వకేట్ అద్దంకి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ కోస్తా రైల్వే
విశాఖపట్నం
మమ్మల్ని అనుసరించండి: @SCoRailway
వెబ్‌సైట్: www.scor.indianrailways.gov.in

**టెండరు నం: B/SG. Tender Notice/E-14/2026-27, తేది:17.09.2026** PUB/SCoR-304

భారత రాష్ట్రపతి తరఫున, దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 09.10.2026న 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.నం.1 టెండరు నం & పని పేరు: ఒక సంవత్సర కాలం కొరకు విజయవాడ డివిజన్ యొక్క టెలికాం నిర్వహణ ఆస్తులకు మరమ్మత్తులు చేపట్టుట. టెండరు విలువ మొత్తం: రూ. 79,94,076.80, బయానా: రూ.1,59,900/- పూర్తి చేయాల్సిన కాలం: 12 నెలలు.

వివరణ: ముగింపు తేది మరియు సమయం సమయం: 15.00 గం.లకు, తేది: 09.10.2026

1. పూర్తిగా పని పేరు వివరాలు, పైన పేర్కొన్న అదే తరహా పనులు, అర్హత ప్రమాణాలు వగైరా వంటి ఇతర వివరాలు/టెండరు నిబంధనలు వెబ్‌సైట్ "www.ireps.gov.in" లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభించును.
2. కాగోరు టెండరుదారులు ఏదైనా టెండరుకు సంబంధించిన ఏదైనా మార్పులు/సవరణను గమనించడానికి టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించాలని సూచించడమైనది.
3. టెండరు ప్రకటన విజయవాడ, S.C. రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ & టెలికాం) కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది.
4. ఎటువంటి కారణం చూపకుండానే టెండరు రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

**టెండరు నం. VSKP-SnT-26-27-ZONAL-03, Dt.18.09.2026** PUB/SCoR-307

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ తెలిపిన పని కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.

టెండరు ప్రకటన నం. వివరాలు: VSKP-SnT-26-27-ZONAL-03, టెండర్ నెం.: VSKP-SnT-26-27-ZONAL-03 పనిపేరు: విశాఖపట్నం డివిజన్‌లో SSE/SIG/CHE అధికార పరిధి క్రింద సిగ్నల్ జోనల్ పని. పరిమాణం: టెండరు డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా. పూర్తిచేయు కాలం: 12 నెలలు. టెండరు విలువ: రూ.65,65,261.80/- (రూపాయలు అరవై ఐదు లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై ఒకటి మరియు ఎనభై పైసలు మాత్రమే). జమ చేయవలసిన బిడ్ సెక్యూరిటీ / బయానా: రూ.1,31,300/- (రూపాయలు ఒక లక్ష ముప్పై ఒక్క వేల మూడు వందలు మాత్రమే) టెండరు డాక్యుమెంట్ ధర: రూ.0.00 (లేదు). ఆఫర్ చెల్లుబాటు: తెరుచు తేది నుండి 60 రోజులు. టెండరు రకం: పనుల కోసం GCC-2022 ద్వారా నియంత్రించబడే పనుల టెండరు. టెండరింగ్ విధానం: బహిరంగ టెండరు - సింగిల్ ప్యాకెట్. టెండరు ముగింపు సమయం & తేది: 09.10.2026న 15:00 గం.కు. టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ: వెబ్‌సైట్: https://www.ireps.gov.in దర్శించండి.

సంప్రదింపునకు తపాలా చిరునామా: Sr.DSTE/VSKP కార్యాలయం, DRM కార్యాలయ భవనం, దొండపర్తి, విశాఖపట్నం-530004, ఆంధ్రప్రదేశ్.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, విశాఖపట్నం

**ఇ-టెండరు ప్రకటన నం. GNT/E.06 & 07 / TrD/2026-27, Dt.16.09.2026** PUB/SCoR-305

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారుచే 12.10.2026న 15.30 గం.వరకు కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరబడుతున్నవి.

క్ర.సం.:01. టెండరు శీర్షిక: గుంటూరు డివిజన్-కొత్త OHE స్ట్రక్చర్‌తో ట్రాక్ పెంచుటకు మిగిలి ఉన్న లైనింగ్ / క్రిటికల్ మరియు లెస్ కాంటాక్ట్ వైర్ హైటు OHE స్ట్రక్చర్ల రీప్లేస్‌మెంట్. టెండర్ రిఫరెన్స్ నెం. GNT/E.06/TrD/2026-27, సుమారు విలువ: రూ.1,60,98,700/-, బయానా: రూ.3,22,000/-, టెండరు ఫారం ధర (వాపసు రానిది) రూ: లేదు.

క్ర.సం.:02. టెండరు శీర్షిక: గుంటూరు డివిజన్-తుప్పు పట్టిన క్యాంటిలీవర్స్, కాలం చెల్లిన ఇన్సులేటర్స్ మరియు కాంపోజిట్ ఇన్సులేటర్స్ యొక్క భర్తీ. టెండర్ రిఫరెన్స్ నెం. GNT/E.07/TrD/2026-27, సుమారు విలువ: రూ.2,59,19,763/-, బయానా: రూ.5,18,400/-, టెండరు ఫారం ధర (వాపసు రానిది) : రూ లేదు. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది & సమయం: 12.10.2026న 15.30 గం.వరకు

ఒకవేళ టెండర్లు తెరుచు తేది, తరువాత రోజున సెలవుగా ప్రకటిస్తే, తదుపరి పని రోజున నిర్దిష్ట సమయంలో టెండర్లు తెరువబడును.

ఏదైన సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కొరకు 16.09.2026 నుండి 12.10.2026న 15.30 గం. వరకు లాగాన్ కాగలరు. ఏదైన తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, గుంటూరు

**టెండరు నం. M256-ROH-14, Dt-16-09-2026** PUB/SCoR-306

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ / RYPS, దక్షిణ కోస్తా రైల్వే, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు ఇ-టెండర్లను కోరుచున్నారు.

వివరణ: దక్షిణ కోస్తా రైల్వే, గుంటుపల్లి, వేగన్ వర్క్‌షాప్ యొక్క అవసరంలో 200 వ్యాగన్ ల యొక్క ROH అటెన్షన్.
పరిమాణం: టెండరు డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా
పూర్తి చేయాల్సిన కాలం: 06 నెలలు,
టెండరు విలువ: రూ.48,17,654.25 /- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల పదిహేడు వేల ఆరు వందల యాభై నాలుగు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే).
బయానా: రూ.96,400/- (రూపాయలు తొంభై ఆరు వేల నాలుగు వందలు మాత్రమే). టెండరు డాక్యుమెంట్ ధర : ఉచితం.
ఆఫర్ చెల్లుబాటు : తెరిచిన తేది నుండి 60 రోజులు.
టెండరు రకం: IRGCC-2022 ద్వారా నిర్వహించబడే పనుల టెండరు.
టెండరింగ్ విధానం: బహిరంగ టెండరు-సింగిల్ ప్యాకెట్.
టెండర్ ముగింపు తేది & సమయం: 09.10.2026న 15.00 గం.లకు.
టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ: వెబ్‌సైట్ http://www.ireps.gov.in దర్శించగలరు.
సంప్రదింపునకు తపాలా చిరునామా : చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241, ఆంధ్రప్రదేశ్.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, WWS, గుంటుపల్లి

**టెండరు ప్రకటన నం: G/E.29/ Tr./Tender Notice/18/2026-27, తేది: 17.09.2026** PUB/SCoR-308

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ ట్రాక్షన్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-TRD-29-eTN-62-2026-27, పని పేరు: గుంతకల్ డివిజన్: GTL-RU, GY-DMM సెక్షన్‌లో విశ్వసనీయత మరియు భద్రత మెరుగుదలకు OHE/PSI మౌలిక సదుపాయాల స్థాయి పెంపుదల - ట్రాన్స్‌ఫార్మర్లకు POH.
సుమారు విలువ: రూ.2,28,32,840.40/-
బయానా: రూ.4,56,700/-
టెండరు నం: GTL-TRD-29-eTN-63-2026-27, పని పేరు: గుంతకల్ డివిజన్: GTL-RU సెక్షన్‌లో అర్హత మరియు మెరుగుదల దృష్ట్యా లూప్‌లైన్స్ మరియు క్రాసోవర్ల వద్ద OHE అమరిక యొక్క మార్పు.
సుమారు విలువ: రూ.3,46,16,235.00/-
బయానా: రూ.6,92,300/-
టెండరు ముగింపు తేది మరియు సమయం: 08.10.2026న 15.00 గం.లకు
గమనిక: 1. టెండరుదారులు టెండరు డాక్యుమెంట్‌ను www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. ఏదైన సవరణ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

**ఇ-టెండరు ప్రకటన నం.04/ DRM/W/GNT, Dt.16.09.2026** PUB/SCoR-309

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు 09.10.2026న 15.30 గం.ల వరకు ఇ-టెండర్లను కోరుచున్నారు.

క్ర.సం.: 1, టెండరు ఐడి: 10, Sr DEN సెక్షన్ : North. పని వివరణ: 24 నెలల కాలానికి Sr. DEN/North/GNT సెక్షన్‌లో ర్యాగ్ పికింగ్ మరియు నీళ్లు నిలిచిన RUB ల వద్ద సెక్యూరిటీ పెట్రోలింగ్, స్టేషనరీ వాచ్‌మెన్. సుమారు విలువ: రూ. 1,77,27,538/-, బయానా రూ:3,54,600/-.

క్ర.సం.: 2, టెండరు ఐడి: 11, Sr DEN సెక్షన్ : North. పని వివరణ: BMKD-PGRL స్టేషన్ల మధ్య RUB No.58B(LC No.58)కు తగు విధంగా ట్రాఫిక్ మళ్లిస్తూ కి.మీ. 66/21-22 వద్ద LC No.59 మూసివేత. సుమారు విలువ: రూ. 2,68,07,699/-, బయానా రూ:5,36,200/-.

1.ఆన్‌లైన్ ఇ-బిడ్ల దాఖలుకు చివరి తేది 09.10.2026న 15.30 గం.ల వరకు. మరింత సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. 2.ఏదేని సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, (పనులు), గుంటూరు

**టెండరు నం: GTL-EM-38-2026-27, తేది:18.09.2026** PUB/SCoR-311

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-38-2026-27, పని పేరు: గుంతకల్ డివిజన్-విద్యుత్ ఏర్పాట్లు-మార్కాపూర్ - మార్కాపూర్ స్టేషన్ వద్ద కొత్త 3M FOB ఏర్పాటు మరియు హై లెవెల్ ప్లాట్‌ఫామ్ పెంచుట.
సుమారు విలువ: రూ.24,95,870.25
ముగింపు తేది మరియు సమయం: 09.10.2026న 15:00 గం.కు
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

**టెండరు నం: GTL-EM-43& 44-2026-27, తేది:18.09.2026** PUB/SCoR-312

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-43-2026-27
పని పేరు: గుంతకల్ డివిజన్-విద్యుత్ ఏర్పాట్లు- 1. LMD, TGL మరియు JKO స్టేషన్ల వద్ద కొత్త 3M FOB ఏర్పాటు మరియు హై లెవెల్ ప్లాట్‌ఫామ్ పెంచుట. 2. PDL, JUR మరియు RLO స్టేషన్ల వద్ద హై లెవెల్ ప్లాట్‌ఫామ్ పెంచుట.
సుమారు విలువ: రూ. 1,29,81,555.56
ముగింపు తేది మరియు సమయం: 09.10.2026న 15:00 గం.కు
టెండరు నం: GTL-EM-44-2026-27
పని పేరు: గుంతకల్ డివిజన్-విద్యుత్ ఏర్పాట్లు- 1. CCI, TKU, TAT, DCU మరియు KBA స్టేషన్ల వద్ద కొత్త 3M FOB ఏర్పాటు మరియు హై లెవెల్ ప్లాట్‌ఫామ్ పెంచుట. 2. MPT, NCE East మరియు PCL స్టేషన్ల వద్ద హై లెవెల్ ప్లాట్‌ఫామ్ పెంచుట.
సుమారు విలువ: రూ. 1,75,52,688.12
ముగింపు తేది మరియు సమయం: 09.10.2026 15:00 గం.కు
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్
SCoR-A347

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in


## భక్తులతో కిటకిటలాడిన మల్లికార్జున హిల్స్ గణేష్ మండపం

### – ఘనంగా మహాప్రసాద



**అమీన్‌పూర్ ,సెప్టెంబర్20(వుదయం) :** అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లికార్జున హిల్స్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండపం వద్ద నందారం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించిన అనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో మండపం పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా నందారం రమేష్ గౌడ్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు భక్తి, ఐకమత్యం మరియు సామాజిక స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కాలనీవాసుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, యువతులు ప్రదర్శించిన భారతనాట్యం, భక్తి గీతాల నృత్యాలు, సాంప్రదాయ కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారుల ప్రదర్శనలకు భక్తులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక వైభవాన్ని కూడా అందించాయి. ఈ కార్యక్రమంలో మల్లికార్జున హిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జనరల్ సెక్రటరీ తలారి రాజు, వైస్ ప్రెసిడెంట్ విజయ రాఘవ రెడ్డి, శివకుమార్ హన్మంతురెడ్డి కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దుద్దాగులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

### లబ్ధిదారుల సొంతింటి కల సాకారం– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల,సెప్టెంబర్20(వుదయం) :** చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గూడెం అమృత-గోపాల్ దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.నూతనంగా నిర్మించిన ఇంటిని ఎమ్మెల్యే పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, ప్రతి కుటుంబం సొంతింటితో గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో బై బై గణేషా..

### అమీన్‌పూర్ పరిధిలోని కోటాస్ డ్వెల్లింగ్స్ అపార్ట్మెంట్స్ లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు.



**అమీన్‌పూర్ సెప్టెంబర్ 20 వుదయం :** ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా వినాయక ఉత్సవాలు. అపార్ట్మెంట్ నివాసితులు అందరూ కలిసి గణేష్ నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

**మండప అలంకరణ & ప్రతిష్ఠాపన:**
అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో అందమైన వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో మండపాన్ని ముస్తాబు చేస్తారు.

**రోజువారీ పూజలు & ప్రసాదాలు:**
ఉత్సవాలు జరిగినన్ని రోజులూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ అపార్ట్మెంట్ వాసులు స్వామివారికి రకరకాల నైవేద్యాలను సమర్పిస్తారు.
సాంస్కృతిక కార్యక్రమాలు: అపార్ట్‌మెంట్‌లోని పిల్లలు, మహిళల కోసం ఆటల పోటీలు, సంగీత, నృత్య ప్రదర్శనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందిస్తారు.

**లడ్డూ వేలం & నిమజ్జనం:** ముగింపు రోజు ఆదివారం నాడు స్వామివారి లడ్డూ ప్రసాదానికి నివాసితులు భారీ ఎత్తున పాల్గొనే వేలం పాట నిర్వహిస్తారు. నంతరం కోలాటాలు, డప్పు వాయిద్యాల మరియు చిన్న పిల్లల కేరింతల మధ్య వినాయక విగ్రహ నిమజ్జన శోభాయాత్ర ఎంతో ఉత్సాహంగా, కోలాహలంగా సాగుతుంది.

## ఖైరతాబాద్ బొజ్జ గణపయ్య దర్శనానికి క్యూ కట్టిన భక్తులు


**హైదరాబాద్ సెప్టెంబర్ 20 వుదయం :** నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా సాగుతున్నాయి. ఆదివారం శలవు దినం కావడం, వాతావరణం కూడా సహకరించడంతో ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేకువజాము నుంచే భక్తజన సందోహం పెరగడంతో ఖైరతాబాద్‌తో పాటు సమీపంలోని ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి ఓపికగా వేచి ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక మార్గదర్శకాలను అమలు చేశారు.


**IN THE COURT OF THE XI JUNIR CIVIL JUDGE, CCC,AT. SECUNDERABAD**
**O.S.NO. 639 OF 2026**
**Between :**
SMT.SALVERU ANSUYA & OTHERS ...PALINTIFFS
**AND**
THE TAHASILDAR & ANOTHER ...DEFENDANTS
To
ALL CONCERNED
Whereas the above named plaintiffs have filed above suit against you. You are hereby summoned to appear in this court in person or by a pleader on 12-10-2026 at 10.30 'O' clock, failing which the matter will be heard and determined in your absence as exparte.
(BY ORDER OF THE COURT)
**Sd/-**
**M/S.Dr.NAGESHPACHIMATLA**
**SMT.P.PUSHPAMALA**
**P.RAJESWARA RAO**
**B.SHANKER,**
**ADVOCATES**
**Cell: 9394755591**
**o/o H.NO.1-34, 'A' Block , S-213,GREEN GOLD APTS, MALKAJGIRI, HYD.47.**


## సంగారెడ్డి జిల్లాకు వర్ష హెచ్చరిక.. మరో వారం పాటు వానలు!

సంగారెడ్డి: జిల్లాలో వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. రానున్న రోజుల్లో సంగారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరి కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరో వారం పాటు వర్షాల ప్రభావం తెలంగాణలో రానున్న వారం రోజుల పాటు వర్షాల ప్రభావం కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. సెప్టెంబర్ 20 నుంచి 26 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో కూడా వాతావరణ పరిస్థితులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనించాలని సూచిస్తున్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి
వర్షాల నేపథ్యంలో జిల్లాలోని రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. పొలాల్లో నీరు నిలిచే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కోతకు సిద్ధంగా ఉన్న పంటల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో వ్యవసాయ పనులకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.



వాహనదారులకు సూచనలు
ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి. రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్నందున వేగంగా వాహనాలు నడపకుండా అప్రమత్తంగా ఉండాలి. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద వాహనాలను నిలిపి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## సేవా భావంతో ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు వేడుకలు

### – సల్యూట్ తిరంగా ఆధ్వర్యంలో అన్నదానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వుదయం):** భారత గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సల్యూట్ తిరంగా తెలంగాణ రాష్ట్ర విభాగం ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప్ అభియాన్' పేరిట విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. కేశవ సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న 'వాత్సల్య సింధు' అనాథాశ్రమంలో అక్కడ నివసిస్తున్న చిన్నారుల సమక్షంలో ఈ వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ప్రధాని మోదీ విశిష్టనాయకత్వ పటిమ, క్రమశిక్షణ, సమయపాలన, సమాజ సేవా నిబద్ధతలను కొనియాడారు. సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి, కఠోర శ్రమ, అంకితభావంతో దేశ ప్రధానిగా ఎదిగిన ఆయన జీవిత ప్రయాణాన్ని పిల్లలకు వివరిస్తూ, వారిలో దేశభక్తిని, స్ఫూర్తిని నింపారు. సల్యూట్ తిరంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చెరుకుపల్లి రాజేష్‌బాబు, హైదరాబాద్ నగర అధ్యక్షుడు శ్రీ దేవేందర్ సంగంల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకించి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి గీతా చౌదరి, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి శ్రీ రోయ్యూరు శేష సాయి, క్రీడా కార్యదర్శి శ్రీ VSK నాయుడు, నగర ఉపాధ్యక్షుడు శ్రీ విశ్వనాథ శాస్త్రి, అలాగే శ్రీ శ్రీకాంత్, శ్రీ మహేష్, శ్రీ సవీన్ కుమార్, శ్రీ సాయి కృష్ణ యాదవ్, శ్రీమతి రాధ, శ్రీ విద్యాసాగర్ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. కరుణ, సామాజిక బాధ్యత ప్రాతిపదికగా వాత్సల్య సింధు ఆశ్రమ చిన్నారులకు ప్రేమతో ప్రత్యేక విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. సల్యూట్ తిరంగా ప్రతినిధులు స్వయంగా పిల్లలతో కలిసి భోజనం చేసి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి, సమృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలుపడంతో ఈ వేడుక అత్యంత ఆనందోత్సాహాల నడుమ ముగిసింది.


**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE , CITY CIVIL COURT; AT ::HYDERABAD**
**O. S. No 832 OF 2026**
BFIWEEN:-
1. Kumbala Jayasheela W/o. Late. Kumbala Prabhakar, Aged about 70 years, Occ: Housewife,
2. Kumbala Prabhucharan S/o. Late. Kumbala Prabhakar, Aged about 51 years, Occ: Pvt. Employee,
Rep. by his GPA Holder Kumbala Prashanth Kumar i.e., Plaintiff No.3
3. Kumbala Prashanth Kumar S/o. Late. Kumbala Prabhakar, Aged about 50 years, Occ: Pvt. Employee,
4. Kumbala Deva Pal S/o. Late. Kumbala Prabhakar, Aged about 47 years, Occ: Pvt. Employee,
**Plaintiff No.1, 3 & 4 are**
R/o. H. No.4-3-555, Boggulkunta, Abids, Nampally, Hyderabad, Hyderabad, Telangana, India. .....**Plaintiff**
**AND**
1. The Tahsildar/Mandal Revenue Officer Nampally, Hyderabad District.
2. ALL CONCERNED.
3. The Joint Sub – Registrar – II R.O., Hyderabad
4. The Sub – Registrar, Hayathnagar, Rangareddy District
5. The Tahsildar/Mandal Revenue Officer Hayathnagar, Ranga Reddy District .......**Defendants**
**To,**
**ALL CONCERNED.**
**NOTICE**
The above named Plaintiffs have filed the above Suit to declare the plaintiffs as Legal Heirs of deceased Kumbala Prabhakar. The said case stands posted to **03-11-2026 at 10-30 A.M.** If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiffs, they may file their objections before the Hon'ble I Senior Civil Judge, City Civil Court, Hyderabad on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.
**// BY THE ORDER OF THE COURT//**
Sd/- **Sri. M.V.RAJ KUMAR GABRIEL**
**Advocate for the Plaintiffs.**
H.No.63/B,Bansilalpet, Secunderabad-3
**Ph No. 9849165764**



**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B NAGAR**
**O.S. No. 669 OF 2026**
**Between :**
1.Shri.Naga Srinivas Choda, S/o.Sambasiva Rao Choda, Age:47years.Occ;Software engineer, R/o.Occ.software engineer, H.No.2-4, Backside of Chaitanya High School, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad. 2.Smt. Sri Priya Choda, W/o. Shri.Naga Srinivas Choda,Age.46years,Occ. House wife, R/o. H.No.2-4, Backside of Chaitanya High School, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad. 3.Master Sri Sai Praneeth Choda, S/o. Shri.Naga Srinivas Choda, Age.17,Occ.Student,R/o.H.No.2-4, Backside of Chaitanya High School, Chaitanyapuri, Dilsukhnagar.Hyderabad.R/. by NaturalGuardian/ father Shri.Naga Srinivas Choda.(MINOR)
All are Rep.by SPA.-Holder Shri.Belligini Laxmikanth S/o.Late Belligini Mallaiah, Age.48years, Occ. Employee in TGSRTC, R/o.H.No. 1-6-28/C, Road No.39,Near Reddy Kiranam, Laxmi Narasimha Swamy Temple Road, Chaitanyapuri, Dilsukhnagar, Saroornagar, R.R district-60. Mobile.8374450244. ...Plaintiffs
**AND**
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy district.
2. All Concerned ...Defendents
The Plaintiffs filed the above numbered suit against you Defendentno.1&2 for Declaration of legal heirs for the suit and the case is posted to dt.30-09-2026,for your appearance in person or through duly appointed advocate at 10.AM and if fail to so, appear the matter will be decided on merits, in your absence.
(As per the court order)
**Sd/- T. JASHWANTH KUMAR**
**Advocate**
**# 209, Plot No.42, CSR Apartments, HUDA Complex, Kothapet, Saroornagar, Hyderabad - 500 035. Cell No. Cell: 9440113468**

ఉష
ఉదయం సాహిత్యం

# మాటల మతలబులు మనసుల తలుపులు

మాట మనిషికి ఉన్న గొప్ప శక్తి
మాట ఒకటే మంత్రం మనసును
గెలిచే తంత్రం నువ్వు పలికే ప్రతి
పలుకు నీ వ్యక్తిత్వానికి ఉనికి

మరుజన్మ ఉన్నదో లేదో తెలియదు
అప్పుడు ఈ మమతలు
ఏమౌతాయో తెలియదు
ఉన్న ఈ ఒక్క జన్మలోనే
మనుషులతో మాటల
పాట కలపాలి

ఇచ్చాడమ్మా ఒకటే బతుకు
బతుకాలమ్మా తుదివరకు
అంటాడు ఓ సినీకవి కాబట్టి
ఎవరికైనా ఉండేది
ఎప్పుడూ
ఒకటే జీవితం దాన్ని
ఎలా వాడుకుంటామన్నదే
మన ముందున్న ప్రశ్న
జీవితం మనకు లభించిన వరం
దాన్ని పూర్తిగా ఆస్వాదించాలి
వ్యక్తులకు సమాజానికి నష్టం
చేసే పనులు చేయకూడదు

మనుషుల మనసుల తోటలో
మమత సమతల పూబాటలో
ప్రేమగా సాగాలి జీవన ప్రయాణం

సంతోషాలను పంచుకోవాలి
కాలాన్ని సంతృప్తిగా గడపాలి

నోట జారే ఒక చిన్న మాట
మార్చేయగలదు బతుకు బాట
తీయనైన పలకరింపు
జీవితానికే అలంకరింపు

మాటే మంత్రం మనసే బంధము
ఈ మమతే ఈ సమతే మంగళ
వాద్యం అంటాడు సిరివెన్నెల

పెదవి దాటని మాటొకటుంది
హృదయం వెతికే తోడుంది
కాలం రాసే కథలోన మాటే
మనిషికి గమ్యమైంది

కఠినమైన మాట మనసుకు
గాయం చేయును
కరిగిపోయే కాలంలోనూ
నిలిచిపోవును
ఓదార్పునిచ్చే మంచి మాట
ఆందోళనను తుంచి

ఆత్మీయతను పెంచును
విజయాల తీరాలకు
చేర్చును
మాటల వెనుక మతలబు తెలిస్తే
మనుషుల బంధాలు నిలిచెనులే
మనిషిగా ఉన్నతి సాధిస్తే లోకం
నీకు నీరాజనాలు ఇచ్చేనులే

పుట్టుకతో మొదలైన పలకరింపు
బతుకు గమనానికి తెచ్చెను
మలుపు బాల్యంలో ముద్దుల





మాట యవ్వనంలో ఆశల బాట
ముసలికాలంలో ఓదార్పు మాట
ఇదే కదా జీవిత చక్ర పు వేట

నోటిని అదుపులో ఉంచుకుంటే
ఉన్నత శిఖరాలు అందేనులే
మాటను గౌరవిద్దాం
మంచిని పంచుదాం
మాటల తలపులు తెరుస్తూ
మనిషిగా ఉన్నతిని సాధిద్దాం

సినీ కవులు ఎప్పుడో చెప్పారు.
మాటే మంత్రము మన సే బంధం
అని. మరుజన్మ అనేది ఒక
ప్రశ్నార్థకమే కావచ్చు. కానీ
ఈ జన్మలో మనం వదిలే మంచి
మాటలు మాత్రం కాలం దాటి
శాశ్వతంగా నిలిచిపోతాయి.
జీవిత చక్రంలో మాట యొక్క
ప్రాధాన్యత తెలిసి పెదవులపై

అమృతాన్ని పండించడమే మనిషి
ఉన్నతికి అసలైన రాజమార్గం.
రూపు లేని రేపటిమీద
ఆధారపడకు కళ్ళముందున్న
నేటి నుంచే ప్రయత్నాలు
ఆరంభించు వాయిదా పద్ధతి
మానుకో అనుకున్న తక్షణమే
కార్యాచరణకు ఉపక్రమించాలి




# ఉపస్థితి సందేశం

వంద రూపాయల
గణేషుడికిచ్చి..
పది సార్లు
బేరసారాలాడుతాం..
యాభై రూపాయల
పత్రి పుష్పాల్ని..
వినాయకుడికి భక్తితో
సమర్పించి..
కోట్ల రూపాయల
కోరికలు కోరుతాం !

ఉప్పుకు చీమలు అసలే
పట్టవు
చక్కెరను చీమలు
వదిలి పెట్టవు
నీతి న్యాయం చుట్టు
జనం మూగరు
తియ్యని అబద్ధాలకు
ఆదరణ ఎక్కువైతే..
అనైతికత
వికటాట్టహాసం
చేస్తున్నది !

నిమ్మ ఆకును చెరుకు
రసంలో..
గంటల తరబడి
నానబెట్టినా..
తీపి రుచి
ఇసుమంతైనా
అంటదు కదా
దుర్మార్గులను మంచి
వారితో కలిపినా..

రవ్వంతైనా
సుద్గుణాలు అంటక
పోవచ్చు !

వైన్ షాపు ముందు
నిలబడి..
ప్రవచనామృతం
వడ్డించినా..
మద్యం మత్తులో
తూగుతున్నాడందురు
బడిలో కూర్చుని
దురాలోచన చేసినా..
సద్గుణ విద్యార్థి
అంటారు అందరు !

తాటిచెట్టు కింద
కూర్చొని..
మజ్జిగ తాగినా నమ్మరు
జనులు
గుడిలో కూర్చొని పగల
కత్తి నూరినా..
భక్తిలో మునిగాడు
అంటారు నరులు
నీ ఉపస్థితి ఇచ్చే
సందేశం ఇదే కదా !



మధుసూదన్ రెడ్డి
9949700037

# అవగాహనతో అల్జీమర్స్ అదుపు

ప్రపంచ మానవాళిని పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో "అల్జిమర్స్" వ్యాధి ప్రమాదకరమైంది .వైద్యశాస్త్రానికి గొప్ప సవాల్ గా పరిణమించింది. అల్జీమర్స్ వ్యాధి అనేది చిత్తవైకల్యం యొక్క రూపం ఇది వ్యక్తి యొక్క మెదడు జ్ఞాపకశక్తి ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. ఇది నాడీ సంబంధిత వ్యాధి. ఈ వ్యాధిని ప్రారంభంలో గుర్తించకపోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధికి గురై అనేకమంది మృత్యు వాత పడుతున్నారు.

*ప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య* ప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధికిగురైన వారు 2.4 కోట్ల మంది ఉన్నారని అంచనా. 2050 నాటికి ఈ వ్యాధితో బాధపడే వారి సంఖ్య 13.5 కోట్లకు పెరిగే ప్రమాదం ఉందని ఆరోగ్య అధ్యయనాలు తెలియజేస్తున్నాయి .ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో ఎక్కువ 60 ఏళ్ల వయసు పైబడిన వారేనని తేలింది . యుక్త వయసులో 40 నుండి 50 ఏళ్ల వయసు వారు కూడా అల్జీమర్స్ వ్యాధి లక్షలనాలతో జీవిస్తున్నారని అంచనాలుతెలుపుతున్నాయి

అల్జీమర్స్ ఒక న్యూరాలజికల్ డిజార్డర్ మరియు మెదడు సంకోచం సెల్స్ డై వంటి సమస్యలకు కారణం అవుతుంది. పరిష్కార ఇతర ఆలోచన సామర్థ్యాలు కోల్పోవడం జరుగుతుంది .ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాధి వల్ల అమెరికాలో ఏడవ మరణానికి దారి తీసే వ్యాధిగా గుర్తించినట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్నవారుఅల్జీమర్స్ వ్యాధితో మరణిస్తున్నారు .ఈ వ్యాధి 65 సంవత్సరాలు వృద్ధులకు ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధన ప్రకారం ఈ వ్యాధి 30 లేదా 40 ఏళ్ల లోపు వయసు వారిని కూడా ప్రభావితం చేస్తుంది. 65 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 9 మందిలో ఒకరు వ్యాధికి గురి అయ్యే అవకాశం ఉందని తాజాగా అధ్యయనాలు తెలుపుతున్నాయి 60 ఏళ్ల వయసు వారిలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. కేవలం వృద్ధులకు మాత్రమే పమితం కాలేదు 40 _ 50 ఏళ్ళ మధ్య వయసులో వారి లో కనిపించే దాన్ని మతిమరుపు గాను లేక ఒత్తిడిగాను మానసిక కుంగుబాటు గా గుర్తిస్తున్నారు. మహిళల్లో ఈవ్యాధిని మొనొఫాజ్ లక్షణాలతో భావిస్తున్నారు . వయసు పైబడిన వారికి జ్ఞాపకశక్తి తగ్గడం ఈ వ్యాధి ముదిరితే ఆలోచించడం తినడం' మాట్లాడటం వ్యక్తి సాధారణసహజ



సామర్థ్యాలు కోల్పోతారు. వయసు పైబడిన వారిలో కొందరిలో అనివార్యంగా వస్తున్న వ్యాధి అల్జీమర్స్ ఈ వ్యాధిని గుర్తించడానికి 10 సంవత్సరాలు పట్టవచ్చు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ అల్జీమర్స్ డే ను ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుంది.

*ప్రపంచ అల్జీమర్స్ డే 2024 థీమ్* చిత్తవైకల్యంపై చర్యలు తీసుకోవడానికి సమయం అల్జీమర్స్ పై చర్య తీసుకోవడానికి సమయం. నెవర్ టూఎర్లీ టూ నెవర్ టు లేట్ వ్యాధి ప్రమాదాన్ని త్వరగా కనుగొనడం. వ్యాధి ప్రమాదాలను అడ్డుకోవడం. నిరోధాన్ని నొక్కి చెప్పడం. చిత్త వైకల్యం మీద అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించడం. అల్జీమర్స్ వ్యాధికి కారణాలు లక్షణాలు వాటి తీవ్రత పట్ల అవగాహన కలిగిస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి సదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్యం కలిగిస్తుంది. మొదటిసారిగా 1906 లో జర్మన్ సైకియాట్రిస్ట్ న్యూరో పతాలోజిస్ట్ డాక్టర్ అల్జీమర్స్

అల్జీమర్స్ వ్యాధిని కనుగొన్నాడు.

అసాధారణ మానసిక వ్యాధితో మరణించిన మహిళ మెదడు కణజాలంలో మార్పులు గమనించడం జరిగింది.

*2012 లో మొదటిసారి ప్రపంచ అల్జీమర్స్ డే* నిర్వహించడం జరిగింది. వాస్తవానికి సెప్టెంబర్ మాసాన్ని అల్జీమర్స్ మాసంగా పిలుస్తారు.అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. తాత్కాలికంగా వ్యాధి తీవ్రతను లక్షణాలను తగ్గించే ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. అల్జీమర్స్ రోజున అల్జీమర్స్ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను 'సదస్సులు నిర్వహిస్తుంది.

*అల్జీమర్స్ గుర్తింపు _ అదుపు*

అల్జీమర్స్ వ్యాధిని ప్రారంభంలో గుర్తించి మందులు వాడాలి. కుటుంబ సభ్యుల సహకారంవల్ల అల్జీమర్స్ వ్యాధి పెరగటాన్ని జీవన నాణ్యత దిగజారి పోవటాన్నిఅదుపుచేయవచ్చు.

*సప్లిమెంట్స్ వ్యాధి నివారణ*

విటమిన్స్ 'బి ' సి ' ఇ 'ఫోలేట్

వంటి సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలి. పోషకాలతో కూడిన సప్లిమెంట్లు ఫలాలు ఆహారం వృద్ధులకు ఇవ్వడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉంచవచ్చు. సప్లిమెంట్స్ వాడకం ద్వారా అల్జీమర్స్ నిరోధించడం సాధ్యం కాదు. కాని దాని తీవ్రతను తగ్గించవచ్చు.

*సులభమైన వ్యాయామాలు* టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రైన్ ఆక్టివేట్ ఎక్సర్సైజ్ చేయడం ద్వారా అల్జీమర్స్ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

*జాగ్రత్తలు*

యుక్త వయసులో ఉన్నప్పుడు సమతుల ఆహారం తీసుకోవడం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. యోగ ' ధ్యానం చేయడం . చెడు అలవాట్లకు దూరంగా ఉండటం. ఆల్కహాల్ ' స్మోకింగ్ కు దూరంగా ఉండటం. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం.

*అల్జీమర్స్ వ్యాధి పై చైతన్యం పెరిగింది* ఆధునిక కాలంలో ఎక్కువ మందికి రావడంతో ఆధునిక కాలంలో దీనికి చికిత్స అందు బాటులోకి రాలేదు. టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రెయిన్ ఆక్టివేషన్ ఎక్సర్సైజ్ లాంటివి చేయడం చిట్కాలు చికిత్సలు ప్రచారంలో ఉన్నాయి.

*టంగ్ ఎక్సర్సైజ్ వల్ల బ్రేన్ ఆక్టివేషన్* వల్ల అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడడం .అంతేకాకుండా ఒకవేళ వ్యాధి వచ్చిన ముధరకుండా అదుపు చేయవచ్చు.

*అద్దం ముందు నాలుక ఎక్సర్సైజ్*

వ్యక్తి ఉదయం లేవగానే అద్దం ముందు నిలబడి నాలుకను నోటి నుంచి బయటకు పెట్టి కుడి వైపుకు ఎడమవైపుకు సాగదీయాలి. రోజు కనీసం 10 సార్లు చేస్తే మెదడులోని ప్రధాన భాగాలు ప్రేరేతమై అల్జీమర్స్ రాకుండా ఉంటుందని ఒక అంచనా.

*బ్యాక్ వాకింగ్ బ్రెయిన్ యోగ*

రోజు కనీసం 20 నిమిషాలు బ్యాక్ వాక్ ( వెనుకకు నడవడం)వల్ల బ్రెయిన్ కు ఎక్సైజ్ జరుగుతుంది.

బ్యాలన్స్ మెయింటైన్ చేయడం కాన్సంట్రేషన్ కలుగుతుంది. శరీరములో బ్యాలన్స్ కోల్పోవడం తగ్గుతుంది. రోజు 8 ఆకారంలో

నడవడం వల్ల స్ట్రెస్ తగ్గి మానసిక స్థిరత్వం కలిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుంది.

గుంజీలు( బస్కీలు ) తీయడం 'బ్రెయిన్ యోగచేయడం వల్ల మెదడు యాక్టివేట్ అవుతంది.మెదడు చైతన్యవంతమై వ్యక్తి మేధస్సు మెరుగుపడుతుంది.

*వ్యాయామం సంతులిత ఆహారం* క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. సంతులిత ఆహారం 'శరీర బరువు తగ్గించుకోవడం. ధూమపానానికి' మద్యపానానికి దూరంగా ఉండడం.

*మెరుగైన జీవన శైలి*

*ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ* ఆరోగ్యకరమైన జీవన విధానం .మెదడును ఆరోగ్యంగా ఉంచడానికి దోహదపడుతుంది. చెక్కర వ్యాధి బి 'పి పి అదుపులో ఉంచుకోవడం .చురుకైన సామాజిక సంబంధాలు కొనసాగించడం వల్ల మెదడు నాడీ కణాల మధ్య సంబంధాలు బలపడి మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇది వ్యక్తి ఆలోచన శక్తి దెబ్బతినకుండా ఉండడానికి దోహదపడుతుంది. పౌర

సమాజం 'వైద్యులు' ఆరోగ్య శాఖ' స్వచ్ఛంద సంస్థలు సామాజిక 'సాంస్కృతిక సంస్థలు' ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్ 'మీడియా' సోషల్ మీడియా అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి ఆరోగ్యకర జీవన విధానం. మెరుగైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ. ఆందోళన రహిత మెరుగైన సామాజిక సంబంధాల బలోపేతంతో అహల్లద కర సమాజ నిర్మాణంతో ప్రజలు ప్రభుత్వం అల్జీమర్స్ వ్యాధి రహిత సమాజ స్థాపనకు పునర అంకితం కావాలి.

# భారతీయ కవిత

## మనిషి కోసం వెతు

ఎన్నాళ్లుగానో...
మనుషుల
అరణ్యంలో...
మనసున్న మనిషి
కొరకు!
నిరంతరం
వెతుకుతున్నా.

కపట నవ్వుల
ముసుగులో
కన్నీటి తడిని
గుర్తించి...
ఓదార్పుగా నిలిచే...
మనిషి కోసం
వెతుకుతున్నా.

నేటి బంధాలు...
అవసరంతో మొదలై
అవకాశం మేర
కొనసాగి,
స్వార్థంతో ముగుస్తున్న
తరుణంలో
మనిషి కోసం
వెతుకుతున్నా.

లాభనష్టాల తూకంలో
అనుబంధాలు అంగడి
సరుకై
నలిగిపోతున్న వేళ
మనసున్న
మనిషి కోసం
వెతుకుతున్నా.

ధనం విలువల
కొలమానమైన చోట,
మంచితనం
పాతాళానికి
పడిపోతున్న వేళ...
హృదయం వ్యాపార
కర్మాగారం కాకుండా,
నిర్మలమైన ప్రేమకు
నిలయమని చాటే
మనిషి కోసం
వెతుకుతున్నా.



డా. ఆవుల రేణుక
9398268976

# యుగపురుషుడు నవ భారత రూప శిల్పి

గుజరాత్ మట్టిలో
వికసించిన కుసుమం
నరేంద్ర మోదీ
భారతావనికి దొరికిన
అరుదైన విధాత
సవాళ్లను సైతం
అవకాశాలుగా మార్చి
ప్రగతి పాలనను దేశానికి
అందించిన నాయకుడు

మోదీ 25 ఏళ్ల నిరాటంక
ప్రజాపాలనను ప్రపంచంలోని
75 శాతం ప్రజలు మెచ్చిన
ప్రజాస్వామ్య నాయకుడు మోదీ

మోదీ భారత ప్రధానిగా 3వసారి
భారత భవితను రచిస్తున్నాడు
ఆధునిక విశ్వఖర్మగా ఖ్యాతి
గాంచాడు

మోదీ 2001 నుండి 2014
వరకు 3 పర్యాయాలు గుజరాత్
ముఖ్య మంత్రిగా విదేశీ ప్రత్యక్ష
పెట్టుబడులు ఆహ్వానించిన
ఆర్థిక రూపశిల్పి

సబ్ కా సాత్ సాబ్ క వికాస్
సబ్ కా విశ్వాస్ సభ్ కా ప్రయాస్
నినాదంతో సుపరి పాలనను
దేశానికి అందించి దేశాన్ని
ప్రగతిపథంలో నడిపిస్తున్న
నాయకుడు

శతాబ్దాల నిరీక్షణకు
శుభ ముగింపు పలికి
అయోధ్యలో భవ్య
రామమందిరాన్ని నిర్మించి
కోట్లాది హిందువుల కలలను
సాకారం చేశాడు
భారతీయ సంస్కృతికి
నూతన వైభవం తెచ్చి
డిజిటల్ ఇండియా
విప్లవాన్ని సృష్టించిన కార్యశీలి

చేతిలోనే సరికొత్త బ్యాంకింగ్
వ్యవస్థను అందించి పల్లె పల్లెకు
యూపీఐ సాంకేతికతను చేర్చి
ప్రపంచానికి సరికొత్త పాఠాలు
నేర్పిన మార్గదర్శకులు

స్వచ్ఛ భారత్ అంటూ
చీపురు చేతబట్టి
మేక్ ఇన్ ఇండియాతో
స్వయం స్వమృద్ధిని సాధించి

పీఎం జన్ ధన్ యోజన
వన్ నేషన్ వన్ టాక్స్
ఆయుష్మాన్ భారత్
పీఎం గరీబ్ కల్యాణ్ యోజన
80 కోట్ల మందికి ఉచిత రేషన్
అందించి ఆకలి కేకలు లేని
భారత్ ఆవిర్భావానికి
కృషి చేస్తున్నాడు

ఉజ్వల యోజన ఆత్మనిర్భర
భారత్ తో యువతలో ఉపాధి
నైపుణ్యాభివృద్ధి పెద్ద పీటవేశాడు

ఉడాన్ పథకం వందే భారత్
రైళ్ల ప్రవేశం కరోనా కాలంలో
ఉచితంగా వ్యాక్సిన్ సప్లై చేసి
ప్రపంచమానవాళి కిఆరోగ్య
ప్రదాతగా నిలిచాడు

హై వేస్ రవాణా రంగం నిర్మాణం
ఆపరేషన్ సింధూర్ నిర్వహించి
భారత శక్తిని ప్రపంచానికి చాటాడు

కాశ్మీర్ లోయలో ఆర్టికల్
370 నిరద్దు చేసి భారతావని
సమగ్రతను చాటిన
చారిత్రాత్మిక నేత మోదీ

ట్రిపుల్ తలాక్ సంకెళ్లను తెంచివేసి
నారి శక్తి చట్టంతో మహిళలకు
చట్టసభల్లో పీఠమిచ్చే మహిళా
రిజర్వేషన్స్ చట్టాన్ని ప్రవేశ
పెట్టాడు మహిళా సాధికారతకు
అడుగులు వేస్తూ ముందుకు
సాగుతున్న రాజనీతి
ధురంధరులు మోదీ
సర్జికల్ స్ట్రైక్ తో శత్రువుల
గుండెల్లో వణుకు పుట్టించి
రాఫెల్ యుద్ధ విమానాలతో
గగన తలాన్ని రక్షించి
స్వదేశీ విక్రాంత్ నౌక సముద్ర
తీరాన గర్జించి దేశ భద్రతలో
ఎక్కడ రాజీ పడని ధీరుడు
మన ప్రధాని

సెప్టెంబర్ 12 _ 13 తేదీల్లో బ్రిక్స్
చరిత్రాత్మిక సదస్సు నిర్వహించి
ఉగ్రవాదం నిర్మూలన ఏకరూప
కరెన్సీ రూపకల్పన
మిడిల్ ఈస్ట్లో శాంతి స్థాపన
నిర్ణయంలో క్రియా శీలక పాత్ర
పోషించారు మోదీ

బ్రిక్స్ సదస్సుల్లో గ్లోబల్
సౌత్ నాయకుడిగా ఎదిగి
ఐక్యరాజ్య సమితి వేదికపై
భారత కీర్తిని చాటాడు
ప్రపంచ యోగా దినోత్సవంతో
దేశ సంస్కృతిని విశ్వ వ్యాప్తం
చేసివిశ్వ వేదికపై మన దేశాన్ని
అగ్రగామిగా నిలిపి దేశ సేవకై
తన జీవితాన్నే అంకితం చేసి
కోట్లాది ప్రజల గుండెల్లో కొలువై
నిలిచిన నేత నరేంద్ర మోదీ
దేశ పౌరులుగా మోదీ
నాయకత్వములో వికసిత
భారత్ 2047 స్వప్నాన్ని
సాకారం చేయడానికి
అభివృద్ధి యజ్ఞంలో
సంపూర్ణంగా పాల్గొందాం

వికసిత భారత్ లక్ష్యంగా
దూసుకుపోతున్న యుగ
పురుషుడు నవభారత
రూపశిల్పి మోడీ
కలలు గన్న భవ్య భారత్
సాకరమైభారత్ విశ్వగురువు
స్థాయికి ఎదగాలని ఆశిద్దాం



# జాతీయం-అంతర్జాతీయం



# సింగిల్ బెడ్‌రూమ్స్ ఏవీ?

**న్యూఢిల్లీ :**

దేశవ్యాప్తంగా సొంతింటి కొనుగోలుదారుల అభిరుచుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు మధ్యతరగతి ఉద్యోగులు, చిన్న కుటుంబాలు, తొలిసారి ఇల్లు కొనుగోలు చేసేవారికి 1 బీహెచ్‌కే ఇండ్లు ప్రధాన ఎంపిక. అయితే ప్రస్తుతం నిర్మాణ సంస్థలు ఎక్కువగా 2 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే ఇండ్ల నిర్మాణంపై దృష్టి పెడుతున్నాయి. మ్యాజిక్‌బ్రిక్స్ ప్రాప్‌ఇండెక్స్ ఏప్రిల్ -జూన్ 2026 త్రైమాసిక నివేదిక ప్రకారం.. 1 బీహెచ్‌కే ఇండ్లకు కొనుగోలుదారుల డిమాండ్ 13 శాతంగా ఉంది. కానీ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గృహాల సంఖ్యలో వాటి వాటా 5 శాతమే. ఇదే సమయంలో 2 బీహెచ్‌కే ఇండ్లకు 42 శాతం డిమాండ్ ఉండగా, సరఫ రాలో వాటి వాటా 32 శాతంగా ఉంది. 3 బీహెచ్‌కే ఇండ్లకు 37 శాతం డిమాండ్ ఉండగా, అందుబాటులో ఉన్న ఇండ్లలో వాటి వాటా 46 శాతంగా ఉంది. 3 బీహెచ్‌కే కంటే పెద్ద ఇండ్లకు 8 శాతం డిమాండ్ ఉండగా.. అందుబాటులో ఉన్నవి 17 శాతంగా ఉన్నా యి. ఈ గణాంకాలు చిన్న ఇండ్లను కోరుకునే వారికి మార్కెట్‌లో తగినన్ని అవకాశాలు లేవని సూచిస్తున్నాయి.

**బిల్డర్లకు పెద్ద ఇండ్లే లాభదాయకం**

1 బీహెచ్‌కే ఇండ్ల నిర్మాణం తగ్గడానికి ప్రధాన కారణాల్లో ఒకటి నిర్మాణ సంస్థల వ్యాపార ప్రయోజనాలు. అపార్ట్‌మెంట్ పరిమాణం తగ్గినంత మాత్రాన మొత్తం ప్రాజెక్టు వ్యయం అదే స్థాయిలో తగ్గిపోదు. భూమి ధరలు, అనుమతులు, లిఫ్టులు, సాధారణ ప్రదేశాలు, ఇతర మౌలిక సదుపాయాల ఖర్చులు పెద్దగా మారవు. అయితే పెద్ద ఇండ్లను అధిక ధరలకు విక్రయించే అవకాశం ఉంటుంది. ఫలితంగా నిర్మాణ సంస్థలకు ఒక్కో ఇంటిపై వచ్చే ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. రైజ్ ఇన్‌ఫ్రావెంచర్స్ వైస్ ప్రెసిడెంట్ సుమిత్ చౌధురి మాటల్లో చెప్పాలంటే .. పెద్ద ఇండ్లు నిర్మించడం ద్వారా డెవలపర్లకు అధిక టికెట్ ధర, మెరుగైన ఆదాయ అవకాశాలు లభిస్తాయి. భూమి, అనుమతులు, సదుపా యాలు, సాధారణ ప్రదేశాల వంటి ఖర్చులు ఇండ్ల పరిమాణం మారినా చాలా వరకు సమానంగానే ఉంటాయి అని చెప్పారు. అంటే భూమి ధరలు పెరుగుతున్న సమయంలో తక్కువ ధరకు విక్రయించాల్సిన చిన్న ఇండ్ల కంటే, అధిక ధరకు విక్రయించగల పెద్ద ఇండ్లను నిర్మించడానికే బిల్డర్లు ప్రాధాన్యం ఇస్తున్నారు.

**పెద్ద ఇండ్ల వైపే కొనుగోలుదారుల చూపు**

ఇండ్ల కొనుగోలుదారుల అభిరుచుల్లోనూ మార్పులు కనిపిస్తున్నాయి. అనరాక్ 2026 తొలి అర్ధభాగం వినియోగదారుల సెంటిమెంట్ సర్వేలో 14 నగరాలకు చెందిన 8,320 మంది పాల్గొన్నారు. వారిలో 48 శాతం మంది 3 బీహెచ్‌కే ఇండ్లను కోరుకోగా, 38 శాతం మంది 2 బీహెచ్‌కే ఇండ్లకు ప్రాధాన్యం ఇచ్చారు. 4 బీహెచ్‌కే అంతకంటే పెద్ద ఇండ్లను కోరుకునే వారి వాటా 2024 తొలి అర్ధభాగంలోని సుమారు 3 శాతం నుంచి దాదాపు 5 శాతానికి పెరిగింది. అదే సమయంలో కొనుగోలుదారులు ఇండ్ల కోసం కేటాయించే బడ్జెట్ కూడా పెరిగింది. రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల మధ్య ధరల గృహాలు అత్యంత ప్రాధాన్యం పొందిన విభాగంగా నిలిచాయి. పెద్ద ఇండ్లకు డిమాండ్ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు చెప్తున్నారు. పిల్లల చదువుకోసం ప్రత్యేక గది, తల్లిదండ్రులకు వేరు స్థలం, ఇంటి నుంచే పనిచేసే వారికి కార్యాలయ గది, కుటుంబ సభ్యులకు ఎక్కువ వ్యక్తిగత స్థలం వంటి అవసరాలు ఇందుకు కారణమవుతున్నాయి.

**వర్క్ ఫ్రం హోమ్‌తో అదనపు గదికి ప్రాధాన్యం**

గాంధీనగర్‌కు చెందిన ఓ ఉపాధ్యాయుడు కుటుంబం పెరుగుతున్న నేపథ్యంలో 3 బీహెచ్‌కే ఇల్లు కొనుగోలు చేశారు. పిల్లల చదువుకు అదనపు స్థలం, అతిథుల కోసం ప్రత్యేక గది, కుటుంబానికి మరింత వ్యక్తిగత గోప్యత అవసరమని ఆయన తెలిపారు. పూణేకు చెందిన ఓ ఐటీ ఉద్యోగి కూడా 3 బీహెచ్‌కే ఇంటిని ఎంచుకున్నారు. ఇంటి నుంచి పనిచేసే సమయంలో కుటుంబ సభ్యులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక కార్యాలయ గది ఉండాలనే ఉద్దేశంతో పెద్ద ఇంటిని కొనుగోలు చేసినట్టు చెప్పారు. జైపూర్‌నకు చెందిన రిటైర్డ్ సుబేదార్ మేజర్, మాజీ సైనిక అధికారి నరేంద్ర శర్మ 3 బీహెచ్‌కే ఇల్లు కొనుగోలు చేశారు. వేర్వేరు అవసరాలతో ఇండ్లు కొనుగోలు చేసినప్పటికీ.. ఈ ముగ్గురూ 1 బీహెచ్‌కే కంటే పెద్ద ఇండ్లను ఎంచుకున్నారు.

**పెద్ద ఇల్లు అంటే భవిష్యత్తుకు భద్రత**

ల్యాండ్‌మార్క్ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మెన్ సందీప్ చిల్లర్ ఇండ్ల నిర్మాణాలపై స్పందిస్తూ వినియోగదారులు ప్రస్తుతం 2+1, 3 బీహెచ్‌కే, అంతకంటే పెద్ద ఇండ్లను ఎక్కు వగా పరిశీలిస్తున్నారని చెప్పారు. కుటుం బ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకు నే వెసులుబాటు, పని, పిల్లలు, తల్లిదం డ్రులు, ఆరోగ్యం వంటి అవసరాలకు అదనపు స్థలం అవసరమవుతోందని ఆయన తెలిపారు. టార్క్ లిమిటెడ్ ఎండీ, సీఈవో అమర్ సరిన్ కూడా ఇండ్ల పరిమాణం పెరగడానికి అనేక అంశాలు కారణమని వివరించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, సౌలభ్యం, ఇంటి నుంచే పనిచేసే వారికి ప్రత్యేక స్థలం, దీర్ఘకాలిక ప్రణా ళిక, ఆస్తిని సంపదగా పరిగణించే దృక్పథం వంటివి పెద్ద ఇండ్లకు డిమాండ్‌ను పెంచు తున్నాయని వివరించారు. అయితే పెద్ద ఇండ్లకు డిమాండ్ ఉందని చెప్పడం వల్ల చిన్న ఇండ్ల అవసరం తగ్గిపోయిందని అర్థం కాదని అన్నారు.

బడ్జెట్ కోసం 1 బీహెచ్‌కే ఎంచుకున్న మహిళ

ఘజియాబాద్‌లోని ఇందిరాపురానికి చెందిన డేటా అనలిస్ట్ సురభి మల్హోత్రా మొదట 2 బీహెచ్‌కే ఇల్లు కొనుగోలు చేయాలని ఆలోచించారు. చివరకు 1 బీహెచ్‌కే ఇంటినే ఎంచుకున్నారు. తక్కువ ప్రారంభ పెట్టుబడి, నిర్వహణ ఖర్చులు, ఈఎంఐని అందుబాటులో ఉంచుకోవడం తన నిర్ణయానికి ప్రధాన కారణాలని ఆమె తెలిపారు. సరైన ప్రాంతంలో కొనుగోలు చేస్తే అద్దె, పునర్విక్రయ అవకాశాలు కూడా బాగుంటాయని ఆమె భావించారు. సురభి నిర్ణయం 1 బీహెచ్‌కే ఇండ్లకు ఇంకా మార్కెట్ ఉందని చూపిస్తోంది. పెద్ద ఇండ్లను కొనుగోలు చేయగల సామర్థ్యం లేని, తక్కువ ప్రారంభ పెట్టుబడితో సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి 1 బీహెచ్‌కే ఇండ్లు ఇప్పటికీ అవసరమేనని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.

**డిమాండ్ ఉంది.. సరఫరా ఎక్కడ?**

భారత గృహ నిర్మాణ మార్కెట్‌లో 1 బీహెచ్‌కే ఇండ్ల పరిస్థితి ఒక విరుద్ధ వాస్తవాన్ని ప్రతిబింబిస్తోంది. ఒకవైపు కొనుగోలుదారుల్లో కొంత వర్గం పెద్ద ఇండ్లకు ప్రాధాన్యం ఇస్తోంది. మరోవైపు తక్కువ బడ్జెట్‌తో ఇల్లు కొనాలనుకునే వారికి 1 బీహెచ్‌కే ఇండ్లు అవసరంగానే ఉన్నాయి. 1 బీహెచ్‌కే ఇండ్లకు డిమాండ్ లేకపోవడం సమస్య కాదు. వాటిని కోరుకునే వారికి తగినంత సరఫరా లేకపో వడమే ప్రధాన సమస్య. కొందరికి వారి బడ్జెట్ లో సరిపోయే చిన్న ఇల్లే సరైన పరిష్కారం. కానీ మార్కెట్ మాత్రం పెద్ద ఇండ్ల వైపు కదులు తున్నప్పుడు.. ఆ కొనుగోలుదారులకు అందు బాటులో ఉన్న ఎంపికలు తగ్గిపోతున్నాయి. ఇదే భారత గృహ నిర్మాణ రంగంలో 1 బీహెచ్‌కే ఇండ్లకు ఎదురవుతున్న అసలు సవాలుగా మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.

**బ్యాంకర్ల చిన్నచూపు**

సింగిల్ బెడ్‌రూం ఇండ్లకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు కూడా పెద్దగా ఆసక్తి చూపట్లేదు. తక్కువ ఆదాయవర్గాలకు రుణాలు ఇచ్చేకంటే పెద్ద మొత్తంలో రుణాలు ఇస్తే, వసూళ్లకు గ్యారెంటీ ఉంటుందని భావిస్తున్నారు. జాతీయ బ్యాంకులైతే సవాలక్ష కొర్రీలు పెట్టి, 1 బీహెచ్‌కే దరఖాస్తుల్ని తిరస్కరిస్తున్నాయి. దీనితో ప్రయివేటు బ్యాంకులు, ప్రయివేటు ఫైనాన్షియర్లు 1 బీహెచ్‌కే ఇండ్లకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. వీరి వద్ద వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో వినియోగదారులు అడుగు వెనక్కి వేస్తున్నారు. జాతీయ బ్యాంకులు సహకరిస్తే అఫర్డబుల్ హౌసెస్‌కు భారీ సంఖ్యలో డిమాండ్ పెరగడం ఖాయం.కుటుంబ ప్లాన్లు ఎంచుకోండి

**తొలిసారి ఇల్లు కొనేవారి ముందున్న ప్రశ్న**

ఎంఆర్‌జీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రజ్జత్ గోయల్ ఈ అంశంపై స్పందిస్తూ .. తొలిసారి ఇల్లు కొనుగోలు చేసేవారు కేవలం చిన్న ఇల్లు దొరికిందా లేదా అనే దానికే పరిమితం కావడం లేదు. రాబోయే సంవత్సరాల్లో తమ కుటుంబ అవసరాలకు ఆ ఇల్లు సరిపోతుందా అని కూడా ఆలోచిస్తున్నారు. పిల్లలు పుట్టడం, తల్లిదండ్రులు తమతో నివసించడం, ఇంటి నుంచే పనిచేయడం వంటి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొందరు కొనుగోలుదారులు పెద్ద ఇండ్ల కోసం అదనపు మొత్తాన్ని ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నారు.

**పెరుగుతున్న ఒత్తిడి**

1 బీహెచ్‌కే ఇండ్ల సమస్యను నిర్మాణ సంస్థల వ్యాపార నిర్ణయంగా మాత్రమే చూడలేం. దేశంలో అందుబాటు గృహాల రంగం ఎదుర్కొంటున్న విస్తృత సమస్యలతోనూ ఇది ముడిపడి ఉంది. దీనిపై అనరాక్ గ్రూప్ వైస్ చైర్మెన్ సంతోశ్ కుమార్ స్పందిస్తూ .. ''రూ.40 లక్షల లోపు ధర ఉన్న అందుబాటు గృహాల విభాగంలో డిమాండ్, సరఫరా రెండూ తగ్గుముఖం పట్టాయి. పెరుగుతున్న భూమి, నిర్మాణ, నియంత్రణ వ్యయాలు డెవలపర్లను అధిక ధరల గృహ ప్రాజెక్టుల వైపు మళ్లిస్తున్నాయి. అందుబాటు గృహ ప్రాజెక్టుల్లో లాభాల మార్జిన్ సాధారణంగా 10-12 శాతం ఉండగా,ప్రీమియం గృహాల్లో అది 25-30 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది'' అని వివరించారు. అధిక ఆదాయ వర్గాలకు చెందిన కొనుగోలుదారుల నుంచి ప్రీమియం ఇండ్లకు డిమాండ్ పెరగడం, నిర్మాణ సంస్థలు అధిక లాభాలను ఆశించడం వంటి కారణాలతో తక్కువ ధరల ఇండ్లు నిర్లక్ష్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితుల్లో మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే 1 బీహెచ్‌కే ఇండ్లు మరింత అరుదుగా మారుతున్నాయి.



# సౌదీ రాజధానిపై హౌతీల అటాక్..

- **భారత్‌కు 100 శాతం టారిఫ్ ముప్పు..!**

**వాషింగ్టన్ :**

రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై అత్యధికంగా 100 శాతం వరకు సుంకాలు విధించే నూతన ఆంక్షల బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా సంతకం చేశారు. ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో ట్రంప్ యంత్రాంగానికి విస్తృతమైన అధికారాలు లభించాయి. దీంతో భారత్, చైనా దేశాలు తీవ్రమైన అమెరికా సుంకాల ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ నూతన చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా ముడిచమురు లేదా గ్యాస్ దిగుమతి చేసుకునే టాప్5 దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై 30 రోజుల్లోపు 100 శాతం వరకు టారిఫ్‌లు విధించడానికి వీలుంటుంది. అదే విధంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే దేశాలు లేదా రష్యా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి సహకరిస్తున్న టాప్5 దేశాలను కూడా ఈ నిబంధన వర్తింపజేయనున్నారు. భారత్, చైనా దేశాలు రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న ప్రధాన దేశాల జాబితాలో ఉన్నప్పటికీ ఈ బిల్లులో నిర్దిష్ట దేశాల పేర్లను స్పష్టంగా పేర్కొనలేదు. అలాగే టాప్5 జాబితాను ఏ ప్రాతిపదికన లెక్కిస్తారనే దానిపై కూడా స్పష్టత లేదు. దీని వల్ల ఏ దేశాలపై సుంకాలు విధించాలనే అంశంపై ట్రంప్ యంత్రాంగానికి పూర్తి విచక్షణాధికారం లభించింది.నవంబర్‌లో మధ్యకాలిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వినియోగదారులపై భారం పడకుండా, ఇంధన ధరలు పెరగకుండా ట్రంప్ ఈ నిర్ణయం అమలులో కొంత సమయం తీసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గత 40 ఏళ్లలో కార్యనిర్వాహక శాఖకు కాంగ్రెస్ కొత్త టారిఫ్ అధికారులను కట్టబెట్టడం ఇదే మొదటిసారని వైట్‌హౌస్ లెజిస్లేటివ్ డైరెక్టర్ జేమ్స్ బ్రైడ్ తెలిపారు. కాగా ఏ దేశాలను లక్ష్యంగా చేసుకుంటారనే దానిపై స్పష్టత లేకపోవడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, బ్రెజిల్, జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు నేషనల్ ఫారిన్ ట్రేడ్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు జెనెట్ చు తెలిపారు. కొత్త టారిఫ్‌లు తమ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని భారత్ ఇప్పటికే హెచ్చరించగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అధ్యక్షుడు తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని కొందరు న్యాయ నిపుణులు

# మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల వర్షం



**రష్యా :**

రష్యాఉక్రెయిన్ మధ్య దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి ఉక్రెయిన్ దళాలు రష్యాపై ఏకంగా వెయ్యికిపైగా డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. మాస్కోలోని పలు ప్రదేశాలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్లు ఉక్రెయిన్ సైన్యం వెల్లడించింది. మాస్కో ఆయిల్ రిఫైనరీకి సమీపంలోనూ ఈ దాడులు జరగడంతో అక్కడ పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. భారీగా పొగ వ్యాపించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశ రాజధానిపై ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారని మాస్కో మేయర్ అభివర్ణించారు. మరో 450 ఉక్రెయిన్ డ్రోన్లను తమ దళాలు కూల్చివేశాయన్నారు.పలు డ్రోన్లు మాస్కోలోని కీలక ఆయిల్ రిఫైనరీలు సహా నాలుగు భవనాలను తాకినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు క్రిమియాపైనా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తోంది. సైనిక సరఫరాలను, విద్యుత్తు వ్యవస్థల్ని స్తంభింపజేసేలా తాజా దాడులు జరిపింది. వీటి కారణంగా మాస్కోలోని ప్రధాన విమానాశ్రయాలు తాత్కాలికంగా మూతపడ్డాయి. దీంతో పలు విమానాలు రద్దుకాగా.. మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. రష్యాలో త్వరలో పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉక్రెయిన్ మాస్కోపై దాడులు తీవ్రం చేయడం గమనార్హం.

పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. తమ పౌరులకు యూఎస్ అలర్ట్

ఈ దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. 'గత రాత్రి మాస్కోలోని అనేక ప్రాంతాలను మా దళాలు లక్ష్యం చేసుకున్నాయి. రష్యాకు చెందిన ఓ కీలక చమురు కర్మాగారం ధ్వంసమైంది. ఇందుకుగానూ మా భద్రతా దళాలు, గూఢచార విభాగం, ప్రత్యేక దళాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇకనైనా మాస్కో యుద్ధాన్ని ముగించి.. శాంతిని ఎంచుకోవాలని కోరుకుంటున్నా' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# ఇరాన్‌పై విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయాలి




**వాషింగ్టన్ :**

అమెరికా నుంచి తమకు ఎటువంటి సందేశం లేదా ప్రతిపాదనలు రాలేదని ఇరాన్ విదేశాంగశాఖ స్పష్టతనిచ్చింది. పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రి మోహసీన్ నఖ్వీ ఇరాన్ రాజధాని టెహ్రాన్ చేరుకొన్న వేళ ఈ వివరణ రావడం గమనార్హం. నఖ్వీ కేవలం ద్వైపాక్షిక సంబంధాలపై చర్చల నిమిత్తమే వచ్చినట్లు వెల్లడించింది.మరోవైపు ఇరాన్ నుంచి అమెరికాకు మొత్తం ఏడు షరతులు వెళ్లాయి. ఇందుకోసం ఖతార్ మధ్యవర్తులను వాడుకుంది. డిమాండ్లను తిరస్కరిస్తే తాము నిర్ణయాత్మక యుద్ధానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు దీనిలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సుప్రీం నేషనల్ కౌన్సిల్ చీఫ్ మోహసీన్ రెజాయి స్పందిస్తూ ఖతార్ ఇప్పటికే అమెరికాకు వీటిని చేరవేసిందని.. అధ్యక్షుడు ట్రంప్ స్పందన కోసం ఇరాన్ ఎదురు చూస్తున్నామని తెలిపారు. యుద్ధాన్ని ముగించడం, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం, నౌకాదళ దిగ్బంధనాన్ని తొలగించడం వంటివి ఈ డిమాండ్‌ల్లో ఉన్నాయి.

**రియాద్‌పై హూతీల దాడి?**

మరోవైపు క్యాంప్ డేవిడ్‌లో తన వారాంతపు విడిదిని కుదించుకొని ట్రంప్ శ్వేతసౌధానికి హడావుడిగా తిరిగి వచ్చారు. శాంతి చర్చల పునః ప్రారంభానికి ఇరాన్ ఏడు నిబంధనలు విధించిన తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఇక యెమెన్‌లో హూతీ రెబల్స్ కూడా సౌదీ రాజధాని రియాద్‌పై దాడి చేయడంతో అమెరికా కూడా పరిమిత స్థాయి సైనిక చర్యకు సిద్ధమవుతున్నట్లు వార్తొలొస్తున్నాయి

# తీవ్రమవుతున్న ఎల్‌నినో ప్రభావం



**న్యూఢిల్లీ :**

దేశంలో ఆహార ధరల పెరుగుదలకు కేవలం వర్షాభావమే కారణం కాదు. కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు దీనికి ప్రధాన కారణం. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆహార ద్రవ్యోల్బణం పెరిగింది. తాజాగా దానికి ఎల్‌నినో రూపంలో రుతుపవన లోటు కూడా తోడయ్యింది. ఈ పరిస్థితుల నుంచి ఎలా గట్టెక్కాలనే ముందస్తు వ్యూహంలో కేంద్రంలోని మోడీ సర్కార్ చతికిలపడింది. గతేడాది సెప్టెంబర్‌లో కిలో ఉల్లిపాయ సగటు ధర రూ.27 ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో అది రూ.54కు చేరింది. చక్కెర ధర రూ.47 నుంచి రూ.59కు పెరిగింది. ఫిబ్రవరిలో 3.47 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం మేలో 4.78 శాతానికి చేరింది. ఆగస్టులో ఇది 5.95 శాతానికి పెరిగింది. అంటే వర్షాకాలం ప్రారంభానికి ముందే ధరల పెరుగుదల గణనీయంగా నమోదైంది. వర్షాభావం ప్రారంభమైన తర్వాత కూడా ఆహార ధరల పెరుగుదల కొనసాగింది.సగం దేశం పొడిబారిన పరిస్థితుల్లోనే.. సెప్టెంబర్ 16తో ముగిసిన వారంలో దేశంలోని సుమారు 52 శాతం భూభాగం అసాధారణ పొడిబారిన పరిస్థితులు, కరువు ప్రభావంలో ఉన్నట్టు గణాంకాలు సూచిస్తున్నాయి.

ఇందులో ఐదో వంతు ప్రాంతం తీవ్రమైన కరువు, అంతకంటే అధిక స్థాయి కరువు పరిస్థితుల్లో ఉంది. వర్షపాతం, నీటి ప్రవాహం, నేలలో తేమ వంటి అంశాల ఆధారంగా ఈ అంచనా రూపొందించారు. ధరల పెరుగుదలపై కేంద్రం ఏం చేస్తోంది?ఆహార ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం చక్కెర దిగుమతులపై సుంకాన్ని తగ్గించింది. అ యినా ధర నియంత్రణ జరగలేదు. కొన్ని రాష్ట్రాల్లో సబ్సిడీ ఉల్లిపాయలను నామమాత్రంగా విక్రయిస్తున్నారు. కానీ ఆ చర్యలు మార్కెట్ ధరలను తగ్గించలేకపోయాయి. రైతులకు లభించే ధరలు, వినియోగదారులు చెల్లించే ధరల మధ్య వ్యత్యాసం భారీగా పెరిగింది. ధరల నియంత్రణలో తాత్కాలిక చర్యలతో పాటు వ్యవసాయ ఉత్పత్తి, నిల్వ సదుపాయాలు, సరఫరా వ్యవస్థ, మార్కెట్ పర్యవేక్షణపై దీర్ఘకాలిక చర్యలు అవసరం. కానీ మోడీ సర్కార్ వాటి కల్పనలో వైఫల్యాలను ఎదుర్కొంటూనే ఉంది. అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలు సామాన్య ప్రజలకు తగిన ఉపశమనం అందించడం లేవు. ఆహార ధరలు పెరుగుతున్న సమయంలో తక్కువ ఆదాయ కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**రుతుపవన కాలం ముగింపుపై అంచనాలు**

భారత రుతుపవన కాలం సెప్టెంబర్ 30తో ముగియనుంది. ఈ సీజన్‌లో వర్షపాతం లోటు 13 నుంచి 16 శాతం మధ్య ముగిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో సెప్టెంబర్ చివర్లో తుపాను ఏర్పడే అవకాశం ఉందనీ, దాని ప్రభావంతో తూర్పు, ఈశాన్య భారతదేశంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా మొత్తం వర్షపాతంపై పెద్దగా మార్పు ఉండకపోవచ్చని అంచనాలు పేర్కొంటున్నాయి. అయితే సాధారణ స్థాయి కంటే 10 నుంచి 20 శాతం తక్కువ వర్షపాతంతో సీజన్ ముగిసే అవకాశముందని మెజారిటీ నిపుణులు అంచనా వేశారు.

**ధరలపై ముందున్న సవాళ్లు**

వర్షపాతం లోటు ఆహార ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంటున్నారు. వర్షపాతం లోటులో ప్రతి ఒక శాతం పెరుగుదలకు ఆహార ద్రవ్యోల్బణం సుమారు 25 బేసిస్ పాయింట్లు పెరగవచ్చనే అంచనా ఉంది. అయితే ప్రస్తుత సీజన్‌లో నమోదైన వర్షపాతం లోటు ఇప్పటికే మార్కెట్ ధరల్లో గణనీయంగా ప్రతిబింబించింది. రుతుపవనాల ముగింపు, పంటల దిగుబడి, దిగుమతుల ధరలు, ప్రభుత్వ చర్యలు రాబోయే నెలల్లో ఆహార ధరల దిశను నిర్ణయించనున్నాయని నిపుణులు చెప్తున్నారు.

**సామాన్యుడిపై పెరుగుతున్న భారం**

గతేడాది రుతుపవన కాలంలో సాధారణ స్థాయి కంటే 108 శాతం వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఒకే ఏడాది వ్యవధిలో వర్షపాతం పరిస్థితుల్లో వచ్చిన మార్పులు రైతులు, వినియోగదారులు, ప్రభుత్వానికి సవాలుగా మారాయి. ఇప్పటికే పెరిగిన ఉల్లిపాయ, చక్కెర, వంటనూనె ధరలకు వర్షాభావం మరింత తోడైతే సామాన్య కుటుంబాల నెలవారీ ఖర్చులు పెరిగే ప్రమాదం ఉంది. ఆహార ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షపాతం లోటు ఒక్కటే సమస్య కాదు.. ముందుగానే పెరిగిన ధరలు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, దేశీయ సరఫరా వ్యవస్థలోని లోపాలు కలిసి సామాన్యుడి వంటింటిపై భారాన్ని పెంచుతున్నాయి.

**కేంద్రంవైపు రాష్ట్రాల చూపు**

ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేశంలోని అనేక రాష్ట్రాలు కేంద్ర ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మోడీ సర్కార్ ఎలాంటి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించలేదు. తెలంగాణ ప్రభుత్వం ఎల్‌నినో ఎఫెక్ట్ తో నష్టపోతున్న ఆదాయాన్ని కేంద్రం సర్దుబాటు చేయాలని కోరింది. రూ.20వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని స్వయంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. కానీ అటునుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదని రాష్ట్ర అధికారులు చెప్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉంది. ఆ రాష్ట్రాలు కేంద్రాన్ని అడగాలో వద్దో అనే మీమాంసలో సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. సహాయం కోరితే ప్రధాని మోడీ దృష్టిలో తాము తక్కువవుతామేమో అనే డౌట్ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో ఉన్నదని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా అనేక రాష్ట్రాల్లో నిర్దేశిత ప్రమాణాలకంటే జీఎస్‌డీపీ దారుణంగా పడిపోతున్నదని విశ్లేషిస్తున్నారు.తెలంగాణ వార్తలు

**రికార్డు స్థాయిలో ఎల్‌నినో**

భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ మహాసముద్రంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత సెప్టెంబర్ 16న 1991-2020 సగటు కంటే 2.9 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదైంది. 1982లో ఉపగ్రహ కొలతలు ప్రారంభమైన తర్వాత ఆ తేదీన నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదే. గతంలో పూర్తయిన ఎల్‌నినో ఘటనల్లో 2015-16లో 3.01 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రత నమోదైంది. ప్రస్తుత ఎల్‌నినో ఇంకా గరిష్ఠ స్థాయికి చేరలేదని అంచనాలు సూచిస్తున్నాయి. సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడంతో భారత రుతుపవనాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

**దేశవ్యాప్తంగా లోటు వర్షపాతం**

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు దేశంలో 686.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణంగా ఈ కాలంలో 806.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. 15 శాతం లోటు ఏర్పడింది. దేశంలోని 36 వాతావరణ ఉపవిభాగాల్లో 19 ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటు నమోదైంది.

రాయలసీమలో 51 శాతం, పంజాబ్‌లో 39 శాతం, మరాఠ్వాడాలో 38 శాతం, బీహార్‌లో 36 శాతం వర్షపాతం లోటు నమోదైంది. ఈ ప్రాంతాలు వరి, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు కీలకమైనవి.



# స్వయంగా యుద్ధవిమానాన్ని నడిపిన ఐఏఎఫ్ చీఫ్ అమర్ ప్రీత్

**న్యూఢిల్లీ :**

భారత్ కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ప్రయాణించారు. ఆయనతో పాటు భారత వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కూడా తేజస్‌లో ప్రయాణించారు. ఆదివారం ఉదయం భారత్‌జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు వీర్ గార్డియన్2026లో భాగంగా జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి వీటిని నిర్వహించారు. తొలుత వాయుసేన స్థావరానికి వచ్చిన వీరు తమకు కేటాయించిన తేజస్ విమానాల వద్దకు చేరుకొన్నారు. ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు వీర్ గార్డియన్2026లో భాగంగా జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి వీటిని నిర్వహించారు. తొలుత వాయుసేన స్థావరానికి వచ్చిన వీరు తమకు కేటాయించిన తేజస్ విమానాల వద్దకు భారత పైలట్‌తో కలిసి జపాన్ వాయుసేన అధిపతి విమానం నడపగా.. ఐఏఎఫ్ చీఫ్ స్వయంగా మరో తేజస్ విమానాన్ని నడిపారు. ఈ విన్యాసాల్లో భారత్‌జపాన్ యుద్ధ వ్యూహాలను కూడా పంచుకొన్నాయి.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## 17 మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు నియామక పరీక్ష



జనగామ, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి) :

జనగామ జిల్లాలో 17 నూతన మీసేవా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో రాత పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియకు మొత్తం (663) దరఖాస్తులు రాగా, పరిశీలన అనంతరం (638) మంది అభ్యర్థులు పరీక్షకు అర్హులుగా ఎంపికయ్యారు. పరీక్షకు అర్హత పొందిన (638) మందిలో (584) మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, (54) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల బరిలో కొడపాక భాస్కర్



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి) :

ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా నేడు కొడపాక భాస్కర్ తన నామినేషన్‌ను అత్యంత వైభవంగా దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదే లింగమూర్తి, పరకాల అవుట్‌డోర్ యూనియన్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొజ్జం రాజులతో పాటు ఎలక్షన్ అధికారులు, సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొడపాక భాస్కర్ మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, ఫోటోగ్రాఫర్ల ఐక్యత, వృత్తి పరమైన అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సభ్యులందరి శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొడపాక భాస్కర్ నామినేషన్‌కు మద్దతు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాలతో సత్కరించి, విజయం సాధించాలని అభినందనలు తెలియజేశారు.

## ఉచిత పోలీస్ ఉద్యోగ కోచింగ్ కోసం స్క్రీనింగ్ టెస్ట్



వరంగల్ క్రైం, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి) :

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అందించనున్న ఉచిత కోచింగ్ కోసం ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 5 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ స్క్రీనింగ్ టెస్ట్‌కు 54.07 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను డీసీపీలు పరిశీలించి, పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కొడవటంచ స్వామి దేవాలయంలో శరవేగంగా అభివృద్ధి పనులు



భూపాలపల్లి,సెప్టెంబర్ 20 (వుదయం విలేకరి):

భూపాలపల్లి నియోజకవర్గంలోని కొడవటంచ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న కోనేరు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కోనేరు నిర్మాణ ప్రణాళికను పరిశీలిస్తూ, పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కోనేరు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.కొడవటంచ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన సూచించారు.



## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.

ములుగు, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి) :



ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సోమవారం రోజున ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 20.



ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రెవెన్యూ, మండల స్థాయిల్లోనూ ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## 55 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హనుమకొండ, సెప్టెంబర్ 20 (వుదయం జిల్లా ప్రతినిధి) :



హనుమకొండ జిల్లాలోని ఐ.సి.డి.ఎస్. (ICDS) ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 55 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రకటన విడుదల చేసింది.

ముఖ్య వివరాలు:

మొత్తం ఖాళీలు: 55 (భీమదేవరపల్లి 23, హనుమకొండ 19, పరకాల 13)

విద్యార్హత: ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

వయస్సు: 01.07.2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.

స్థానికత: అభ్యర్థి సంబంధిత గ్రామం/వార్డు/డివిజన్ నివాసి అయి ఉండాలి.

దరఖాస్తు తేదీలు: దరఖాస్తు ప్రక్రియ 22.09.2026న ప్రారంభమై, 06.10.2026 సాయంత్రం 5:00 గంటలకు ముగుస్తుంది.

ఎంపిక విధానం (మొత్తం 100 మార్కులు):

ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా 70 మార్కులు, ప్రత్యేక కేటగిరీలకు (వితంతువులు: 5, అనాథలు: 10, దివ్యాంగులు: 5) కేటాయించిన మార్కులు, మరియు జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూకు 10 మార్కులు ఉంటాయి. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కేవలం ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని, తపాలా లేదా నేరుగా ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం http://wdcw.tg.nic.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

## ది హిందూ సేవియర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ముదావత్ అనిల్ నాయక్

నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 20



నల్గొండ పట్టణ కేంద్రంలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ది హిందూ సేవియర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ముదావత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు సింగం రామ్మోహన్, లక్ష్మి, చిరా పంకజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందాది సైదిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కార్పొరేటర్లు మార్గోని గణేష్, పెరిక యాదయ్య, దొడ్డి రమేష్, దీప్లా నాయక్, మాజీ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అలీ శంకర్, చందు వంశీ, మెందు చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నల్గొండ టౌన్ ప్రెసిడెంట్ అంబటి ప్రణీత్ పాల్గొన్నారు.కమిటీ సభ్యులు అలుక సాయి వివేక్ రెడ్డి, సీహెచ్ అర్జున్, వంగాల వంశీ, జీ. శివ, టీ. చరణ్, చెర్రీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అగ్నిమాపక భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి: సెప్టెంబర్ 20 (వుదయం విలేకరి):



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 27 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.37,64,600 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా, ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారు.అనంతరం రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న భూపాలపల్లి అగ్నిమాపక శాఖ భవనానికి భూపాలపల్లి మున్సిపాలిటీ (11 వ వార్డు) వేశాలపల్లి పరిధిలోని భాస్కర్‌గడ్డలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే వెళ్ళే విధంగా జిల్లా కేంద్రంలో మరియు మండలాల్లో ప్రమాదం జరిగిన వెంటనే వెళ్ళే విధంగా ఉండేందుకు పర్మినెంట్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టటామ్ జరుగుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైసిటీ పరిధిలో వినాయక నిమజ్జనం ట్రాఫిక్ ఆంక్షలు

– పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి) :



వరంగల్, హన్మకొండ, కాజీపేట (ట్రైసిటీ) పరిధిలో వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆంక్షలు ఈ నెల 23వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి 25వ తేదీ సాయంత్రం 5:00 (17:00) గంటల వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.

ప్రధాన ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా వెళ్లాలి.

1. భారీ వాహనాల మళ్లింపు,

హైదరాబాద్ / ఖమ్మం వైపు.. ములుగు, భూపాలపల్లి, కరీంనగర్ నుండి హైదరాబాద్ లేదా ఖమ్మం వెళ్లే భారీ వాహనాలు నగరంలోకి రాకుండా ఆరెపల్లి, చింతగట్టు ORR (ఔటర్ రింగ్ రోడ్), కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నేలు క్రాస్ రోడ్డు మీదుగా ప్రయాణించాలి. నర్సంపేట వైపు.. హైదరాబాద్ నుంచి నర్సంపేట వెళ్లే వాహనాలు ఆరెపల్లిఆత్మకూరుమల్లంపల్లి మీదుగా, అలాగే భూపాలపల్లి వైపు వాహనాలు కొత్తపేటరెడ్డిపాలెంగొర్రెకుంట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

నగరంలోకి ప్రవేశం నిషేధం: నగరంలోకి వచ్చే ఎలాంటి భారీ వాహనాలకు అనుమతి ఉండదు; వాటిని నగర సరిహద్దు వెలుపలే నిలిపివేయాలి.

2. ఆర్టీసీ బస్సులు సాధారణ వాహనాలు..

ములుగు/కరీంనగర్ మార్గం, బస్సులు కేయుసి (KUC), అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా హన్మకొండ బస్టాండ్‌కు చేరుకోవాలి/బయలుదేరాలి. ఖమ్మం/తొర్రూరు మార్గం, హన్మకొండ బస్టాండ్ నుండి వెళ్లే బస్సులు బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్లాలి. కాజీపేట వరంగల్ చిన్న వాహనాలు (కార్లు మొదలైనవి) ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, K.U.C జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, MGM, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు మీదుగా ఇరువైపులా రాకపోకలు సాగించాలి.

3. నిమజ్జన వాహనాలకు నిబంధనలు

సిద్ధేశ్వర గుండంలో నిమజ్జనం పూర్తయిన వాహనాలు శాయంపేట రోడ్డు ద్వారా వెళ్లాలి. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి పరిసరాల విగ్రహాలను బంధం చెరువులో నిమజ్జనం చేయాలి. నిమజ్జన శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి వాహనాలను నిలపరాదని, ప్రజలు, భక్తులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## మానవ హక్కుల అవగాహన సదస్సు

జయశంకర్ భూపాలపల్లి: సెప్టెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి):




జాతీయ మానవ హక్కుల మండలి ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం ఆదివారం హన్మకొండలో నిర్వహించి విజయవంతంగా ముగిసిందని భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకే మధు, వెన్నంపల్లి మహేష్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అనే కొత్త సంస్థాగత వేదికను లాంఛనంగా ప్రారంభించారు అని తెలిపారు.

ఈ సందర్భంగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐలినేని శ్రీనివాస్ గ్రూప్ సభ్యులకు ప్రతి ఒక్కరికీ 5 లక్షల సాధారణ భీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.సంస్థ భవిష్యత్తు కార్యాచరణ, ప్రజాసేవ, మానవ హక్కుల పరిరక్షణ మరియు సంస్థాగత బలోపేతంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. పాత అనుభవజ్ఞులైన సభ్యులు, కొత్త సభ్యుల శక్తి మరియు సేవాభావాన్ని సమన్వయం చేయాలని నిర్ణయించారు.ప్రతి జిల్లాలో న్యాయవాదులు, వైద్యులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, యువత మరియు సామాజిక సేవా రంగంలో అనుభవం గల వారిని సంస్థలో భాగస్వామ్యం చేయాలని, ప్రజా సమస్యలకు చట్టబద్ధమైన మార్గాలలో న్యాయ సహాయం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం, ఉత్తర తెలంగాణ బాధ్యులు కోరిపెల్లి ప్రశాంత్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 22-ఏ భూములపై చర్చకు రండి.. దమ్ముంటే! బీఆర్ఎస్ కు పటేల్ రమేష్ రెడ్డి సవాల్

కేసీఆర్ ఫామ్ హౌస్, జగదీష్ రెడ్డి ఆస్తులపై విచారణకు డిమాండ్

సూర్యాపేట సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):



సూర్యాపేట: 22ఏ నిషేధిత భూముల అంశంపై శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్ నాయకులు కూడా చర్చకు రావాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తోందన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇబ్బందులు లేకుండా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ అంశంపై శాసనసభలో చర్చ జరిగితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన వ్యవహారాలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ నాయకులు చర్చకు దూరంగా ఉంటున్నారని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించాల్సిన బాధ్యత ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రస్తావించిన అంశాలపై విచారణ జరపాలని కోరారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిసర ప్రాంతాల్లోని భూములపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ భూములు ఉంటే వాటిని గుర్తించి అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కుటుంబానికి సంబంధించిన భూములు,

ఆస్తులపై కూడా సమగ్ర విచారణ జరపాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు, ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారి ఆస్తులు పదవుల్లోకి రాకముందు ఎంత ఉన్నాయి, పదవుల అనంతరం ఎంత పెరిగాయనే అంశంపై విచారణ జరపాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని, పేదలకు ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.సూర్యాపేటలో నిర్వహించిన జాతర మేళాకు సుమారు 40 వేల మంది హాజరయ్యారని, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలు విజయవంతమయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, సర్పంచ్ భూక్యా రాజు నాయక్, నాయకులు జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్‌నాయుడు, వల్దాస్ దేవేందర్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్ గౌడ్, ధర్మ నాయక్, బొప్పని శ్రీకాంత్, కరుణాకర్ రెడ్డి, కుంచం అంజయ్య, పాలకుర్తి వెంకట్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు

నల్గొండ జిల్లా సర్పంచ్ సంఘం కన్వీనర్ బెజ్జం సైదులు సాయి

నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి (సెప్టెంబర్ 20):



నల్గొండ పట్టణ కేంద్రంలో ఎస్ బి ఆర్ గార్డెన్ నందు జిల్లా సర్పంచుల సంఘం సమావేశం జిల్లా సర్పంచ్ కన్వీనర్ బెజం సైదులు సాయి ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఈ సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా మైనర్ గ్రామ పంచాయతీలకు 5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు 10 లక్షలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు జిల్లా సర్పంచుల చైతన్య సదస్సుకు సత్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థల మనుగడను అధికారుల పెత్తనానికి ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ను రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా 273 వ రాజ్యాంగ సవరణలు చట్టంలోని 243, 11 వ షెడ్యూల్ లో ఉన్న 20 అధికారముల ను విధులు, నిధులని యథాతథంగా బదలాయించాలన్నారు.గత రెండు సంవత్సరాల నుంచి ఇసరల్ ఫండ్ బకాయిలు దాదాపు 500 కోట్లు వెంటనే విడుదల చేసి 15వ ఆర్థిక సంఘం క్రింద కేంద్రం నుంచి తెలంగాణకు రావలసిన 1090 కోట్ల బకాయిలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసి తెలంగాణ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్లు 2,979 కోట్లు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సర్పంచుల సంఘం జిల్లా కన్వీనర్ బెజ్జం సైదులు సాయి మాట్లాడుతూ ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేసి ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధంగా పంచాయతీ విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలన్నారు.గ్రామ పంచాయితీ స్థానిక సెస్లను, స్టాంపు డ్యూటీలను సీనరేజ్, మైనింగ్ పన్నులను నేరుగా గ్రాను పంచాయితీ ఖాతాకు జను వేయాలని కోరారు. నూతనంగా ఏర్పర్ల గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయితీల పరిధిగా నిర్ణయించి తాండ గ్రామ పంచాయితీలకు జీపీ భవనాలను రోడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..విబిజీ రాంజ్ కేంద్ర ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ ను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్ లో జమచేయాలన్నారు. ఈ సదస్సులో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,రాష్ట్ర పంచాయతిరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, రాష్ట్ర కార్యదర్శి మంది పల్లి వెంకట్, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ బత్తుల వెంకట్రాములు గౌడ్, అశోక్ రావు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ |ఆదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## వినాయకుడి సన్నిధిలో..
## శ్రీకాంత్‌రెడ్డి పూజలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):**
జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన వినాయకుడి సన్నిధిలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్‌తో కలిసి వినాయకుడిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెరగాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. జిల్లా ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, ఆదిలాబాద్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో సంఘం నాయకురాలు మంచికట్ల ఆశమ్మ, జిల్లా అధ్యక్షుడు జక్కుల సత్యనారాయణ, కుర్ర రవి, ఆదెల్లు తాలూకా అధ్యక్షుడు ఊషన్న, మాజీ ఎంపీటీసీ నాగన్న, వార్డు కౌన్సిలర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.
- బాసరలో పుష్కరాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.



**నిర్మల్ జిల్లా 20 సెప్టెంబర్ 2026 (వుదయం ప్రతినిధి)**
గోదావరి పుష్కరాల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.
ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బాసర ఈవో కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగిన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పుష్కరాల కొరకు బాసరలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ రమేష్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో దొంగల హల్‌చల్ ..
## గ్యాస్ కట్టర్లతో రెండు ఏటీఎంలు చోరీ

**కరీంనగర్ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):**
కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్శేడ్, ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్‌లో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలలో ఒకే సమయం లో ఈ చోరీలు జరిగాయి. దుర్శేడ్ ఏటీఎం లోకి తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో కారులో వచ్చిన ఇద్దరు దుండగులు, వారిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. ఏటీఎంలోకి ప్రవేశించగానే వారు సీసీ కెమెరాలపై ఒక రకమైన ద్రవాన్ని చల్లి, ఆ తర్వాత గ్యాస్ కట్టర్‌తో మిషన్‌ను కట్ చేశారు. ఈ ఏటీఎం నుంచి సుమారు రూ.8 లక్షలు అపహరించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. తిమ్మాపూర్ ఏటీఎంలో ఎంత నగదు పోయిందనేది ఇంకా నిర్ధారణకు తెలియరాలేదు.దొంగతనానికి పాల్పడినప్పుడు నిందితులు టోపీలు, కళ్లద్దాలు, మాస్కులు, గ్లోవ్స్ ధరించి తమ గుర్తింపు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. దుర్శేడ్ ఏటీఎంలో చోరీ జరుగుతున్న సమయంలోనే ఎస్‌బీఐ ఢిల్లీ కార్యాలయానికి అలారం వెళ్లింది. దీంతో వారు స్థానిక అధికారులను అప్రమత్తం చేశారు. స్థానిక పోలీసులు అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకునే లోపే ఈ ఘటనలపై పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో పాటు సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. దొంగలు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాన్ని ఉపయోగించినట్లు గుర్తించారు. ఈ వాహనాన్ని ట్రేస్ చేయడానికి టోల్‌ప్లాజాల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.ఇటీవల కాలంలో కరీంనగర్ లో వరుసగా దొంగతనాలు పెరిగిపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.



## చిరు వ్యాపారులకు,
## పేదలకు అన్నదానం



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20 (వుదయం న్యూస్):**
గాంధీనగర్ వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో ఆదివారం వారసంతలో వివిధ గ్రామాల నుంచి కూరగాయలు ,సామగ్రి విక్రయించేందుకు వచ్చిన చిరు వ్యా పారులకు, పేదలకు మూడు వందల వెజిటేబుల్ బిర్యానీ బాక్సులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినాయక భక్తమండలి సభ్యులు మాట్లాడుతూ.
..ప్రతి సంవత్సరం వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా ఉన్నప్పటికీ ఈసారి ఆకలితో ఉన్న వారి వద్దకు వెళ్లి అన్నప్రసాదం అందించడం ద్వారా భక్తితో పాటు మానవత్వం చాటుకుంద న్నారు. ఆకలితో ఉన్నవారి వద్దకు వెళ్లి అన్నం అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భక్తమండలి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వినాయక భక్త మండలి సభ్యులు పల్లెర్ల సురేష్, దుర్గాప్రసాద్, పల్లెర్ల మనోహర్, బొల్లం రామకృష్ణ, పల్లెర్ల శివకుమార్, కజ్జం రమేష్ బాబు,
నల్మాస్ శ్రీనివాస్, గాదె శ్రీనివాస్, గోయికారి వాసు, బొడ్డుకూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ కాలనీలో
## భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ



- ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలిడీఎస్పీ ఎస్. మధుసూదన్
- గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, అధికారులు
- డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు.. సంప్రదాయ డప్పులతోనే నిమజ్జనం నిర్వహించాలి



**కామారెడ్డి, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):-**
కామారెడ్డి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్‌హెచ్ఓ రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్. మధుసూదన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులతో మాట్లాడి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ డప్పులు, సంప్రదాయ వాయిద్యాలతోనే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని డీఎస్పీ స్పష్టం చేశారు. దీనికి స్పందించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలను పాటిస్తూ భక్తి, బాధ్యత, భద్రతతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామని హామీ ఇచ్చారు. గణనాథుడి ఆశీస్సులు తీసుకోవడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాలనీవాసుల ఐకమత్యం, పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరూ భద్రతకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గతంలో జరిగిన చోరీ కేసును వారం రోజుల్లో ఛేదించిన పోలీసులుహనుమాన్ నగర్ కాలనీలో గతంలో జరిగిన చోరీ ఘటనలో నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై దేవునిపల్లి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నిందితులను గుర్తించి వారం రోజుల్లోనే చోరీ కేసును ఛేదించారు. చోరీకి గురైన నాలుగు తులాల బంగారం, పది తులాల వెండిని రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.తమ కాలనీలో జరిగిన చోరీ కేసును కేవలం వారం రోజుల్లోనే ఛేదించి, చోరీ సొత్తును రికవరీ చేసి తమకు న్యాయం చేసినందుకు హనుమాన్ నగర్ కాలనీవాసులు పోలీసు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీ ఎస్. మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్ఐ రంజిత్‌తో పాటు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్రకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ
కాలనీవాసులు డీఎస్పీ ఎస్. మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్ఐ రంజిత్‌లను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు శీను, శంకర్, లక్ష్మారెడ్డి, గోపాల్‌రావు, సతీష్‌రెడ్డి, నిట్టు నారాయణరావు, నాగరాజు, సుదర్శన్, గంగాధర్ నాయక్, గోపాల్‌రావు, చిన్న శంకరప్ప, రాజమౌళి, గంగాధర్, సీతారాములు, రామకృష్ణయ్య తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నవమి పర్వదినం ప్రత్యేక పల్లకి సేవ
## స్వామి వారికి పంచామృత అభిషేకం...

- ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ...



**జగిత్యాల సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**
భానువాసరే భాద్రపద మాసం శుక్ల పక్షం నవమి పర్వదినం సందర్భంగా శ్రీసూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు ఆదివారం సూర్య భగవానుని విశిష్టత మైన రోజు అని హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు గా చెప్పబడినది
ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మానుభవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానుకి ప్రత్యేక పూజల చేపట్టి అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు అనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేపట్టారు అనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈకార్యక్రమంలో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్ సహాయ కోశాధికారి గోపి వడ్లగట్ట శంకర్ భారతాల రాజసాగర్ వోడ్నాల లత వేముల రాజేష్ తాటిపల్లి ప్రవీణ్ హరీష్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
## ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక చొరవ

- తొమ్మిది RUBలపై ప్రత్యేక దృష్టి.. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజల భద్రత, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధికి పార్లమెంట్ సభ్యులు శ్రీ వంశీకృష్ణ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.నియోజకవర్గ పరిధిలోని మొత్తం తొమ్మిది RUBల (Road Under Bridges) నిర్మాణ పనులపై రైల్వే అధికారులతో ఎంపీ వంశీకృష్ణ గారు ప్రత్యేకంగా చర్చించారు.
ముఖ్యంగా LC30, LC35, LC37 ప్రాంతాల్లో నేచురల్ డ్రైనేజీ సౌకర్యం అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఇప్పటికే మంజూరైన RUBలు మరియు అప్రోచ్ రోడ్ల పనులను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ అంశంపై రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్పందిస్తూ, తక్షణ చర్యలు తీసుకుంటామని, వచ్చే ఏడాదిలోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ వంశీకృష్ణ గారు తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మౌలిక వసతుల పరంగా మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిరంతరం కృషి చేస్తామని ఎంపీ వంశీకృష్ణ గారు పేర్కొన్నారు.

## స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ



- వైశ్య సంఘం గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్....

**నిజామాబాద్, వుదయం, సెప్టెంబర్ 20:**
వైశ్య సంఘం వినాయక మండపాల్లో నిర్వహించే స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గంజ్ లో గల పట్టణ వైశ్య సంఘంలో "ప్రసాద్ పార్టీ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు నడపడంలో వైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. వైశ్యులంతా ఏకతాటిపై నడిచి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 55 సంవత్సరాలుగా తాను ప్రసాద్ పార్టీకి హాజరవుతున్నానని గుర్తు చేశారు. యువజన సంఘం కమిటీ వినాయకుని ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. సంఘంలో 82 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత అద్భుతంగా ఉత్సవాలని నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో వైశ్య సేవా సంఘం గణేష్ మండలి అధ్యక్షుడు శివకుమార్ గుప్తా, పట్టణ వైశ్య సంఘం ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మోటూరి మురళి గుప్తా, అర్వపల్లి పురుషోత్తం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఆయా అనుబంధ సంఘ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ వీధిలో భక్తిశ్రద్ధలతో
## అన్నప్రసాద వితరణ



**రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**
జిల్లా వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో 'రాజన్న యూత్' (RYC) ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ సిద్ధి బుద్ధి వినాయకుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు అతిథులుగా వేములవాడ పురపాలక సంఘం చైర్మన్ శ్రీ పుల్కం రాజు గారు, వైస్ చైర్మన్ శ్రీ నరాల శేఖర్ గారు, స్థానిక కౌన్సిలర్ శ్రీ ఇప్పపూల అజయ్ గారు, డీఎస్పీ శ్రీ శ్రీనివాసులు గారు హాజరయ్యారు. ముందుగా వారు గణనాథుడికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను రాజన్న యూత్ ప్రతినిధులు, సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.
అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అందరి సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా విజయవంతం చేయగలిగామని తెలిపారు. ఈ అన్నప్రసాద మహోత్సవానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు, స్థానిక వీధి ప్రజలకు, పాల్గొన్న భక్తులకు రాజన్న యూత్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు,





## ధర్మపురిలో వినాయక ఉత్స వాలపై
## పోలీసుల విజ్ఞప్తి

- డీజేలు వద్దు ప్రశాంతతే ముద్దు
- సీఐ రాం నరసింహా రెడ్డి



**ధర్మపురి,సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):**
1ధర్మపురిలో గణేష్ ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా, ప్రశాంత వాతావరణంలో,భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ రాంనర సింహారెడ్డి కోరారు.పండుగ ఆనందాన్ని పదిమందికి పంచే లా ఉండాలే తప్ప, ఇబ్బంది కలిగించేలా ఉండకూడదని ఆయన సూచించారు.ఉత్సవా ల్లో మితిమీరిన శబ్దాలతో కూడి న డీజేల వల్ల అనారోగ్య సమ స్యలు తలెత్తే అవకాశం ఉందని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. పసిపిల్లలు,గర్భిణులు,వృద్ధులు అనారోగ్యంతో బాధపడేవారు అధిక శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బంది పడతారని గుర్తు చేశారు.అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకు ని శబ్దాలను అదుపులో ఉంచా లని విజ్ఞప్తి చేశారు.పండుగలో డీజేల వాడకానికి అనుమతి లేనందున వాటికి దూరంగా ఉండాలి.ఒకవేళ మైక్ సెట్లు అవసరమైతే, నిబంధనల ప్రకారం డీఎస్పీ అనుమతితో కేవలం రెండు స్పీకర్లను మాత్ర మే పరిమిత శబ్దంతో ఏర్పాటు చేసుకోవాలి.అందరి సహకారం తో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పండుగను ప్రశాంతంగా ముగించుకోవాలని కోరారు.భక్తి భావంతో జరుపుకునే ఈ వినాయక చవితి వేడుకలు ధర్మపురిలో ఎంతో ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో సాగిపోవాలని పోలీసులు ఆకాంక్షిస్తు న్నారు. ఉత్సవ కమిటీలు,యువత ఈ విషయంలో పోలీసులకు సహకరించా లని మనవి చేశారు.

## మందమర్రిలో ఉత్సాహంగా డిపార్ట్‌మెంటల్ క్రీడలు, సాంస్కృతిక పోటీలు...

**మంచిర్యాల/ మందమర్రి /రామకృష్ణాపూర్/ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**
మందమర్రి పట్టణంలోని సింగరేణి యోగ హాల్‌లో సింగరేణి డిపార్ట్‌మెంటల్ సాంస్కృతిక పోటీలు, సింగరేణి హైస్కూల్ ఇండోర్ హాల్‌లో టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీలకు ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యానారాయణ, కేకే ఏజెంట్ ఖదీర్, జీఎం కార్యాలయ సీనియర్ పీఓ సందీప్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమైక్యతను పెంపొందిస్తాయని అన్నారు. సాంస్కృతిక పోటీలు ఉద్యోగుల్లోని కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎగేటి రాజేశ్వరరావు, పెద్దపల్లి బాలయ్య, డబ్ల్యూపీఎస్ జీఏ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ సాక శ్రీను, కల్చరల్ కెప్టెన్ సాధన వేణి ప్రభాకర్, కళాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ధర్మపురిలో గణేష్ మండపం వద్ద 108 రకాల భోగాలతో
## ప్రత్యేక నైవేద్యం

- భక్తులకు అన్నదానం



**ధర్మపురి, సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):**
ధర్మపురి పట్టణంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యా త్మిక వాతావరణంలో సాగితున్నాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మండల, పట్టణ అధ్యక్షులు సాయి.శ్రీనివాస్, పిన్న.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం వినాయక మండపం వద్ద భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్ర మం చేపట్టారు.ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ వేడుకల ప్రధాన ఘట్టంగా సాయంత్రం వేళ గణే శుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు.స్వామి వారికి ఎంతో ప్రీతిపాత్రమైన రీతిలో 108 రకాల భోగాలతో ప్రత్యేక నైవేద్యం సమర్పించి, అనంతరం భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.
ఈ కార్య క్రమం లో ఆర్యవైశ్య సంఘం సభ్యు లు,మహిళలు,భక్తులు పాల్గొని గణ నాథుని కృపకు పాత్రులయ్యారు. మాజీమంత్రి కొప్పుల. ఈశ్వర్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సంగి.శేఖర్,ఎల్లాగౌడ్ లు గణపతి మండ పానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు.
అనం తరం నూత నంగా ఎన్నికైన పట్టణ అధ్య క్షుడు పిన్న.శ్రీనివాస్ ను శాలవ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడు తూ విఘ్నేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## డీసీసీ ప్రెసిడెంట్ నేపథ్యం ఇదే!

- **విద్యార్థి నాయకుడి నుంచి డీసీసీ అధ్యక్షుడి వరకు..**
- **మూడు దశాబ్దాల కాంగ్రెస్ ప్రస్థానానికి గుర్తింపు**

**సంగారెడ్డి జిల్లాప్రతి నిధి :వుదయం**



మారుమూల ప్రాంతమైన నారాయణ ఖేడ్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి దక్కింది. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్‌యూఐలో చురుకుగా పనిచేసిన ఆయన.. దాదాపు మూడు దశాబ్దాలుగా పార్టీ వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ డీసీసీ అధ్యక్ష స్థాయికి చేరుకున్నారు. చంద్రశేఖర్‌రెడ్డి 199092 మధ్య జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేశారు. అనంతరం యువజన కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు చేపట్టారు. 199699 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 200005 వరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలందించారు.కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ 200814 వరకు డీసీసీ కార్యదర్శిగా, 201525 వరకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత వ్యవహారాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

**అంచెలంచెలుగా ఎదుగుతూ..**

నారాయణఖేడ్ ప్రాంతం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చంద్రశేఖర్‌రెడ్డి.. విద్యార్థి నాయకుడిగా మొదలై యువజన కాంగ్రెస్, డీసీసీలో వివిధ హోదాల్లో పనిచేశారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన ఆయనకు తాజాగా సంగారెడ్డి డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.జిల్లా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, నాయకులు-కార్యకర్తలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం వంటి బాధ్యతలు ఇప్పుడు ఆయన ముందున్నాయి. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో డీసీసీ అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి ఎలాంటి కార్యాచరణతో ముందుకు సాగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

## అభివృద్ధి పనులతో దేవరకద్ర నియోజకవర్గానికి మహర్దశ

- **రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
- **రూ.134.98 కోట్లతో మీనుగోనిపల్లిలో HAM రోడ్డు పనులకు, రూ.40 కోట్లతో ముచ్చింతలలో హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన**
- **కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన**
- **రూ.48 కోట్లతో కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో సమీకృత కార్యాలయ సముదాయాలు**
- **కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్**



దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

దేవరకద్ర మండలం మీనుగోనిపల్లి గ్రామంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న HAM రోడ్డు అభివృద్ధి పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, వైద్య, విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

రూ.48 కోట్లతో మూడు మండల సమీకృత కార్యాలయ సముదాయాలు కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కో మండల సమీకృత కార్యాలయ సముదాయాన్ని రూ.16 కోట్ల చొప్పున మొత్తం రూ.48 కోట్లతో నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా ఈ పనులకు శంకుస్థాపనలు పూర్తి చేసి, నవంబర్ మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

దేవరకద్ర మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలానికి సంబంధించి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. దానికి సంబంధించి ప్రత్యామ్నాయ స్థలం కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరారు.

కురుమూర్తి ఘాట్ రోడ్డు పనులకు అనుమతులుకురుమూర్తి స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు భక్తుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

దేవరకద్రకు ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న బ్రహ్మోస్ ప్రాజెక్టు

దేవరకద్ర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున నష్ట పరిహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. దేవరకద్రలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, కోర్టు భవనాలు, డిగ్రీ కళాశాల, మదనాపురం వద్ద రూ.6 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు.

25 వేల కోట్లతో పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ 90 శాతం పనులు పూర్తి చేసినట్లు గత పాలకులు చెప్పడం అబద్ధం అన్నారు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: మంత్రి వాకిటి శ్రీహరి**

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరవు పరిస్థితుల దృష్ట్యా తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తోందన్నారు.

కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిందని, జూరాల నుంచి వచ్చే నీరు రామన్‌పాడు, కోయిల్‌సాగర్, మక్తల్, పాలమూరు, కొల్లాపూర్ ప్రాంతాలకు కీలకమని అన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఒక పంటకు ఇబ్బంది కలగడం బాధాకరమే అయినప్పటికీ, తాగునీటిని కాపాడుకోకపోతే రానున్న ఎనిమిది, తొమ్మిది నెలల్లో మనుషులతో పాటు పశువులు, పక్షులు, ఇతర జంతువులకు కూడా నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. నీటి సమస్యపై రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు.

రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, దేవరకద్రలో రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, కోర్టు భవనాలు, మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాలు అన్నదమ్ముల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

**అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యం: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర నియోజకవర్గంలో గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు సుమారు రూ.110 కోట్లతో కొనసాగుతున్నట్లు తెలిపారు.

మదనాపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని రూ.6 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులతో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో గణపతి హోమం



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం కేంద్రంలో పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి హోమ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. గణపతి హోమ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సాయంకాల పూజా సమయంలో ముత్తయిదు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెడి రెడ్డి పరివార్ సభ్యులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రాజకీయ వక్రభాష్యాలు సిగ్గుచేటు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

- **మిషన్ భగీరథలో లక్ష కోట్ల కుంభకోణం.. 8 ఏళ్లకే పగిలిన పైపులు గత బిఆర్ఎస్ పాలనకు నిదర్శనం**

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం బ్యూరో):**



అసెంబ్లీలో తాము మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తన రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించి మాట్లాడడం సిగ్గుచేటని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మండిపడ్డారు.ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నాసిరకం పనులు చేపట్టి వేల కోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. 50 సంవత్సరాలు నాణ్యతగా ఉండాల్సిన పైప్ లైన్లు కేవలం 8 సంవత్సరాల కాల వ్యవధిలోనే పగిలిపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని విమర్శించారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే పైపులు పగిలిపోతున్నాయని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అసెంబ్లీలో ప్రస్తావించామన్నారు.అలాగే నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడంతో విద్యుత్ ఉత్పత్తిలో ఇబ్బందులు తలెత్తి, రైతుల పంటలకు నీరు లేక, విద్యుత్ కోతలతో సమస్యలు వస్తున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని వివరించారు.దీన్ని ఆసరాగా చేసుకుని అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారంటూ కేటీఆర్ పొలిటికల్ మైలేజ్ కోసం ప్రయత్నించడం హీనమైన చర్య అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జక్క రాజ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నిరంజన్, డీసీసీ అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పడిగే శంకర్, నిజాముద్దీన్, నాయకులు గోపాల్ రెడ్డి, రఫీ, శివ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

- **సామూహిక లలితా సహస్రనామ పారాయణం**
- **మహా హారతితో పులకించిన భక్తులు**
- **250 మంది మహిళలతో ప్రత్యేక పూజలు**

**దుబ్బాక, సెప్టెంబర్ 20, వుదయం:**

దుబ్బాక పట్టణంలో కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య 7వ రోజుకు చేరుకున్నాయి. కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి పైగా మహిళలు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం చేయడం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మహా హారతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హారతిలో పాల్గొన్నారు. అందే గ్రామ భజన సంఘం సభ్యులు భక్తి గీతాలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వాహకులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం చిన్నారుల కోసం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం సంతోషంగా ఉందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## వివేకానంద కాలనీలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**నారాయణపేట సెప్టెంబర్20(వుదయం ప్రతినిధి)**

జిల్లా కేంద్రంలోని వివేకానంద కాలనీ శాసనపల్లి రోడ్ మెగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారు జాము నుండి గణనాథుని మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళా భక్తులు పాల్గొని స్వామికి అభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేఘ గణేష్ యూత్ కమిటీ సభ్యులు బి నవీన్ ,అశోక్ ,హట్కారి కృష్ణ, చైతన్య దేవాంచ్ ,సహస్ర , సిద్ధార్థ ,వంశి ,హెచ్ భాను ప్రకాష్ ,పేరపల్ల శ్రీనివాస్, భీమప్ప, గజలప్ప ,నరసింహారెడ్డి తో పాటు ఆ వీధి ప్రజలు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా మదనాపూర్ అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదిక

**వనపర్తి...సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**



విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నాం రాష్టంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మదనాపూర్ మండలంలో ఊక చెట్టు వాగు హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి

మదనాపూర్, కౌకుంట్ల, మూసాపేట మండలాల్లో సమీకృత మండల కార్యాలయ సముదాయాల నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటన

ఆదివారం మదనాపూర్ మండలంలోని ఊకచెట్టివాగుపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహచర మంత్రి, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మదనాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్లో మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటుగా, డిగ్రీ కళాశాల, కురుమూర్తి దేవస్థానానికి రహదారి, వంతెనలు, ఊకచెట్టివాగుపై హైలెవల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు గత పాలకులు ఊక చెట్టు వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలో వదిలేస్తే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అడిగిన వెంటనే పెండింగ్ పనుల కోసం 6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈరోజు ఈ బ్రిడ్జ్ ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా, ఎమ్మెల్యే కోరిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపూర్, కౌకుంట్ల, మూసాపేట మండలాల్లో మండల కార్యాలయ సముదాయాల నిర్మాణానికి మొత్తం రూ.49 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో మండల కార్యాలయ సముదాయానికి సుమారు రూ.16.30 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.మండల స్థాయి కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఆధునిక భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణంతో పాటు ప్రజలకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర ప్రాథమిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు.విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకే రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పుస్తకాలు, యూనిఫారాలు తదితర సదుపాయాలు అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.స్వయం సహాయక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపార కార్యకలాపాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుని పేద ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోవడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడంతో పాటు విద్య, సంక్షేమం, ఉపాధి రంగాల్లో అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.గతంలో ఈ బ్రిడ్జి లేకపోవడం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరయ్యాయని, అన్ని ప్రాంతాలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు అవుతోందని, ఈ వెయ్యి రోజుల్లో దేవరకద్ర నియోజకవర్గానికి సుమారు రూ.1,034 కోట్ల నిధులు తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని, కొత్త పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని చెప్పారు. మదనాపూర్ మండల సమీకృత కార్యాలయ సముదాయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. దేవరకద్ర నుంచి కురుమూర్తి వరకు రహదారులు, వంతెనల అభివృద్ధి కోసం సుమారు రూ.143 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరు నుంచి వనపర్తి వరకు ఉన్న రహదారి అభివృద్ధికి కూడా నిధులు మంజూరైనట్లు చెప్పారు.మదనాపూర్ మండలంలోని ఒక చెట్టు వాగుపై బ్రిడ్జి లేకపోవడం కారణంగా గతంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆ సమయంలో తాను ధర్నా చేసినట్లు గుర్తు చేసుకున్నారు. తదనంతరం గత ప్రభుత్వం బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభించినప్పటికీ మధ్యలోనే వదిలేసిందని విమర్శించారు. అనంతరం తమ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రిని కోరిన వెంటనే పెండింగ్ పనులకు రూ. 6 కోట్ల మంజూరు చేశారని ఇప్పుడు ఈ బ్రిడ్జ్ ను పూర్తిచేసుకుని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడా రంగ అభివృద్ధికి మినీ స్టేడియం నిర్మాణానికి రూ.10 కోట్లు, కొత్తకోటలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసిన మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మదనాపురం స్థానిక సర్పంచ్ శారదా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**మహబూబ్‌నగర్**

వినాయక చవితి సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు (సోమవారం) అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- **జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి**

**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**

క్రీడలతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సబ్ జూని యర్ బాలికల, జూనియర్ బాలుర కబడ్డీ ఎంపికలు జిల్లా మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణిస్తే ఉద్యోగ అవకాశాలలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ ఎంపికలకు జిల్లా నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. ఇందులో ఎంపికైనటువంటి క్రీడా కారులు ఈనెల 26 నుంచి 29 వరకు వేములవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ చెన్నారం వెంకటప్ప తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి కి వెళ్ళేటటువంటి జిల్లా జట్టులకు క్రీడా దుస్తువు లను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ కథలప్ప స్పాన్సర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి కథలప్ప, వాలీబాల్ ఆర్గనైన్ సెక్రెటరీ సాయినాథ్ ,లైన్స్ క్లబ్ నారాయణపేట ప్రెసిడెంట్ రవి కుమార్ గౌడ్, లైన్ మెంబర్స్ శ్రీనివాస్ లాహోటి , భీమ్ చందర్ గౌడ్, కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ ,వ్యాయామ ఉపాధ్యాయు లు బాలరాజ్ ,అనంతసేన ,రామకృష్ణ ,రాజశేఖర్, బీరప్ప, రాజేశ్వరి, మీనా, సౌమ్య రేణుక, యాదమ్మ, అనిత, మమత, ఆర్గనైన్ సెక్రెటరీ భీమిరెడ్డి ,అంజి తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- **నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 'నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలన, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడం, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్, మై భారత్ వాలంటీర్లు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 'ఏక్ సంకల్ప్.. ఏక్ భారత్-నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్', 'జెన్ జెడ్ ఎగైనెస్ట్ అడిక్షన్' నినాదాలతో సంతకాల సేకరణ చేపట్టారు. వచ్చే 100 వారాల పాటు ప్రతి ఆదివారం క్రీడలు, ఫిట్‌నెస్, ధ్యానం, సామాజిక సేవ, గ్రామసభల ద్వారా నశా విముక్తిపై అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాబాయ్, వైస్ ప్రిన్సిపాల్ వినోద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు అనూష, అన్న మేరీ, జ్యోతి రాణి, వాలంటీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# హుగ్గెలికి స్వచ్ఛ జల వరం దాత అంజయ్య సేవా స్ఫూర్తి

- స్వర్గీయ నర్సమ్మ టీచర్ జ్ఞాపకార్థం శుద్ధి చేసిన తాగునీటి ప్లాంట్ అందజేత

జహీరాబాద్, సెప్టెంబర్ 20: (వుదయం)

దాతృత్వానికి మరో చిరునామాగా రిటైర్డ్ ఇంజనీర్ అంజయ్య నిలిచారు. తన శ్రీమతి స్వర్గీయ నర్సమ్మ టీచర్ జ్ఞాపకార్థం జహీరాబాద్ మండలం హుగ్గెలి గ్రామ ప్రజల కోసం శుద్ధి చేసిన తాగునీటి ప్లాంట్‌ను అందజేశారు. ఎలైట్ ఫ్రెండ్స్ గ్రూప్, సంగారెడ్డి ఆదర్శ లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో అంజయ్య చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటోంది. తన జీవిత భాగస్వామి జ్ఞాపకాలను ప్రజాసేవతో ముడిపెట్టి, గ్రామ ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా తాగునీటి ప్లాంట్‌ను అందించడం ఆయన సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని అన్నారు. హుగ్గెలి గ్రామానికి తాగునీటి ప్లాంట్‌ను అందించిన దాత అంజయ్య దాతృత్వం ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే సేవా కార్యక్రమానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.గ్రామంలో శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అంజయ్య సేవను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. స్వర్గీయ నర్సమ్మ టీచర్ జ్ఞాపకార్థం చేపట్టిన ఈ కార్యక్రమం ఆమె సేవా స్ఫూర్తిని కొనసాగించేలా ఉందని పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎలైట్ కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ జి. వెంకన్న, లయన్స్ కార్యక్రమాల జిల్లా చైర్‌పర్సన్ శ్రీ రామప్ప, సభ్యులు లక్ష్మారెడ్డి, అల్లంరెడ్డి, గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ మహిపాల్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లెటర్లతోనే కబ్జాలకు చెక్ పెడతారా?

- పెరుగు రాజన్న కుంటలో మళ్లీ దున్నకం.. చర్యలు కోరుతున్న తీగలకుంటపల్లి గ్రామస్తులు
- తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా లెటర్లతో సరిపెట్టడమేనా?
- ఇరిగేషన్ శాఖలో జరిగిన తప్పిదాలపై శిక్షలు ఉండవా అని గ్రామస్తుల ప్రశ్న

కోహెడ సెప్టెంబర్ 20 వుదయం ప్రతినిధి



కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 369లో ఉన్న పెరుగు రాజన్న కుంట విషయంలో మరోసారి వివాదం నెలకొంది. సుమారు 29 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు భూమిలో 15 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకున్నారనే ఆరోపణలు గతంలో వెల్లువెత్తాయి. ఈ విషయంపై గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో అధికారులు స్పందించారు. సుమారు మూడు నెలల క్రితం రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి చెరువు హద్దులను గుర్తించారు. అనంతరం జేసీబీల సహాయంతో హద్దులను ఏర్పాటు చేసి, చెరువు భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు భావించారు.అయితే తాజాగా అదే చెరువు శిఖం భూములపై మళ్లీ దున్నకాలు చేపట్టడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అధికారులు గతంలో గుర్తించిన హద్దులను పట్టించుకోకుండా మళ్లీ భూమిని సాగు చేసేందుకు ప్రయత్నించడం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి."ఒకసారి అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసిన తర్వాత కూడా అదే భూమిని మళ్లీ దున్నితే, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తప్పు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెరువు భూమిని కాపాడాలని వారు అధికారులను కోరుతున్నారు.ఇదిలా ఉండగా, గతంలో దున్నిన భూమిని మళ్లీ దున్నిన వ్యక్తిని అధికారులు పిలిపించి లెటర్లు రాయించుకోవడం, ఆ తర్వాత అసలు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం లేఖలు, వివరణలతో వ్యవహారాన్ని ముగించే ప్రయత్నం ఎందుకు జరుగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు. చెరువు భూముల పరిరక్షణలో ఇరిగేషన్ శాఖకు కీలక బాధ్యత ఉన్నప్పటికీ, హద్దులు ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతున్నాయంటే సంబంధిత శాఖల పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన తప్పిదాలకు బాధ్యులైన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పెరుగు రాజన్న కుంటకు సంబంధించిన భూమిని పూర్తిస్థాయిలో రక్షించేందుకు అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి, ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు భూముల విషయంలో రాజకీయ, వ్యక్తిగత ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సర్వే కాలనీలో వినాయక మండపంలో చింత సాయి పూజలు



సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి పట్టణంలోని 33 వార్డ్ లో ని సర్వే కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం మండప నిర్వాహకులు చింత సాయిని సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

- నిల్వ ఉంచిన రైతుల అప్లికేషన్ పత్రాలు దగ్ధం

ఆందోల్ జోగిపేట్ వు దయం



ఆదివారం జో గిపేట పట్టణంలో బాబా నగర్ కాలనీలో వ్యవసాయ కార్యాలయం లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది కార్యాలయంలో భారీ మంటలు చెల్లరేగాయి గోదాంలో గల గత ప్రభుత్వం రైతు బంధు రైతు బీమా ఫర్నిచర్ అప్లికేషన్ పాత్రలు పూర్తిగా దగ్ధం అయినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు మంటలను గమనించిన బాబా నగర్ కాలనీవాసులు వెంటనే అగ్ని పమాకా సిబ్బందికి సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేశారు గోదాం ప్రధాన తలుపులకు తాళం వేయడంతో జెసిబి సాయంతో ఒకవైపు గోడను తొలగించి ఫైర్ ఇంజన్తో మంటలను ఆర్పించే ప్రయత్నం చేశారు అప్పటికే గోదాంలో సబ్సిడీ పరికరాలు రైతు బీమా రైతు బంధు అప్లికేషన్లు పూర్తిగా దగ్ధమైనట్లు అన్నారు సంఘటన స్థలానికి చేరుకున్న జోగిపేట ఎస్సై పంచనామా నిమిత్తం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ఘనంగా కోహీర్ మండలం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం

కోహీర్ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి )



కోహీర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ వ్యవహరించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల విభాగంలో మండల ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఆర్ శ్రీనివాస్ గొడిగార్ పల్లి పురస్కారాన్ని అందుకున్నారు..పిఎస్ హెచ్ఎం విభాగంలో పి.రామకృష్ణారెడ్డి పీచే రాగడి పాండురంగారెడ్డి పర్షపల్లి, పి శ్రీధర్ గౌడ్ మద్రి, మహమ్మద్ యూసుఫ్ దిగ్వాల్ అవార్డులను అందుకున్నారు.స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఎండి మొయినుద్దీన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోహీర్, బి ప్రశాంతకుమారి పైడి గుమ్మల్ ప్రసన్నలత తెలుగు బిలాల్పూర్, ఎం శ్రీనివాస్ ఆర్ట్స్ దిగ్వాల్ బి లలిత ఆంగ్లం దిగ్వాల్, పి ప్రసన్న ఆర్ట్స్ గర్ల్స్ కోహీర్ హబీబ్ జహాన్ ఆర్ట్స్ గర్ల్స్ కోహీర్, జి రాకేష్ గణితం కవేలి , షేక్ కలేసా వలి గణితం పీచే రాగడి అఫ్రీన్ సుల్తానా జీవశాస్త్రం కోహీర్, బాబు ఆర్ట్స్ కవేలి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్నారు.

**ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల విభాగం నుండి**

కే వినోద బిలాల్పూర్ రజియా సుల్తానా కోహీర్ అబ్దుల్ అఖిల్ కోహీర్ ఎస్.కె సలీమా బి గోవింద్ నాయక్ తాండ , ఎన్ మాణిక్ రెడ్డి గురుజువాడ జి దుర్గా భవాని ఖానాపూర్.బి మధుసూదన్ రెడ్డి కొత్తూరు డి నర్మద కొత్తూరు కె, వి.వాసవి సజ్జాపూర్, ఎండి బాబా సిద్దాపూర్ తాండ ఆలియా బేగం. సికిందర్ వాడి సంగమణి చింతల్ ఘాట్, నాగ ఉషా పద్మ మాచిరెడ్డిపల్లి బి రమాదేవి పోతి రెడ్డిపల్లి , జి విజయలక్ష్మి వెంకటాపూర్ ఎండి ఇబ్రహీం పైడి గుమ్మల్, ఆర్ విజయలక్ష్మి మద్రి.నజినిన్ బేగం గర్ల్స్ కోహీర్, టి అన్నపూర్ణ మనియార్పల్లి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు.వ్యాయామ ఉపాధ్యాయ విభాగంలో ఎం సురేఖ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అనుకున్నారు. మండల స్థాయిలో సిఆర్పి గా ఎం యాదయ్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మండల విద్యాధికారి శ్రీ జాకీర్ హుస్సేన్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు , ఆర్ శారద , శ్రీనివాస్ , శభాన బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ సిహెచ్ విఠల్ గురుజు వాడ వ్యవహరించారు. మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ ప్రసంగిస్తూ మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థుల అభ్యున్నతి కొరకు కృషి చేసినందుకు గుర్తింపు గాను ఈ పురస్కారాలను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతలను నిర్వహించినప్పుడే సమాజం పురోగతి వైపు కదులుతుందని, దేశాభివృద్ధికి ఉపాధ్యాయుల ఉత్తమ బోధనలే ఉపకరణాలని అన్నారు. ఉపాధ్యాయులే దేశాభివృద్ధికి మూల స్తంభాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చేసిన వివిధ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ సంఘాల నాయకులకు అధికారులకు,ఉపాధ్యాయులకు సహకరించిన బోధ నేతర సిబ్బందికి, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు...

# కట్టేసిన దుడ్డెపై వీధి కుక్కల దాడి

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 20....



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎంచర్ల కృష్ణ యాదవ్ (శివ్వమొల్ల) కు చెందిన గేదెలను తన చెలుకల మధ్యను నీడకు కట్టేసి తన ఇంటికి అన్నం తినడం కోసం వెళ్లగా . కట్టేసి ఉన్న గేదలపై ఏడెనిమిది కుక్కలు ఒకేసారి దుడ్డే పై దాడి చేయడం తో పక్కనే ఉన్న గేదెలు బెదిరి అరవడం తో పక్కనే ఉన్న రోడ్డుపై వెళ్తున్న రైతులు చూచి కుక్కలను వెల్లకోటరు దీంతో కుక్కల దాడిలో దుడ్డెకు గాయపడింది. ఇంతకు ముందు మూడు రోజుల ముందు మేస్తున్న దుడ్డెవి రెండు కాలు పొట్టను చిరగా దుడ్డే మృతి చెందడం జరిగింది. విధికుక్కలు వీరంగం బరించలక ఉన్నామని పాడి రైతులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.

# పితృవియోగంతో దుఃఖంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బీరంను

- పరామర్శించిన తాజా, మాజీ ప్రజా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

చిన్నంబావి మండలం 20 వుదయం రిపోర్టర్





కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి స్వర్గస్తులైనారు అనే విషయం తెలుసుకున్న తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, బీరం లక్ష్మారెడ్డి స్వగ్రామమైన సింగోటం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రజా ప్రతినిధులు దివంగత బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యంతో ఉండాలని వారికి ధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ తాజా, మాజీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర స్వామి పల్లకి సేవ



నారాయణపేట టౌన్ సెప్టెంబర్20(వుదయం ప్రతినిధి)

పట్టణంలోని సరాఫ్ బజార్ లో కొలువైన బసవేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బసవేశ్వర స్వామి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త బుస్సయ్య స్వామి ఆధ్వర్యంలో ఆర్చకులు మడపతి మంజునాథస్వామి, రాజు స్వామి,మణి స్వామి ఆల యంలోని మూల విరాట్ కు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం బసవేశ్వ రుడు, వీరభద్రస్వామి ఉత్సవ విగ్రహాలతో పట్టణ పురవీధులగుండా లింగయ్యగుడి వరకు పల్లకీ సేవ కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బాలింగం, ముర్లపల్లి జగదీష్, సంగన్ బసప్ప, సిద్ధి లింగయ్య స్వామి,జాజాపూర్ మణికంఠ,రవి,పవిత్ర,సునీత,శైలు, మాధు, పార్వతి,మహిళలు, వీరశైవ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తాం



మహబూబ్ నగర్

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగ నిర్మిస్తున్న ఉద్దండపూర్, కరివెన తదితర సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. భూసేకరణ, కాలువల నిర్మాణం తదితర పనులను పూర్తి చేసి ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ఆదివారం దేవరకద్ర నియోజకవర్గంలో HAM రోడ్డు, ముచ్చింతల బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి కురుమూర్తి స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు పనులను మంత్రి కోమటిరెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఉద్దండపూర్ ప్రాజెక్టు భూసేకరణకు రూ.560 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. కరివెన రిజర్వాయర్ కాలువల పనులను కూడా వేగవంతం చేసి వచ్చే ఏడాదిలోగా ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తోందన్నారు.పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంతో పాటు నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను కూడా ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ, కాలువల నిర్మాణం, కాంట్రాక్టర్ల బకాయిల చెల్లింపులు వంటి అంశాలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

**రూ.183 కోట్లతో దేవరకద్రలో HAM రోడ్లు**

దేవరకద్ర నియోజకవర్గంలో సుమారు రూ.183 కోట్లతో 10 నుంచి 12 గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేలా HAM పద్ధతిలో రోడ్డు పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.13 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, 6,000 కిలోమీటర్లకు పైగా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కురుమూర్తి దేవస్థానానికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు వస్తున్నందున ఘాట్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.2,600 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. దేవరకద్రతో పాటు మక్తల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాల్లో మంజూరైన రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

**జూరాల నీటిని కాపాడుకోవాలి: మంత్రి శ్రీహరి**

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పశువులు, ప్రజల అవసరాలకు నీటిని అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు అవసరమైన పనులు ఇంకా చేపట్టాల్సి ఉందన్నారు. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి నీటి వనరులను భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని శ్రీహరి పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, రైతు రుణమాఫీతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

## శ్రీ మహంకాళి మందిరం వినాయక అన్న ప్రసాద కార్యక్రమంలో

# పాల్గొన్న చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ

సదాశివపేట సెప్టెంబర్ 20 (వుదమం):




సదాశివపేట పట్టణం చాపలకేరి శ్రీ మహంకాళి మందిరం వినాయక మండపంనందు ఎంపల్లి నిఖిల రాజేష్ కుటుంబ సభ్యులు నిర్వహించిన వినాయకుని ప్రతేక పూజ మరియు అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత మరియు 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ కుమార్, గారెల గౌరీదేవి తుల్జారామ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని గణనాతునికి ప్రతేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఆలయ కమిటీ వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పులిమమామిడి మమత మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో 25వ తేదీన నిర్వహించే వినాయక నిమజ్జనానికి ఓ ప్రత్యేకత ఉందని, పట్టణంలో వినాయకులు ఎన్ని ఉన్నాయో వాటన్నిటికీ గణేష్ ఉత్సవ కమిటీ ద్వారా ల్యాటరీ పద్ధతిలో నంబర్స్ తీశారని, ఆ నంబర్స్ ప్రకారంగానే తమ తమ వినాయకులను తొందర తొందరగా నిమజ్జనానికి తరలించాలని యువతకు సూచించారు. తదుపరి భక్తులందరికి అన్నదాన కార్యక్రమము మహంకాళి యూత్ సభ్యులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నల్ల సుధాకర్, శంకర్, హన్మంతు, బంటు రవి, ఆర్ కె ప్రవీణ్, కప్పల రాము, సాయి, వరుణ్, శివ, ఆకాష్, అశోక్, గురు చరణ్, అరవింద్, మహేష్, రమేష్, నరేందర్, శశి, అఖిల్,మనోజ్, సోమ శంకర్, నాగరాజ్, ప్రశాంత్, శ్రీహరి, మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# సద్గురువు లేనిదే అడుగైనా వేయలేం!

- ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 20...



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో కొలువు దీవెనలు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయిబాబాలకు నేడు భద్రపద మాసం రవివారం పురస్కరించుకొని నేడు శ్రీ గురు పీఠంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులతో కలిసి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్ద గౌని జిన్నారం శివకుమార్ గౌడ్ బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో సద్గురువు లేనిదే అడుగైన వేయలేం అనే అంశం మీద ఆయన ఇలా వివరించారు. అనంత స్వరూపుడైన శ్రీ సాయి లీలలు ఒక్కరోజులో, కొద్ది సమయంలోనే అవగతమవ్వవు కదా! హేమాడ్పంతు షిరిడీలో అడుగుపెట్టింది మొదలు బాబా సర్వజ్ఞత నెమ్మదిగా అతని కళ్లకు కట్టసాగింది.

**హేమాడ్పంతు షిరిడీ చేరిన తొలిరోజునే 'గురువు ఆవశ్యకత'పై బాలాసాహెబ్ భాటేతో వివాదానికి దిగాడు.**

"మన స్వేచ్ఛను విడిచి గురువుకు ఎందుకు లొంగి ఉండాలి. మన కర్మలను మనమే అనుభవించాలి కదా! మరి, మధ్యలో గురువెందుకు? ఎవరి మటుకు వారు తమ కృషితో కర్మల నుంచి బయటపడాలి. అయినా, ఏ పనీ చేయకుండా తిని కూర్చొనే వారిని గురువెలా ఉద్ధరిస్తాడు?" అంటూ హేమాడ్పంతు వాదం వేసుకున్నాడు. దీనిని భాటే ఖండించాడు.""నీ తెలివితేటలు బాగానే ఉన్నాయి కానీ, వాటిని పక్కన పెట్టు. ఈ విషయంలో మహనీయులే ఓడిపోయారు. కానీ ఏ విషయం తేల్చలేకపో యారు. సరికదా, అనవసర వాదంతో అలసిపోయారు.కానీ, హేమాడ్ పంతుకి ఈ వాదన వల్ల ఒక్క విషయం తెలిసివచ్చింది. వివాదానికి అహం కారమే మూలకారణమని తెలుసుకున్నాడు. అహంకారం లేకుంటే వివాదానికి తావుండదు కదా అనుకున్నాడు. పై వాగ్వివాదం వల్ల అతనికి మనశ్శాంతి లోపించింది.

ఆ రోజు సాయంత్రం భాటే, హేమాడ్ పంతు మసీదుకు వెళ్లారు. బాబా భాషని పిలిచి "ఆ హేమాడ్ పంతు ఏమంటున్నాడు? ఏమిటి వివాదం?" అని అడిగారు.అది విని హేమాడ్ పంతు ఆశ్చర్యపోయాడు. 'వివాదం జరిగింది సాఠేవాడ వసతి గృహంలో. అది మసీదుకు చాలా దూరంలో ఉంది. అక్కడ జరిగిన వాగ్వివాదం గురించి బాబాకెలా తెలిసింది?' ఇలా అనుకోగానే హేమాడ్పంతు కళ్లెదుట బాబా సర్వజ్ఞత ఆవిష్కృతమైంది. 'శ్రీ సాయి సమర్థ సద్గురువు' అనుకుని ప్రార్థించాడు అని వివరించారు. విచ్చేసిన భక్తులు మాట్లాడుతూ ఈ శ్రీ గురు పీఠం ఆధ్యాత్మికతకు పెట్టింది పేరుగా విరాజిల్లుతుందని ఇక్కడికి వచ్చిన భక్తుల బాధలను పోగొట్టి మనశ్శాంతి కలుగుతుందని కోరిన కోరికలు నెరవేరుతాయి అని సాక్షాత్తు ఒకే మందిరం ఒకే చోట ఒకరిలో ముగ్గురు త్రిమూర్తులను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని. అదేవిధంగా శిరిడీ సాయి బాబాను దర్శించుకోవడం మహాభాగ్యమని ఇంతటి ఆలోచన ఒకే చోట ఒకే మందిరంలో దర్శన భాగ్యం కల్పించిన ఫౌండర్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులకు మా కృతజ్ఞతలు అని తెలుపుతూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి వారి ఆయురారోగ్యాలు బాగుండాలని త్రిమూర్తులు అవతారమైనటువంటి దత్తాత్రేయుడి శిరిడి సాయిబాబాను ప్రార్థించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో విశేషంగా

# హనుమంత వాహన సేవ

తిరుమల, 20 సెప్టెంబరు 2026:

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన ఈ ఆదివారం ఉదయం తిరుమలలో జరిగిన హనుమంత వాహన సేవను టీటీడీ ఈఓ శ్రీ ముద్దడ రవీంద్ర, అదనపు ఈఓ శ్రీ చి. వెంకయ్య చౌదరి, ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీ బి. శ్రీధర్ వర్మ మరియు సీవీఎస్ఓ శ్రీ మురళీకృష్ణ పర్యవేక్షించారు. అనంతరం ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీ బి. శ్రీధర్ వర్మ తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి వాహనంపై హారతి ఇచ్చి, సమస్త భారతీయుల ఐశ్వర్యం, క్షేమం కోసం ప్రార్థించారు.






# బాల భక్త బృందం ఆధ్వర్యంలో అన్నప్రసాదం

వెల్దండ సెప్టెంబర్ 20 (వు దయం )

నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండల కేంద్రంలో బాల భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం . నిర్వాహకులు మిర్యాణం శాంతి కుమార్ పావని దంపతుల ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు వితరణ చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజలలో వెల్దండ పాత్రికేయులు పాల్గొని ప్రత్యేక పూజలు యువకులు పావని శాంతి కుమార్ దంపతులను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా పూజలలో పాల్గొన్న పాత్రికేయులు మిరియాల రాజయ్య, బొమ్మిశెట్టి శ్రీనివాసులు, వెల్దండ రామకృష్ణ, జగన్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు జగదీష్, యాదయ్య, మహేష్, మల్లేష్, శ్రీను, వెంకటేష్, జంగయ్య, బ్రాహ్మచారి, జంగాచారి, మిర్యాణం రాఘవేందర్, వినయ్, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఓ గుప్పెడు చాలు..!

సాయంత్రం స్నాక్స్.. ఓ ఆరోగ్యకరమైన అలవాటు. అయితే, చాలామంది సూపర్ మార్కెట్లలో దొరికే బిస్కెట్స్‌నే ఎక్కువగా తీసుకుంటారు. వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు అంతంత మాత్రమే! అందుకే, స్నాక్స్‌గా డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే మంచిదని అంటున్నారు నిపుణులు. కనీసం 30 రోజులపాటు బిస్కెట్లను పక్కన పెట్టి.. ఓ గుప్పెడు నట్స్ తింటే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని చెబుతున్నారు. బిస్కెట్లలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఎన్నితిన్నా.. కడుపు నిండిన భావన ఉండదు. అదే, నట్స్ తిన్నప్పుడు.. అందులోని ఫైబర్, ప్రొటీన్ వల్ల కడుపు త్వరగా నిండుతుంది. దాంతో, ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. ఫలితంగా రోజూ తీసుకునే క్యాలరీల పరిమాణం తగ్గి, పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కరగడానికి సహాయపడుతుంది. బిస్కెట్లలో మైదా, పంచదార ఎక్కువగా ఉంటుంది. అవి తిన్న వెంటనే శక్తి వచ్చినట్లు అనిపించినా.. అంతే వేగంగా బ్లడ్ షుగర్ పడిపోయి మళ్లీ నీరసంగా అనిపిస్తుంది. అదే నట్స్‌లో మంచి కొవ్వులు, ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. దాంతో, నెమ్మదిగా, స్థిరంగా శక్తి విడుదలవుతుంది. దీనివల్ల సాయంత్రం వచ్చే నీరసం తగ్గుతుంది. బిస్కెట్లలో 'ట్రాన్స్ ఫ్యాట్స్' (చెడు కొవ్వులు) ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెకు హాని కలిగిస్తాయి. అదే.. నట్స్‌లో ఒమేగా–3 లాంటి శరీరానికి మేలుచేసే ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరిచి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండెను మరింత పటిష్టంగా మారుస్తాయి.



బిస్కెట్లలోని రిఫైండ్ షుగర్.. చర్మంపై మొటిమలు, ముడతల్ని పెంచుతుంది. కానీ, నట్స్‌లో ఉండే విటమిన్ ఇ, జింక్, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మానికి మంచి పోషణను అందిస్తాయి. కేవలం ఒక నెలలోనే చర్మాన్ని మరింత ఆరోగ్యంగా, కాంతిమంతంగా మార్చేస్తాయి. బిస్కెట్లలోని మైదా వల్ల మలబద్ధకం వస్తుంది. అదే నట్స్ తీసుకోవడం వల్ల.. వాటిలోని పీచు పదార్థం పేగుల కదలికలను మెరుగుపరుస్తుంది. గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలను దూరం చేస్తుంది. నట్స్ ఆరోగ్యానికి మంచివే.. కానీ, అతిగా తినకూడదు. రోజుకు ఒక గుప్పెడు సరిపోతుంది. ఇక ఒకే రకమైనవి తీసుకోకుండా.. మిక్స్‌డ్ నట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. బాదం, పిస్తా, వాల్‌నట్స్, వేరుశనగలు.. ఇలా అన్నిటినీ కలిపి తీసుకోవడం మంచిది.

అందులోనూ మార్కెట్లో దొరికే సాల్టెడ్ (ఉప్పులో వేయించిన), మసాలా నట్స్ మాత్రం వద్దు. సహజమైన నట్స్ మాత్రమే ఎంచుకోవాలి.

## చిన్నతనంలో కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగితే..



చక్కెర ఎక్కువగా ఉన్న పానీయాలు, ఫ్రూట్ జ్యూస్‌లను చిన్న తనంలో అధికంగా తాగిన వారిలో పెద్దయ్యాక రక్తపోటు రిస్క్ ఎక్కువయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. యూఎస్‌లో దాదాపు 25 వేల మందిపై పాతికేళ్ల పాటు అధ్యయనం చేసిన అనంతరం ఈ అంచనాకు వచ్చారు. ఈ అధ్యయనం తాలూకు వివరాలు తాజాగా అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌కు చెందిన సర్క్యులేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. హైబీపీ ఉన్న వారికి స్ట్రోక్, గుండె జబ్బుల ముప్పు ఎక్కువన్న విషయం తెలిసిందే. పరిశోధకులు తెలిపిన వివరాల ప్రకారం, చిన్నతనంలో రోజుకు రెండు మూడు గ్లాసులకంటే (గ్లాసుకు 333 మిల్లీలీటర్ల డ్రింక్) ఎక్కువగా షుగరీ డ్రింక్స్ తాగే వారిలో హైబీపీ ముప్పు వారానికి మూడు గ్లాసులు తాగేవారితో పోలిస్తే 52 శాతం అధికంగా ఉన్నట్టు తేలింది. ముఖ్యంగా సోడాతో హైబీపీ ముప్పు 23 శాతం పెరిగితే, స్పోర్ట్స్ డ్రింక్స్‌తో ఈ ముప్పు 36 శాతం మేర పెరిగిందని చెప్పారు.

## ఎనర్జీ డ్రింక్స్‌ను రోజూ తాగుతున్నారా..

ఎనర్జీ డ్రింక్స్ గత రెండు దశాబ్దాలుగా యువతలో విపరీతమైన ఆదరణ పొందాయి. ఇవి కేవలం పానీయాలుగా కాకుండా ఉత్సాహం, వేగం, సాహసానికి ప్రతీకగా ప్రచారం చేయబడటంతో విద్యార్థులు, యువ ఉద్యోగుల్లో వీటి వినియోగం పెరిగింది. పరీక్షల కోసం రాత్రిళ్లు మేల్కొని చదివే విద్యార్థులు, ఎక్కువసేపు పని చేసే ఉద్యోగులు తక్షణ శక్తి కోసం వీటిని ఆశ్రయించడం సాధారణమైంది. అయితే తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ఆరోగ్యంపై, ముఖ్యంగా మూత్ర పిండాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పుడప్పుడు ఒకటి లేదా రెండు ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం సాధారణంగా పెద్ద సమస్య కాదని నిపుణులు చెబుతున్నారు. కానీ వాటిని రోజువారీ అలవాటుగా మార్చుకోవడం వల్ల ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఎనర్జీ డ్రింక్స్ తాగిన తర్వాత కలిగే ఉత్సాహానికి ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మోతాదు కెఫిన్, ఇతర ఉత్తేజక పదార్థాలు. టౌరిన్, గ్వారానా వంటి పదార్థాలు కూడా వీటిలో సాధారణంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని తాత్కాలికంగా చురుకుగా మార్చినా, అధిక మోతాదులో తీసుకుంటే రక్తపోటును పెంచి మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. దీర్ఘకాలంగా అధిక పరిమాణంలో ఎనర్జీ డ్రింక్స్ తీసుకునేవారిలో మూత్రపిండాల వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం లేదా రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఇప్పటికే ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఎనర్జీ డ్రింక్స్ వల్ల కలిగే మరో ప్రధాన సమస్య డీహైడ్రేషన్. వీటిలోని ఉత్తేజక పదార్థాలు శరీరంలో నీటి సమతుల్యతను ప్రభావితం చేయడంతోపాటు మూత్రపిండాలకు వెళ్లే రక్తప్రసరణను తగ్గించే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితులు కలిసి మూత్రపిండాల పనితీరును దెబ్బతీస్తాయి. చాలా ఎనర్జీ డ్రింక్స్‌లో చక్కెర కూడా అధిక మోతాదులో ఉంటుంది. ఒకే క్యాన్‌లో 40 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర ఉండే సందర్భాలు కూడా ఉన్నాయి. అధిక చక్కెర తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరిగి తర్వాత వేగంగా పడిపోవడం జరుగుతుంది. ఇది శరీరానికి అదనపు ఒత్తిడిని కలిగించడంతో పాటు డీహైడ్రేషన్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అధిక చక్కెర వినియోగం యూరిక్ యాసిడ్ స్థాయిలను కూడా పెంచే అవకాశం ఉంటుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి అనుకూలం కాదు. ఆరోగ్యంగా ఉన్న యువకులు కూడా తక్కువ సమయంలో అధిక పరిమాణంలో ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం వల్ల అకస్మాత్తుగా మూత్రపిండాల గాయం (అక్యూట్ కిడ్నీ ఇంజరీ) బారిన పడిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. ఎనర్జీ డ్రింక్స్ తక్షణ శక్తిని అందిస్తున్నట్లు అనిపించినప్పటికీ, వాటి ప్రభావం తాత్కాలికమే. అధిక వినియోగం వల్ల గుండె వేగం పెరగడం, రక్తపోటు అధికమవడం, నిద్ర సమస్యలు, ఆందోళన వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. ఆరోగ్య నిపుణుల సూచన ప్రకారం శక్తి కోసం ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటానికి బదులుగా సరిపడా నిద్ర, సమతుల ఆహారం, తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం మంచిది. ఆకర్షణీయమైన ప్రకటనలకు ప్రభావితమై ఎనర్జీ డ్రింక్స్‌ను రోజువారీ జీవితంలో భాగంగా మార్చుకోవడం కంటే, పరిమితంగా మాత్రమే తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.




# చక్కని ఆరోగ్యం

## ఉదయాన్నే నిద్రలేస్తే ఆరోగ్యానికి ఎన్నో లాభాలు

రాత్రి త్వరగా నిద్రపోయి, ఉదయాన్నే త్వరగా లేవడం మంచి అలవాటు అని పెద్దలు చెబుతుంటారు. ఇలా చేయడం వల్ల రోజువారీ పనులను ప్రశాంతంగా పూర్తి చేసుకోవచ్చు. అంతేకాకుండా శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ రోజుల్లో చాలా మంది ఆలస్యంగా నిద్రపోయి, ఆలస్యంగా లేస్తున్నారు. ఈ అలవాటు బద్ధకాన్ని పెంచడమే కాకుండా కొన్ని ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుంది. జీవనశైలిలో చిన్న మార్పు చేసి, త్వరగా నిద్రపోయి త్వరగా లేవడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉదయం ఆలస్యంగా లేస్తే పనులన్నీ తొందరపాటుగా చేయాల్సి వస్తుంది. దీంతో ఒత్తిడి పెరుగుతుంది. కానీ త్వరగా నిద్రలేస్తే పనులను ప్రశాంతంగా, సమయానికి పూర్తి చేసుకోవచ్చు. ఇది మనసును తాజా గా ఉంచి ఒత్తిడిని తగ్గిస్తుంది. ఉదయాన్నే లేవడం వల్ల వ్యాయామానికి సమయం దొరుకుతుంది. ఉదయం చేసే వ్యాయామం శరీరానికి శక్తిని అందించడంతో పాటు బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.



ఉదయం సమయంలో గాలి స్వచ్ఛంగా ఉంటుంది. ఆ సమయంలో వాకింగ్ లేదా వ్యాయామం చేస్తూ లోతుగా శ్వాస తీసుకోవడం ఊపిరితిత్తులకు మంచిది. దీంతో శ్వాసకోశ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉదయాన్నే త్వరగా లేచే వారు సాధారణంగా రాత్రి కూడా త్వరగా నిద్రపోతారు. దీంతో వారి నిద్ర సమయానికి పూర్తవడంతో పాటు నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. ఉదయాన్నే లేచి ధ్యానం, నడక లేదా ప్రశాంతంగా గడపడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడి సానుకూల ఆలోచనలు పెరుగుతాయి. ఉదయాన్నే త్వరగా నిద్ర లేవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మనసు కూడా ఉల్లాసంగా ఉంటుంది. రోజును ఉత్సాహంగా ప్రారంభించడానికి ఈ అలవాటు ఎంతో ఉపయోగపడుతుంది.

## తలస్నానానికి ఇటాలియన్ చిట్కా!

ప్రతి ఇంట్లోనూ తరవాతి తరాలకు కొన్ని చిట్కాలు, జాగ్రత్తలు వారసత్వంగా అందిస్తుంటారు కదా! అలా ఇటాలియన్లు చిన్నప్పట్నుంచి కేశ సంరక్షణను అలవాటు చేస్తారట. అందులో ప్రధానమైనది తలస్నానం ఎలా చేయాలన్నదే! అందులో కురుల శుభ్రత, ఆక్సిజనేటెడ్ స్కాల్ప్, బలమైన కుదుళ్ల మీద ఎక్కువ దృష్టిపెడతారట. ప్రత్యేకంగా షాంపూని చేస్తారట. తలస్నానానికి గోరువెచ్చని నీటికే వీళ్ల ప్రాధాన్యం. కురులను నీటితో తడిపి... షాంపూని మొదట పాపిట్లో, ఆపై మాడు మధ్యలో, కుడి, ఎడమ పక్కల చివర్లో ముచ్చిళ్లలో పట్టిస్తారు. నూనెతో చేసినట్లు షాంపూని మృదువుగా మర్దనా చేస్తారు. గట్టిగా రుద్దకూడదు. అలాగే గోళ్లతో కాకుండా మునివేళ్లతోనే మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల మైక్రో సర్క్యులేషన్, ఆక్సిజనేషన్ జరుగుతాయట. దీంతో మాడు చర్మం ఆరోగ్యంగా తయారవుతుంది అంటారు అక్కడి అమ్మాయిలు. అలాగే ప్రతిసారి తలను రెండుసార్లు అంటాలట. తొలిసారి ఎక్కువ పరిమాణంలో షాంపూ ఉపయోగించాలి. తరవాతిసారి మాత్రం బాదం గింజ పరిమాణాన్ని మించొద్దట. తొలిసారి తలలోకి చేరిన దుమ్ము, నూనెలు వదిలితే... రెండోసారి లోతైన క్లెన్సింగ్ సాధ్యమవుతుంది అంటున్నారు. అలాగే షాంపూని రుద్ది వెంటనే నీళ్లు పోసేయకూడదు. కొద్ది నిమిషాలు వదిలేయాలి. అప్పుడే లోతైన శుభ్రత సాధ్యమని చెబుతున్నారు. తరవాత మాస్క్, కండిషనర్ వంటివి రాసినా ప్రభావవంతంగా పనిచేస్తాయి అంటున్నారు. అయితే ప్రతిసారీ షాంపూని రాసి వదిలేసే సమయం ఉండదు, జుట్టు పొడిబారుతుంది అనిపిస్తే వారానికోసారి అయినా అలా చేయమంటారు. బలమైన కురులు ఆరోగ్యకరమైన మాడుతోనే సాధ్యమనేది ఇటాలియన్ల నమ్మకం. కాబట్టే, షాంపూ ప్రక్రియకు వీళ్లింత ప్రాధాన్యమిస్తుంటారు. అది వాళ్లకు చాలా సాయపడుతుంది కూడానట. మీరూ ఓసారి ప్రయత్నించి చూడండి మరి.



## గోళ్ల శుభ్రతే ఆరోగ్యం

ఆరోగ్యం పట్ల ఎంత జాగ్రత్తగా ఉన్నా.. చిన్న చిన్న తప్పులు పెను ముప్పులకు దారితీస్తాయి. ముఖ్యంగా చాలామంది గోళ్ల విషయంలో అశ్రద్ధ వహిస్తుంటారు. ఈ కారణంగా రకరకాల



రుగ్మతలు పలకరిస్తాయి. మనదేశంలో అందరం చేత్తో భోజనం చేస్తాం కాబట్టి గోళ్లు శుభ్రం చేసుకోవడం అత్యంత అవసరం. లేదంటే రకరకాల బ్యాక్టీరియా పెరిగేందుకు గోళ్లే స్థావరంగా మారిపోతాయి. భోజనం తినే ముందు, తిన్న తర్వాత చేతులతో పాటు గోళ్ల సందులను కూడా శుభ్రంగా కడుక్కోవాలి. ఆరోగ్యంపట్ల ఎంత జాగ్రత్తగా ఉన్నా.. చిన్న చిన్న తప్పులు పెను ముప్పులకు దారితీస్తాయి. ముఖ్యంగా చాలామంది గోళ్ల విషయంలో అశ్రద్ధ వహిస్తుంటారు. ఈ కారణంగా రకరకాల రుగ్మతలు పలకరిస్తాయి. మనదేశంలో అందరం చేత్తో భోజనం చేస్తాం కాబట్టి గోళ్లు శుభ్రం చేసుకోవడం అత్యంత అవసరం. లేదంటే రకరకాల బ్యాక్టీరియా పెరిగేందుకు గోళ్లే స్థావరంగా మారిపోతాయి. భోజనం తినే ముందు, తిన్న తర్వాత చేతులతో పాటు గోళ్ల సందులను కూడా శుభ్రంగా కడుక్కోవాలి.

## 'డాష్ డైట్' తెలుసా?

మారుతున్న జీవనశైలి మహిళల్లో అనేకరకాల వ్యాధులకు కారణం అవుతోంది. మూడు పదులు దాటాక ఒక్క దీర్ఘకాలిక వ్యాధి వచ్చినా... కాలక్రమంలో దానికి రెండు మూడు తోడవుతున్నాయి. ఇలా వచ్చే వ్యాధుల్లో అధికరక్తపోటు, డయాబీటీస్, గుండెజబ్బులు ముఖ్యమైనవి. ఇవి మీ జీవితంలో భాగం కాకూడదన్నా, ఇప్పటికే వీటి బారిన పడినవాళ్లు నియంత్రణలోకి తెచ్చుకోవాలన్నా 'డాష్ డైట్'ని ఫాలో అవ్వాల్సిందే అంటున్నారు నిపుణులు. డాష్ అంటే అధిక రక్తపోటును ఆపడానికి వీలైన ఆహార పద్ధతులు (డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్‌టెన్షన్) అని అర్థం. దీనిలో పోషకాలు అధికంగా ఉండే సంపూర్ణ ఆహారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. సోడియం, కొవ్వులు, అదనపు చక్కెర్లను తగ్గిస్తూ పోషకాలు, ఖనిజాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడమే దీని ప్రత్యేకత. దీనిలో కెలోరీలను లెక్కించాల్సిన అవసరం లేదు. అయితే సాధారణ బియ్యం కంటే... బ్రౌన్‌రైస్, ఓట్స్, హోల్ వీట్ బ్రెడ్ వంటి వాటిపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. రక్తపోటు నియంత్రణకు ఉపయోగపడే పండ్లనూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పాలు, పెరుగు, జున్ను వంటివి మితంగా తీసుకోవాలి. గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఆలివ్ నూనెను వాడాల్సిందిగా సిఫార్సు చేస్తారు. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ ఈ డైట్ సహాయపడుతుంది. బరువు తగ్గే అవకాశాలూ ఎక్కువే. పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటివి సమృద్ధిగా ఉండటం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు, పక్షవాతం వంటి వాటి నుంచి రక్షణ లభిస్తుంది. అయితే ఏ ఆహారాన్ని ఎంత మొత్తంలో తినాలి అనేది మీ బరువు, ఆరోగ్యం, జీర్ణక్రియ వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది.



## ముఖాన్ని మెరిపించాలంటే..!

చర్మాన్ని మెరిపించడానికి ఫేస్‌ప్యాక్‌లు మొదలైనవి వేసుకోవడం మనకు అలవాటే! అయితే ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించి వీటిని తయారు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

కీరాదోస

కీరాదోస గుజ్జు తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

అరకప్పు

అరకప్పు పైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. పాలల్లో కొద్దిగా ఓట్స్ వేసి ఉడికించాలి. తర్వాత ఇందులో కాస్త పెరుగు, తేనె వేసి బాగా కలపాలి. మిశ్రమం కాస్త చల్లబడిన తర్వాత బ్లాక్‌హెడ్స్ ఉన్న చోట అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత మీ చర్మానికి నప్పే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. కోడిగుడ్డులోని తెల్లసొనను బాగా గిలక్కొట్టి, అందులో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో గుజ్జు, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చర్మంలోని తేమను అధిక సమయం నిలిపి ఉంచేందుకు తోడ్పడుతుందని చెబుతున్నారు నిపుణులు. ముఖానికి ఇవి అప్లై చేసుకున్నాక ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ ఏర్పడే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. అలాగే వీటిని ప్రయత్నించే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.



## జబ్బుల కాలం.. జర పైలం

పిల్లల ఆటాపాటలు.. కిలకిల నవ్వులు.. సరదా సందడిగా ఉంటేనే ఇంటిల్లిపాది సంతోషంగా ఉండేది. ఒక వేళ అనారోగ్యం తలెత్తితే భిన్న పరిస్థితులు చూడాల్సి ఉంటుంది. స్కూల్ ఓపెన్ .. వర్షాకాల సీజన్ కావడం తో వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. పోషకాహారం, సరైన నిద్ర తప్పనిసరి అని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో కలుషితమైన ఆహారం, నీటి వల్ల జీర్ణకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇంటి నుంచి తీసుకెళ్లిన శుభ్రమైన తాగునీరే ఉపయోగించాలి. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. డెంగ్యూ పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పిల్లలు పూర్తి చేతుల దుస్తులు ధరించేలా చూడాలి. తడి వాతావరణానికి ఆకస్మాత్తుగా అస్వస్థత చెందుతుంటారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం నెలకొన్న వాతావరణంతో ఫ్లూ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఇందులో ఎక్కువగా దగ్గు, జలుబుకు సంబంధించినవే ఉంటున్నాయి. జ్వరం, తీవ్రమైన ఒళ్లునొప్పులు, తలనొప్పి అసాధారణ అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. అలర్జీలు లేదా ఆస్తమా ఉన్న పిల్లలకు వర్షాకాలంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. తరచూ దగ్గు, తుమ్ములు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.



## గణనాథునికి ఘనంగా పూజలు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథునికి ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంజుల లింగం గౌడ్,కుటుంబ సభ్యులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గణనాథుని అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, కిరణ్మయి, శ్రావణ్ గౌడ్ మనస్విని, ఉన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. జీవితాలను కాపాడుకోండి

**యువతకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన**

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, వుదయం:**




మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అందె విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ (AVDT) ప్రతినిధులు సూచించారు. అందె గ్రామంలోవినాయక మండపాల వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డ్రగ్స్, మద్యం వ్యసనం, సైబర్ నేరాలు, ఓటీపీ మోసాలపై యువతకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి అందె ప్రవీణ్,మాట్లాడుతూ ,ఒక్కసారి సరదాగా మొదలైన మత్తు అలవాటు జీవితాన్ని, కుటుంబ భవిష్యత్తును దెబ్బతీయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, విద్య, పుస్తక పఠనం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసి, వారి కళ్లలో కన్నీళ్లు కాకుండా ఆనందం చూడాలని కోరారు.డ్రగ్స్‌కు బానిసవుతున్న స్నేహితులను వదిలేయకుండా వారికి అండగా నిలిచి, క్రమంగా ఆ అలవాటు నుంచి బయటపడేలా సహాయం చేయడం ప్రతి స్నేహితుడి బాధ్యత అన్నారు.చేతిలో మత్తు పదార్థం కాదు. పుస్తకం ఉండాలి. మనసులో వ్యసనం కాదు..లక్ష్యం ఉండాలి అని సూచించారు.అపరిచితుల ఫోన్‌కాల్స్, సందేశాలు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఏటీఎం వివరాలు, ఓటీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.డ్రగ్స్ వద్దు,జీవితం ముద్దు. ఓటీపీ చెప్పొద్దు ,సైబర్ మోసాలకు గురికావద్దు అని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ ,అఖిల్ గౌడ్,కనకయ్య, తరుణ్, వంశీ, పోచయ్య సాయిరెడ్డి, మహేందర్ యువత విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## గణనాథుల నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

**డీజేలపై నిషేధం.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్సై షంషాద్దీన్**

**బిజినపల్లి, సెప్టెంబరు 20 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణనాథుల నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్సై షంషాద్దీన్ కోరారు.నిమజ్జనం సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే శబ్దాల కారణంగా గుండెపోటు వచ్చి అనేక మంది మృతి చెందుతున్నారని, శబ్ద కాలుష్యం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల వద్దకు వృద్ధులు, చిన్నపిల్లలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని సామరస్యంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## రామాయంపేట లయన్స్ క్లబ్ కొత్త కమిటీ



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట వైశ్య భవన్ లో ఆదివారం రామాయంపేట లయన్స్ క్లబ్ క్రొత్త కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టడం జరిగింది. నూతన అధ్యక్షులుగా జీడి తిరుపతి, ఉపాధ్యక్షులు గా GP స్వామి,కార్యదర్శి బూర్గుపల్లి శివకుమార్, కోశాధికారి గా మద్దెల రమేష్, మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పద్మావతి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ TVP చారీ,ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇండక్షన్ ఆఫీసర్ మర్రి ప్రవీణ్ డిస్ట్రిక్ట్ GLT కోఆర్డినేటర్,డిస్ట్రిక్ట్ సెక్రెటరీ రామ్ మనోహర్ డిస్ట్రిక్ట్ ట్రేజరర్ సుజాత, రీజినల్ చైర్మన్ జిల్లా రమేష్, జోనల్ చైర్మన్ వెటరన్ జోజీ, డిస్ట్రిక్ట్ సెక్రెటరీలు శ్రీ దేమే యాదగిరి,శేషాచారి, డిస్ట్రిక్ట్ చైర్మన్ లు లక్ష్మణ్ యాదవ్,రాంఫణిందర్ గారు, చంద్రశేఖర్, (ట్రైనర్ )కైలాసం, బ్రాంచ్ ప్రెసిడెంట్ సిద్దిరామ్ రెడ్డి సెక్రెటరీ అజ్గర్ ,ట్రేజరర్ చికోటి వెంకటేశం, భానుప్రకాష్ రెడ్డి,గుడ్ల శ్రీకాంత్,బట్ట మహేష్,ముత్యాల భూపాతి మన్నే నర్సింలు గుడిసె రాములు నాయిని వెంకటేశం వీరమల్లు బాలకృష్ణ,లాజర్, పాల్గొన్నారు.

## అత్తా కోడళ్ళ పాలనలో పేట ప్రజలు ఆగం

**పాలకుల వైఫల్యం వలనే ఫుడ్ పాయిజన్**

**పాలించడం చేత కాకపోతే రాజీనామా చేయండి**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**నారాయణపేట సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి)**



అత్తా కోడళ్ల పాలనలో నారాయణపేట జిల్లా ప్రజలు,విద్యార్థులు ఆగమ వుతున్నారని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఘాటు విమర్శలు చేశారు.ధన్వాడ గ్రామంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ లో జరిగిన ఫుడ్ ఫాయిజన్ వల్ల 30మందికి పైగా విద్యా ర్థులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిం చి,వివరాలు తెలుసుకున్నా రు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బిడ్డలు చదువుకునే ప్రభుత్వ పాఠ శాలల పట్ల పాలక వర్గాలకు ఎందుకింత వివక్షత ఉందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి,ఎంపీ డీకే అరుణ కు పాలించడం చేత గాకపోతే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజల సొమ్ముతో జీతాలు తీసు కుంటూ ప్రజా సమస్యలపై ఏమాత్రం సోయి లేకుండా ఏసీ రూములో కూర్చొని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సొంత గ్రామంలో పేద బిడ్డలు చదివే ప్రభుత్వ బడుల్లో టాయిలెట్లు కూడా కట్టించలేని మీది ఒక పాలననే నా? అంటూ దుయ్యబ ట్టారు.ప్రభుత్వ బడుల్లో విషాహారం తిని విద్యార్థు లు అస్వస్థకు గురైతే ఎమ్మెల్యే,ఎంపీ ఎక్కడున్నారని ప్రశ్నించారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి,జిల్లా, మండల,విద్యాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రాజు,జిల్లా కోశాధికారి అజయ్, నియో జకవర్గ అధ్యక్షుడు దాసరి అశోక్,ఇంచార్జ్ శివ, కార్యదర్శి అరవింద్, కోశాధికారి రమేష్, మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కొక్కు గౌతం,ధన్వాడ మండల కోశాధికారి జడల బాల రాజ్,బీఎస్పీ నాయ కులు రాము,చందు,వెంకటయ్య ముదిరాజ్, నారా యణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**దివంగత లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళి**

**అచ్చంపేట, సెప్టెంబరు 20 (వుదయం ప్రతినిధి):**

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బీరం హర్షవర్ధన్ రెడ్డిని అచ్చంపేట ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం పరామర్శించారు.పితృవియోగంతో బాధలో ఉన్న హర్షవర్ధన్ రెడ్డిని కొల్లాపూర్ మండలం సింగోటంలోని వారి నివాసంలో కలిసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం దివంగత బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలిసిన పాత మిత్రులు.. కదిలిన మధుర జ్ఞాపకాలు

**జాతీయోన్నత పాఠశాలలో 1990-91 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 20 (వుదయం ప్రతినిధి):**



ఒకే తరగతి గదిలో చదువుకున్న మిత్రులు.. కాలం గడిచినా చెదరని స్నేహబంధాలు..పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒకచోట చేరడంతో నాగర్ కర్నూల్ జాతీయోన్నత పాఠశాలలో సందడి నెలకొంది.199091 ఎస్ఎస్సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. దాదాపు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కలుసుకోవడం పూర్వ విద్యార్థుల్లో ప్రత్యేక ఆనందాన్ని నింపింది. 1990లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన సుందరాచారి, సైన్స్ ఉపాధ్యాయుడు సాంబయ్య, పీఈటీ అబ్దుల్లాఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గురువులను సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అప్పటి తరగతి గది సంఘటనలు, ఉపాధ్యాయుల బోధనా విధానం, పాఠశాల ప్రాంగణంలో గడిపిన సమయాన్ని గుర్తుచేసుకున్నారు. కొందరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని నవ్వుకోగా.. మరికొందరు గురువులతో తమ అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.పాఠశాల విద్య తమ జీవితానికి అందించిన పునాదిని గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు, తమ గురువుల సేవలను కొనియాడారు. ఉద్యోగ, వ్యాపార, వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమావేశాలను కొనసాగిస్తూ పాత స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. సాయి, వెంకటేష్ గౌడ్, రాజమోని శ్రీనివాసులు, కురుమూర్తి, వజ్రమ్మ తదితరుల ఆధ్వర్యంలో సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి ఫొటోలు దిగుతూ కార్యక్రమాన్ని జ్ఞాపకంగా మలచుకున్నారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

**తెలకపల్లి, సెప్టెంబరు 20 (వుదయం ప్రతినిధి):**

మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కొనిజల రామస్వామి అనే వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 16వ తేదీన వివాహిత మహిళ తన ఇంటి లోపల వంటగదిలో పనిచేస్తుండగా, అదే గ్రామానికి చెందిన కొనిజల రామస్వామి ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి వెళ్లి ఆమె చేయి పట్టుకున్నాడు. దీంతో ఆమె తిరగబడింది.ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కరాటే పోటీలో నిజాంపేట విద్యార్థులు గోల్డ్ మెడల్



**మెదక్ జిల్లా వుదయం**

ఈరోజు హైదరాబాద్ లో మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన నేష్నల్ లెవల్ కరాటే పోటీల్లో నిజాంపేట్ విద్యార్థులు 6గురు పాల్గొనగా 4రికి గోల్డ్ మెడల్స్ 2రికి సిల్వర్ మెడల్స్ వచ్చాయి మెడల్స్ సాధించడానికి కృషి చేసిన మాస్టర్ సంపత్ కుమార్ ని మరియు విద్యార్యులను గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్ అభినందించారు వీరి గెలుపుపట్ల గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు మరియు వారి విద్యా సంస్థలు ప్రశంసలు కురిపించారు

## ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం

**కోహీర్ సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి )**



జహీరాబాద్ మండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో హిందీ ప్రచార సమితి అధ్యక్షురాలు ఉమామహేశ్వరి మరియు మహిళా అధ్యక్షులు మమత గార్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక మండల విద్యాధికారి జి మాణయ్య గ స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే నరేష్ గౌడ్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీ డా.తులసి రామ్ రాథోడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హిందీ లెక్చరర్ భరత్ జాదవ్ జహీరాబాద్ జోన్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఈ సమావేశంలో హిందీ ప్రచార సమితి జహీరాబాద్ అధ్యక్షురాలు. ఉమామహేశ్వరి మాట్లాడుతూ హిందీ ద్వితీయ భాషగా ఉన్న మన రాష్ట్రంలో భాష పట్ల నిర్లక్ష్యం జరుగుతుంది గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ పి సెట్ నిర్వహించకుండా భాషల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎల్ పి సెట్ నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు సమితి యొక్క మహిళా అధ్యక్షురాలు .మమత.మాట్లాడుతూ మన ప్రాంతంలో హిందీ ప్రచార సమితి నీ స్వర్గీయ శ్రీ ప్రకాష్ కుమార్ విద్యాలంకార స్థాపించడం వల్ల ఎందరో అభ్యర్థులు ఇక్కడ జరిగే పరీక్షలు రాసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు అని అన్నారు మన ప్రాంతంలో ఈ సంస్థ ఉండడం వల్ల దూరదూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఇక్కడికి వచ్చి పరీక్షలు రాయడం వల్ల మన ప్రాంతంలో హిందీ భాష బాగా బలపడిందని ఆమె అన్నారు .స్థానిక మండల విద్యాధికారి జి మాణయ్య. మాట్లాడుతూ మన ప్రాంతంలో అత్యధిక ముందు హిందీ భాష మాట్లాడే వారు ఉన్నారని, అందువల్ల ఈ ప్రచార సమితి ఎందరినో ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కే నరేష్ గౌడ్ మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మం తస్మైశ్రీ గురువే నమః అని వేదాలలోని పురాణాలలోనూ ఇతిహాసాలలోను గురువులను ఉన్నత స్థానంలోనే గౌరవించాలని అన్నారు గురువు లేని విద్య గ్రుడ్డి విద్య అన్నారు తల్లిదండ్రులు పిల్లలను జన్మనిస్తే వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఘనత ఒక ఉపాధ్యాయ లోకానికి దక్కినది అని, స్వార్థం లేని జీవితం కేవలం ఉపాధ్యాయులది అని అన్నారు

సంస్థ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదు అది మన జీవనోపాధి కల్పించిన భాష అని అన్నారు హిందీ సాహిత్య ఇతిహాస్ కాలమాన ప్రకారం వీరగాత కాల్ .భక్తి కాల్ .రీతి కాల్ మరియు ఆధునిక కాల్ నాలుగు కాలాలుగా విభజించడం జరిగింది ఈ నాలుగు కాలాలలో ఎందరో కవులు రచయితలు సాహిత్యకారులు ఉపన్యాస కారులు హిందీ భాషను ప్రజల గుండెలకు అతుక్కునేలా చేయడం వారి కృషి ఎంతో ఉంది అని అన్నారు అందరి మన్నలను పొందిన ఈ భాషను భారత ప్రభుత్వ 14 సెప్టెంబర్ 1949లో రాజ్యాంగబద్ధంగా గుర్తింపునిచ్చింది అని అన్నారు స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం అనే నినాదంతో పాటు ఏక్ ఉదయ హో భారత్ జనని అంటూ ప్రజలను ముందుకు నడిపించిన భాష హిందీ అని అన్నారు ఈ సమావేశం అనంతరం జహీరాబాద్ జోన్లోని వివిధ కళాశాలలు పాఠశాలలో నుండి వచ్చిన ఉపాధ్యాయులకు లెక్చరర్లకు సేవ రంగ ప్రతినిధులకు విద్యార్థులకు వారు కనబరిచిన ప్రతిభను గుర్తించి హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ద్వారా సేవారత్నం సేవా శిరోమణి అనే బిరుదులతో ప్రశంస పత్రాలను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగినది

## రోహిత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం?

**ఎంపీకి ఒక న్యాయం.. రోహిత్‌రెడ్డికి మరో న్యాయమా? – బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి**

**ఫామ్‌హౌస్ ఘటనపై విచారణకు వెళ్లడం మంచిదే.. రాజకీయ కుట్రలో ఇరికించారని ఆరోపణ**

**తాండూరు, సెప్టెంబర్ 20 వు దయం ప్రతినిధి**



తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌పై విచారణ నిమిత్తం తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వెళ్లడాన్ని తాము తప్పుపట్టడం లేదని, అయితే విచారణ సందర్భంగా పైలట్ రోహిత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిరిగిరిపేట్ వీరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన ప్రెస్‌నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వీరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలతో ఫామ్‌హౌస్ ఘటనపై విచారణ చేపట్టడం మంచిదేనని, అయితే తమ నాయకుడు పైలట్ రోహిత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ఫామ్‌హౌస్‌లో పట్టుబడిన టీడీపీ ఎంపీని ఎందుకు వదిలిపెట్టారని, ఆయనకు స్టేషన్ బెయిల్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఎంపీకి ఒక న్యాయం.. రోహిత్‌రెడ్డి అన్నకు మరో న్యాయమా అని నిలదీశారు.ఫామ్‌హౌస్‌లో అసలు ఏం జరిగిందో ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని వీరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుట్రపూరితంగా వ్యవహరించి పైలట్ రోహిత్‌రెడ్డిని ఈ వ్యవహారంలో ఇరికించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కోర్టులో కేసు నడుస్తున్నందున, న్యాయపరమైన అంశాలపై తీర్పు వెలువడకముందే ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేయరాదని గుర్తుచేశారు.తాండూరుకు కాబోయే ఎమ్మెల్యే తమ నాయకుడు పైలట్ రోహిత్‌రెడ్డి అని వీరేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాండూరు ప్రజలు ఎవరు ఏ పనులు చేస్తున్నారో గమనిస్తున్నారని, వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు

## ప్రియాంక కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ



**పెద్ద శంకరంపేట సెప్టెంబరు 20: (వుదయం )**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ప్రియాంక కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో, సంతోషి మాత గుడి వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి మండపం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులు విగ్రం నారా గౌడ్ జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు విగ్రం ప్రవీణ్ కుమార్ గౌడ్‌దంపతులు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఏట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ , వుతులూరి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, శివాజీ యూత్ సభ్యులు మరియు కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బెక్కెం నేలబిల్కులో మద్యం వేలం గ్రామ తీర్మానానికి విరుద్ధమా

**మద్యపాన నిషేధానికి సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం**

**రైతు కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహణపై ప్రజాగ్రహం**

**ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యమివ్వాలంటున్న స్థానికులు**

**చిన్నంబావి మండలం 20 వుదయం రిపోర్టర్**



చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం నేలబిల్కు గ్రామంలో మద్యం విక్రయాలకు సంబంధించిన వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని తీర్మానం చేసిన నేపథ్యంలో, రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించినట్లు సమాచారం రావడం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో మద్యం విక్రయాల వల్ల ప్రజలు, ముఖ్యంగా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయంతో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మద్యపాన నిషేధానికి అనుకూలంగా తీర్మానం చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. అయితే మరోవైపు రైతు కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్‌షాపు వేలం నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం వెలువడటంతో గ్రామంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని పట్టించుకోకుండా వేలం నిర్వహించడం సముచితమా? అంటూ పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తీర్మానానికి విలువ లేదా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా లేదా అధికారికంగా చేసిన తీర్మానానికి సంబంధించి తదుపరి చర్యలు ఎలా ఉండాలి, గ్రామంలో మద్యం విక్రయాలకు అనుమతులు, బెల్ట్‌షాపుల నిర్వహణపై ప్రభుత్వ నిబంధనలు ఏమిటి, అనే అంశాలపై కూడా స్పష్టత అవసరమని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల తీర్మానం అమలులో ఉందా? రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెబుతున్న వేలానికి అధికారిక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. గ్రామ పాలకవర్గ తీర్మానం ఒకవైపు రైతు కమిటీ చర్యలు మరోవైపు ఉండటంతో బెక్కెం నేలబిల్కులో మద్యం దుకాణం వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్‌కు దరియాపూర్ మోడల్ స్కూల్ ఎంపిక

**...తెలంగాణ నుంచి ఏకైక పాఠశాలగా గుర్తింపు..**

**ముత్తారం సెప్టెంబర్ 20 (వుదయం ప్రతినిధి):**



ముత్తారం మండలం దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రతిష్ఠాత్మక బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్ కోసం ఎంపికైంది. దేశవ్యాప్తంగా ఎంపికైన 26 పాఠశాలల్లో చోటు దక్కించుకోగా ,తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక పాఠశాలగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ,ఈ గుర్తింపు విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది సమష్టి కృషికి దక్కిన ఫలితమని తెలిపారు. స్టెమ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ,ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ రంగాల్లో ప్రయోగాత్మక విద్యకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. టీజీ మోడల్ స్కూల్స్ ఏడీ శ్రీనివాస చారి హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు

**నిర్వహించిన గ్రామ సర్పంచ్ దంపతులు**

**గ్రామ సర్పంచ్ సిరిగిరి పెట్ పండరి మాజీ సర్పంచ్ విజయలక్ష్మి**

**తాండూర్ సెప్టెంబర్ 20 వుదయం ప్రతినిధి**



తాండూరు మండలంమల్కాపూర్: గ్రామంలో మైసమ్మ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బొజ్జ గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరిపేట పండరి, మాజీ సర్పంచ్ సిరిగిరిపేట విజయలక్ష్మి దంపతులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామ అభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలకు భక్తులు, గ్రామస్తులు హాజరయ్యారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగదీష్ గౌడ్, గ్రామ పెద్దలు రాష్ట్రపతి వెంకటేష్, రవి, హేమంత్, కళ్యాణ్, సాయి తదితరులు పాల్గొన్నారు. మైసమ్మ వినాయక ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు




# సంక్రాంతి బరిలో మెగాస్టార్ 'కాకా'



**వుదయం సినిమా :**
'వాల్తేరు వీరయ్య' వంటి ఘన విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు బాబీ కొల్లి కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా'. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై సినీ ప్రియుల్లో ఇప్పటికే అపారమైన అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి జన్మదినం సందర్భంగా విడుదల చేసిన శీర్షిక టీజర్‌కు విశేష స్పందన లభించగా, తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మెగాస్టార్ స్వయంగా తన పాత్ర పేరును వెల్లడించి అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచారు. ఈ చిత్రంలో ఆయన 'కదిరి కాళిదాసు' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించారు. పూర్తిస్థాయి భావోద్వేగాలు, కుటుంబ కథాంశంతో పాటు ఉద్వేగభరితమైన పోరాట ఘట్టాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో కదిరి కాళిదాసు పాత్ర ప్రయాణం ప్రేక్షకాభిమానులను విశేషంగా ఆకట్టుకోనుంది. ఈ సినిమాలో యువ నటి అనస్వర రాజన్ ఒక కీలక పాత్ర పోషిస్తుండగా, తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, ఆంటోనీ ఎల్ రూబెన్ కూర్పు, అవినాష్ కొల్లా నిర్మాణ రూపకల్పన అందిస్తున్నారు. కోన వెంకట్, చక్రవర్తి రెడ్డి కథాగమనాన్ని సిద్ధం చేయగా, భానునందు సంభాషణలు సమకూర్చారు. ఈ ద్వితియార్థపు భారీ చిత్రం రెండవేల ఇరవై ఏడు జనవరి పదమూడున సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సత్యదేవ్ 'సమవర్తి'
## పరిశ్రమ ప్రమాణాలు మార్చే చిత్రమవుతుంది

**వుదయం సినిమా :**
వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయకుడు సత్యదేవ్ నటిస్తున్న పదహారవ చిత్రం 'సమవర్తి' ప్రచార చిత్ర ఆవిష్కరణ కార్యక్రమం నగరంలో అత్యంత వైభవంగా జరిగింది. రుద్ర పిక్చర్స్, పంచభూత ప్రొడక్షన్స్ పతాకాలపై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ నేపథ్యంగా సాగే భిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రచార చిత్రంలో చూపించిన దృశ్యాలు కేవలం ఒక పరిచయం మాత్రమేనని, చిత్ర పరిధి అత్యంత విస్తృతంగా ఉంటుందని కూర్పరి ఆదిత్య తెలిపారు. సత్యదేవ్‌ను ప్రేక్షకులు సరికొత్త కోణంలో చూస్తారని ఛాయాగ్రాహకులు హర్ష మల్లికార్జున, దేవ్ దీప్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్ వినయ్ రెడ్డి, నిర్మాతలు శశిధర్, శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం పరిశ్రమ ప్రమాణాలను మార్చేలా ఉంటుందని, సత్యదేవ్‌కు ఇది తిరుగులేని విజయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. కథానాయిక గానవి లక్ష్మణ్, నటుడు మోహన్ భగత్, సంగీత దర్శకుడు సింజిత్ యెర్రమల్లి, సీనియర్ నటుడు శ్రీకాంత్ ఈ చిత్ర విశేషాలను పంచుకుంటూ కథాంశం ఎంతో ఆకట్టుకుంటుందని తెలిపారు.



ఈ సందర్భంగా కథానాయకుడు సత్యదేవ్ మాట్లాడుతూ, కథ విన్నప్పటి నుంచి ప్రచార చిత్రాన్ని వీక్షించే వరకు తనలో ఒకే విధమైన నమ్మకం, ఉత్సాహం ఉన్నాయని వెల్లడించారు. తానే స్వయంగా ముందుకొచ్చి దర్శకుడు అజయ్‌ను అడిగి మరీ ఈ అవకాశాన్ని దక్కించుకున్నానని, ఆయన నిజాయితీతో కూడిన శ్రమకు ఈ చిత్రం నిదర్శనమని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోని వివిధ అడవుల్లో సాహసోపేతంగా ఈ చిత్ర చిత్రీకరణ జరిపామని, ప్రేక్షకులు థియేటర్లలో ఒక అద్భుతమైన అనుభూతికి గురవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాతికేళ్ల లోపు వయసున్న యువ సాంకేతిక నిపుణులు ఎంతో క్రమశిక్షణతో, కష్టపడి పనిచేసి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, శ్రీకాంత్ వంటి

# 'ది ప్యారడైజ్' ప్రేక్షకుల అంచనాలను మించుతుంది



**డైరెక్టర్ శ్రీకాంత్ థియేటర్ ఊగిపోయే ఎమోషన్ యాక్షన్ ను డిజైన్ చేశారు: న్యాచురల్ స్టార్ నాని**

న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా న్యాచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**వుదయం సినిమా :**
'ది ప్యారడైజ్' ప్రేక్షకుల అంచనాలని అందుకుంటుంది. మాస్, యాక్షన్ థియేటర్ అదిరిపోయేలా ఉంటుంది.
జడల్ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ తెలుగు సినిమాలో రాలేదు.నా కెరీర్ లోనే ఎక్కువ హార్డ్ వర్క్ చేసిన సినిమా ప్యారడైజ్.
ప్యారడైజ్ యాక్షన్ ఎమోషన్ ఆడియన్స్ షాక్ వాల్యూ తో చూస్తారు. మదర్ సన్ ఎమోషన్ ని ఫ్యామిలీ ఆడియన్స్ చాలా కనెక్ట్ అవుతారు.

**సెప్టెంబర్ మీకు బాగా కలిసి వచ్చింది కదా?**
నా కెరీర్ స్టార్ట్ అయిందే సెప్టెంబర్ లో. 'అష్టా చమ్మా' సెప్టెంబర్‌లోనే రిలీజ్ అయింది. 'భలే భలే మగాడివోయ్' కూడా సెప్టెంబర్‌లోనే వచ్చింది. ఇప్పుడు ఆ హిట్ సెంటిమెంట్ 'ప్యారడైజ్'కి వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నాను.

**జడల్ క్యారెక్టర్ గురించి చెప్పగానే మీకు ఏమనిపించింది?**
కథలో నుంచి వచ్చిన లుక్ అది. నాకు చాలా కొత్తగా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన పాత్రలు అన్నీ బాగా రిలేటబుల్‌గా, తెలిసిన ఒక పర్సన్ లాంటి ఫీలింగ్ వచ్చే రోల్స్. ఇందులో క్యారెక్టర్ మాత్రం జనరల్ సొసైటీలో పెరిగిన వ్యక్తి కాదు. అది ఏంటి అనేది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థం అవుతుంది. ఆ క్యారెక్టర్‌కి బిగినింగ్ నుంచే ఒక మాడ్‌నెస్ ఉంటుంది. ఆ క్యారెక్టర్‌ని ఆడియన్స్ ఒక షాక్ వాల్యుతో చూస్తారు. నిజానికి తెలుగులోనే ఇలాంటి క్యారెక్టర్ చాలా కొత్త. నా మీద ఆ క్యారెక్టర్ ఇంకా ఫ్రెష్‌గా ఉంటుంది.

**మీ సినిమాలంటే ఫ్యామిలీ ఆడియన్స్ కదా.. ఈ సినిమా ఎలా ఉంటుంది?**
ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూసే సినిమా ఇది. మదర్‌సన్ ఎమోషన్ అద్భుతంగా ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా నుంచి ఏమైతే ఆశిస్తారో అన్నీ ఉన్నాయి. ఫ్యామిలీస్ అందరూ కలిసి హ్యాపీగా చూడొచ్చు.

**అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉండబోతుంది?**
మేము 'జెర్సీ', 'గ్యాంగ్ లీడర్' చేశాం. బిగినింగ్ నుంచి ఎండ్ వరకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో హోల్డ్ చేసి పట్టుకెళ్లే అవకాశం ఈ సినిమాతో వచ్చింది. వందకి రెండింతలు చేశాడు. శ్రీకాంత్‌అనిరుధ్ కిల్లర్ కాంబినేషన్. వాళ్ల వల్లే 'ఆయా షేర్', 'ఏషు నాగుల కట్ట' లాంటి సాంగ్స్ సాధ్యమయ్యాయి.

**మోహన్ బాబు గారి క్యారెక్టర్ గురించి?**
శ్రీకాంత్ కథ చెప్పినప్పుడే మోహన్ బాబు గారు అయితే బాగుంటుంది అని అన్నాడు. కాకపోతే ఆయన ఈ క్యారెక్టర్ చేస్తారా లేదా అనేది నాకు డౌట్. ఎందుకంటే చాలా నెగిటివ్, బ్రూటల్ క్యారెక్టర్. శ్రీకాంత్ కథ చెప్పడానికి మోహన్ బాబు గారి దగ్గరికి వెళ్లాడు. ఆయన చాలా ఎక్సైట్‌మెంట్ ఫీల్ అయ్యారు. అది చూసి నేను షాక్ అయ్యాను. ఈ కథ విన్నప్పుడే ఇది చాలా పెద్ద సినిమా అవుతుందని నమ్మిన మొదటి వ్యక్తి మోహన్ బాబు గారు. ఇందులో విలన్‌గా ఆయన చేసే కొన్ని పనులు ఉంటాయి. అవన్నీ చూసి ఆడియన్స్ కచ్చితంగా షాక్ అవుతారు.

**పాన్ ఇండియా ప్రమోషన్స్ గురించి?**
ఈ సినిమా కంటెంట్ అన్ని ప్రాంతాల్లో రీచ్ అయ్యి ఉంది. చాలా అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం ప్రేక్షకులు ఎంతో ప్రేమను ఇస్తున్నారు.

# స్వీయ దర్శకత్వంలో 'మాస్ కా దాస్' థ్రిల్లర్



**వుదయం సినిమా :**
కథానాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న నటుడు విశ్వక్సేన్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న అత్యంత ఆసక్తికరమైన చిత్రం 'కల్ట్'. తారక్ సినిమాస్, వన్మయ్ క్రియేషన్స్ పతాకాలపై సందీప్ కాకర్ల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని దేశంలోనే తొలి నిజమైన భయాందోళనకరమైన రోమాంచిత చిత్రంగా రూపొందిస్తున్నారు. నిజ జీవితంలో చోటు చేసుకున్న కొన్ని విస్తుపోయే ఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ ముప్పై తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు శనివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన తొలి ప్రచార చిత్రం, పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించగా, తాజాగా విడుదల చేసిన తేదీ ప్రకటన దృశ్యాలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ప్రతికూల ఛాయలున్న కథానాయకుడి పాత్రలో విశ్వక్సేన్ సరికొత్త కోణంలో కనిపించబోతున్నారని ఈ దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా చిత్ర బృందం మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఆంగ్లం, జపనీస్, స్పానిష్ వంటి పలు భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. చిత్రంలో గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, కార్తికేయ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్ అందించిన నేపథ్య సంగీతం, అరవింద్ విశ్వనాథన్ ఛాయాగ్రహణం, తరుణ్ భాస్కర్ సంభాషణలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకులు థియేటర్లలో ఒక నూతన దృశ్యకావ్య అనుభూతిని పొందడం ఖాయమని చిత్ర యూనిట్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



# 'మైసా' చిత్రం కోసం ప్రాణం పెట్టి చేశాను

**వుదయం సినిమా :**
ప్రముఖ నటి రష్మిక మందన్న ప్రధాన పాత్రలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పతాకంపై రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కించిన విలక్షణ పోరాట చిత్రం 'మైసా'. గోండ్ గిరిజన మహిళ జీవిత నేపథ్యంతో, సమాజంలోని అడ్డంకులను ఎదురించే ఒంటరి యోధురాలి కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్ర ప్రచార చిత్రాన్ని మేకర్స్ శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కథానాయిక రష్మిక మందన్న మాట్లాడుతూ.. ఇప్పటివరకు భావోద్వేగపూరిత పాత్రల్లో నటించిన తనకు ఈ చిత్రం సరికొత్త సవాలని, దీని కోసం తన జీవితాన్నే పణంగా పెట్టి కష్టపడ్డానని తెలిపారు. కేరళలోని దట్టమైన అడవులు, జలపాతాలు, నీటి అడుగున రోజుకు ఎనిమిది గంటల పాటు చేసిన సాహసోపేత చిత్రీకరణలు, మట్టి బురదలో పోరాటాలు తనలో నూతన ఆత్మవిశ్వాసాన్ని నింపాయని, ఈ క్రమంలో గాయపడినప్పటికీ దర్శకుడి భావనకు అనుగుణంగా శ్రమించానని చెప్పారు. ఈ ఏడాది నవంబర్ ఇరవై ఏడో తేదీన తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
అనంతరం దర్శకుడు రవీంద్ర పుల్లె మాట్లాడుతూ.. కథ రాసుకున్నప్పుడే రష్మికనే కథానాయికగా అనుకున్నానని, ఇప్పటివరకు సున్నితమైన పాత్రల్లో చూసిన ప్రేక్షకులకు ఈ చిత్రంలో ఆమె రౌద్ర రూపం, సాహసాలు కొత్త అనుభూతిని ఇస్తాయని చెప్పారు. చిత్ర నిర్మాత అజయ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమా కోసం ఎంతో ప్రాణత్యాగానికైనా సిద్ధపడి రిస్కీ స్టంట్స్ చేశారని, పీక్ సమ్మర్‌లో దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఆమె చూపిన అంకితభావం అద్భుతమని కొనియాడారు. సాంకేతికంగా శ్రేయాస్ పి. కృష్ణ ఛాయాగ్రహణం, జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం, కేచ పోరాట ఘట్టాలు చిత్రానికి ప్రధాన బలంగా నిలిచాయని, ప్రేక్షకులు థియేటర్లలో సరికొత్త దృశ్యకావ్య అనుభూతిని పొందుతారని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది.

# 'ఇట్లు అర్జున' ప్రచార చిత్ర ఆవిష్కరణ

**వుదయం సినిమా :**
ప్రముఖ దర్శకుడు వెంకీ కుడుముల నిర్మాతగా వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నూతన దర్శకుడు మహేష్ ఉప్పల దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'ఇట్లు అర్జున'. అనీష్, అనస్వర రాజన్ కథానాయక కథానాయకులుగా నటిస్తున్న ఈ చిత్ర ప్రచార చిత్రాన్ని మేకర్స్ శనివారం ఘనంగా ఆవిష్కరించారు. మూగ కుర్రాడైన కథానాయకుడి ప్రేమ, అతడి కోసం పోలీసులు, గూండాలు వేట సాగించే నేపథ్యంలో వినోదం, భావోద్వేగాలు, పోరాట ఘట్టాల మేళవింపుగా ఈ ప్రచార చిత్రాన్ని ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్మాత వెంకీ కుడుముల మాట్లాడుతూ.. దర్శకుడిగా ఉన్నప్పుడు కేవలం సన్నివేశం గురించే ఆలోచించేవాడినని, నిర్మాతగా మారిన తర్వాత బడ్జెట్, ఇతర విభాగాలపై స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. తాను నమ్మిన కథ, నటీనటుల ప్రదర్శన తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని, గతంలో తాను రష్మికను పరిచయం చేసినట్లే ఇప్పుడు అనీష్‌ను పరిచయం చేయడం గర్వంగా ఉందన్నారు. అక్టోబర్ ముప్పై తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం సరికొత్త అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కథానాయకుడు అనీష్ మాట్లాడుతూ, తనను నమ్మి ఇంతటి సవాలుతో కూడిన పాత్రను ఇచ్చిన నిర్మాత వెంకీ, దర్శకుడు మహేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మూగ కుర్రాడి పాత్రలో తన మాటలు వినిపించకపోయినా ప్రేమ గట్టిగా వ్యక్తమవుతుందని చెప్పారు.



# 'కిల్లర్' చిత్ర బృందం వినూత్న ప్రచారం

**వుదయం సినిమా :**
జ్యోతి పూర్వజ్, పూర్వాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వినూత్న సైన్స్ ఫిక్షన్ సస్పెన్స్ చిత్రం 'కిల్లర్'. ధ్యానం నాన్నగారి ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ పతాకాలపై పూర్వాజ్, పద్మనాభ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ ముప్పై తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందం మహిళల కోసం ఒక ప్రత్యేకమైన ప్రచార పోటీని ప్రకటించింది. రాత్రికి రాత్రే అద్భుతమైన శక్తులు వస్తే ఏం చేస్తారనే అంశంపై చిరు వీడియోలు లేదా సందేశాలు పంపిన వారిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి నగదు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కథానాయిక జ్యోతి పూర్వజ్ ఒక ప్రత్యేక వీడియో ద్వారా మాట్లాడుతూ.. మహిళలు తమ సృజనాత్మక ఆలోచనలను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకోవాలని, ఎంపిక చేసిన విజేతలకు రాబోయే ప్రాంభోత్సవ వేడుకలో పురస్కారాలు అందిస్తామని వెల్లడించారు.




Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.